

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 285 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జనవరి, 19, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## రేవంత్ బృందం సింగపూర్ టూర్ సక్సెస్..



### డేటా సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

### సింగపూర్ ఐటి ప్రతినిధులతో సీయం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ,జనవరి,18 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజు సింగపూర్ పర్యటనవిజయవంతమైంది. రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీటెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీరా?న్ పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ఆఫీస్‌ను శనివారం సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్ టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

## దారిద్ర్య నిర్మూలనకు దోహదం స్వమిత్వ ఆస్తి కార్డు: మోడీ

### 65 లక్షల స్వమిత్వ ఆస్తి కార్డుల పంపిణీ



న్యూఢిల్లీ,,జనవరి,18:
ప్రధాని నరేంద్రమోడీ శనివారం సుమారు 65 లక్షల స్వమిత్వ ఆస్తికార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్ధిదారులు కొంత మందితో మాట్లాడారు కూడా. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్ధిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్ధిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తికార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది.

## స్థానిక సంస్థల్లో ఒంటరిగానే పోటీ..

### మీడియాతో చిట్ చాట్ లో కిషన్ రెడ్డి



హైదరాబాద్,,జనవరి,18:
స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉంది. మా పార్టీ పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ లో తెలిపారు. "ఇప్పుడు మాపార్టీకి వచ్చే అధ్యక్షుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఉంటారు. అందుకోసం గత ఆరు నెలలుగా వర్క్ ఔట్ చేస్తున్నాం. లోకల్ బాడీ ఎన్నికల్లో అన్నిస్థానాలలో పోటీ చేస్తాం.
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వచకపోవడం వలనే 15వ ఫైనాన్స్ కమిషన్ డబ్బులు రిలీజ్ కాలేదు. చట్ట ప్రకారమే డబ్బులు రిలీజ్‌చేస్తాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగి స్తోంది. చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉంది. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రా వడంలేదు. తెలంగాణకు ఏం తెచ్చారని అంటున్నారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు రాజ్యంగ విరుద్ధం..



### రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు...

న్యూఢిల్లీ,,జనవరి,18: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్వ్యాఖ్యలు రాజ్యంగ విరుద్ధమని ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పాట్నాలో జరిగిన 'సంవిధాన్ సురక్షా సమ్మేళనం'లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యంవచ్చిన రోజు గురించి మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. గంగాజలం ప్రతిచోటా ప్రవహిం చినట్లే, రాజ్యాంగంలోని భావజాలం కూడా ప్రతి వ్యక్తికి, ప్రతి సంస్థకు చేరాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.అలాగే కొన్ని రోజుల క్రితం, చీఫ్ మోహన్ భగవత్ భారతదేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం రాలేదని అన్నారు.. అలా అయితే ఆయన భారత రాజ్యాంగాన్ని తిరస్కరిస్తున్నట్లేనని చెప్పారు. అంతేగాక మోహన్ భగవత్ భారతదేశంలోని ప్రతి సంస్థ నుండి డాక్టర్ అంబేద్కర్, లార్డ్ బుద్ధ, మహాత్మా గాంధీ యొక్క భావజాలాన్ని తుడిచివేస్తున్నారని ఆరోపించారు.

## ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు..?




(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి18
తెలంగాణ రాష్ట్రంలోస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు సంబంధించి ఫిబ్రవరి నెలలో ఎలక్షన్స్ ప్రభుత్వం నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరి చివరిలో ఎన్నికలు జరపాలని ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 26న పలు పథకాల అమలు పూర్తి కాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం ఈనెల చివరినాటికి పలు కీలక పథకాల అమలు పూర్తిచేయాలని నిర్ణయించింది. పేదలకు ఇళ్ల పంపిణీ తదితర కార్యక్రమాలు పూర్తయిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. అయితే, ఈ పథకాల పూర్తి అమలు కారణంగా ఎన్నికలలో ప్రభావం చూపుతుందని స్థానిక నేతలు అంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత ఎలక్షన్ కోడ్ అమలులోకి వస్తుంది. ఈ సమయంలో కొత్త పథకాల అమలు, అనుమతులు ఇవ్వడం కుదరదు.ఈ కారణంగా కొన్ని కీలక పనులు నిలిచిపోవచ్చు. దీంతో ఎన్నికల షెడ్యూల్ విషయంలో ప్రభుత్వం ఆచితూచి నిర్ణయం తీసుకుంటోంది. ప్రభుత్వం పథకాల పూర్తి అమలు పూర్తికాకపోతే, ఎన్నికలను ఏప్రిల్,మే కు వాయిదా వేయవచ్చని సమాచారం. ఈ పరిస్థితి ఎదురైతే, అప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చే అవకాశం ఉంది.ఎన్నికల పర్యవసానాల దృష్ట్యా ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. ఎన్నికల వార్తలతో రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతోంది. ప్రతిపక్షాలు ఇప్పటికే ప్రచారానికి సిద్ధమవుతుండగా,అధికార పార్టీ కూడా తమ విజయాన్ని సురక్షితం చేసుకునేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. రాష్ట్రప్రజలు ఈ ఎన్నికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారికి గుడ్ న్యూస్..!



హైదరాబాద్,జనవరి,18, తెలంగాణ పత్రిక :
తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26 నుంచి రాష్ట్రంలో 3 కొత్త పథకాలు షురూ అవ్వవనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అన్నదాతలకు రైతు భరోసా పథకం తో పాటు రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో ఇక ఎంతోమంది ఎదురు చూస్తోన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కూడా అదే రోజు శ్రీకారం చుట్టనున్నారు.ఈ మేరకు.. గ్రామాల్లో సర్వేలు చివర స్టేజ్‌కు వచ్చాయి. ప్రక్రియలో భాగంగా పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే,ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో,చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని,హైరానా పడుతున్నారు. ఈ సందర్భంగా,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు.రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతు ందని చెప్పారు. మంత్రి ప్రకటనతో,ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే,సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

## ఇరాన్‌లో కలకలం ఇద్దరు సుప్రీంకోర్టు జడ్జీల కాల్చివేత..



న్యూఢిల్లీ,,జనవరి,18: టెహ్రాన్ నగరంలో ఉన్న ఇరాన్ సుప్రీంకోర్టు పై ఓ వ్యక్తి కాల్పులకు తెగపడ్డాడు. ఈ దాడిలో అదే కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు న్యాయమూర్తులు ప్రాణాలు కోల్పోయారు. నిందితుడు ముగ్గురు జడ్జీలను లక్ష్యంగా చేసుకుని శనివారం ఉదయం దాడికి పాల్పడినట్టు స్థానిక కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో ఇద్దరు న్యాయమూర్తులు ప్రాణాలు కోల్పోగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. న్యాయమూర్తులు తమకు కేటాయించిన గదుల్లోకి వెళ్తుండగా కాల్చి వేసినట్టు తెలుస్తోంది.

## తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





జగిత్యాల జనవరి 18(తెలంగాణ ప్రతిక):
జగిత్యాల కేంద్రంలోని ఇందిరా భవన్‌లో తెల ంగాణ పత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్సీ తా టిపర్తి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభు త్వానికి వారధిగా నిలుస్తున్నది పాత్రికేయుల మిత్రులేనని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇంచార్జీ కాముని శ్రీనివాస్, స్టేట్ బ్యూరో పురాణంసురేష్, ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఇంఛార్జి గంగాధరి సురేష్, జిల్లా స్టాప్ రిపోర్టర్ కళ్లెం శ్రీనివాస్, జిల్లా రిపోర్టర్ చింత సుదీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు డు బీరం రాజేష్,అడ్వకేట్ పుట్టవర్తిని సతీష్,మ ండల రిపోర్టర్లు కాంగ్రెస్ పార్టీ 47,48వార్డ్ ఇంచార్జ్ జల్దరవి,కొండ నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భూమి పూజ



వేములవాడ,జనవరి18,(తెలంగాణ పత్రిక)
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈనెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ప్రజాపాలన సమయంలో పెట్టుకున్న దరఖాస్తులను ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని విప్ స్పష్టం చేశారు.జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమి లేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు.నియోజకవర్గంలో 3500 ఇండ్లు వస్తూ ప్రత్యేక కోట కింద ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయడం జరుగుతుందని విప్ స్పష్టం చేశారు.ప్రజాపాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా ఆయా ఆఫీసుల్లో దరఖాస్తు చేసి పోర్టలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కాన్సెప్టే పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడ మేనని పేర్కొన్నారు.అధికారులు ఎవ్వరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదనీ, సర్వే, గ్రామ, వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణనను చేపట్టడం జరిగిందని విప్ చెప్పారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మేలైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతామని ప్రకటించారు.తాను కూడా 21 నుంచి నిర్వహించే సభల్లో పాల్గొంటాననీ తెలిపారు. మోడల్‌హౌసును వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టి మన ప్రాంత ప్రజలకు నమూనాగా చూపెట్టాలనీతెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మునిసి పల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండిరాజు,పి.డి.గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి చెన్నయ్య,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎమ్మార్వో మహేశ్,ఎంపీడీవో ఎన్ మల్హోత్రా, హౌసింగ్ డిఈలుభాస్కర్, ముజఫర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, ఎన్ మల్హోత్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అర్బన్ రూరల్ లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్



జనవరి 18 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల అర్బన్,రూరల్ మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల రూపాయల విలువగల చెక్కులను 108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 81 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణం లో పొన్నాల గార్డెన్స్ లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. పిఏసిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎమ్మార్వోలు శ్రీనివాస్, రామ్మోహన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై పోచయ్య.



తెలంగాణ పత్రిక: రేగోడు:సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య అన్నారు. శనివారం దలంలోని పోచారం గ్రామంలో ఎస్సై పోచయ్య మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి ఫోన్ చేసినా నమ్మి మోసపోకూడదని ప్రజలకు సూచించారు. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ పిల్లలపై కేసులు ఉన్నాయని మీ పిల్లల్ని జైల్లో డతామని అరెస్టు చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీరు నమ్మి మోసపోకూడదని తెలిపారు. పోలీసులు ఆన్లైన్ కేసు చేయరని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు కూడా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు శ్రీనివాస్, బల్బిమ్, సాయిలు, నర్సింలు, పోచారం గ్రామస్తులు పాల్గొన్నారు.

## (400 ఏండ్ల నాటి ఓటి గుడిని) పరిరక్షించాలి -పురావస్తు పరిశోధకులు డా.ఈమని శివ నాగిరెడ్డి

పెబ్బేరు జనవరి18 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిడ్జి రంగాపూర్‌లోని ఓటిగుడిని పరిరక్షించాలని పురావస్తు పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్రారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు శనివారం నాడు ఆలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వనపర్తి సంస్థానానికి చెందిన జనంపల్లి రంగారెడ్డి 400 సంవత్సరాల క్రితం విజయనగర వాస్తు శిల్ప శైలిలో శివాలయాన్ని నిర్మించాడని,ఆలయ గోడలు ద్వారా శిల్పాల పై అనేక పౌరాణిక శిల్పాలు తీర్చిదిద్దబడి నాయని,ఆలయ శిఖరం పై కప్పలభాగం వరకు కూలిపో యిందని,చారిత్రక ప్రాధాన్యత గల ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలనీ గ్రామస్తులకు శివ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెన్నెల సాహిత్య అకాడమీఅధ్యక్షులు ముచ్చర్ల దినకర్, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు డాక్టర్ బై రోజు శ్యాంసుందర్ పడే సాయి, కరుణాకర్ రెడ్డి,అద్దం కి రవీంద్ర, గ్రామస్తులు మందడి చిరంజీవి,బాపనపల్లి రమేష్,ఆలేటి జానీ,జల్ల విష్ణు,బాలకృష్ణ,శాంతమ్మ, సాయన్న తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి కేజీబీవీ లో హిందీ గెస్ట్ టీచర్ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల: ప్రిన్సిపల్ ఫాతిమా బేగం వెల్లడి




మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి18 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో హిందీ గెస్ట్ టీచర్ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ ఫాతిమా బేగం తెలిపారు. ఈనెల 23వ తేదీ లోపు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీడీ తో కూడిన హిందీ పట్టభద్రులు, హిందీ బోధనలో కనీసం ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలని, హిందీ భాషలో సమర్థంగా మాట్లాడడం, రాయడం చదవడం రావాలని ప్రిన్సిపల్ ఫాతిమా బేగం తెలిపారు

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి, 21 వ సారి రక్తదానం చేసిన తెలుగుదేశం నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం లో 21వ సారి రక్తదానం చేసిన ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సిములు,టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సి రెడ్డి,టీడీపీ నేతలు తాళి హరి కృష్ణ,కుతాడి నర్సింహా తదితరులు పాల్గొన్నారు



## యుగపురుషుడు ఎన్టీఆర్-
# ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి

### టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

గరిడేపల్లి,జనవరి 18(తెలంగాణ పత్రిక):పేదలు , బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి పేదల దేవుడిగా ఎన్టీఆర్ కీర్తించబడ్డారని తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉన్నత వర్గాల వారు ప్రజాప్రతినిధులుగా రాజ్యమేలుతున్న రోజుల్లోనే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాల వారిని ప్రజా ప్రతినిధులుగా చేసి శాసనసభలో , పార్లమెంటులో అధ్యక్ష అని పిలిపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. పటేల్, పట్వారి వ్యవస్థని రద్దు చేయడం ,పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం ,మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , పక్కా భవనాలు నిర్మించడం , వృద్ధులకు , వితంతువులకు పెన్షన్ ప్రవేశపెట్టడం లాంటి ప్రజా రంజకమైన పాలన అందించాడన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ



నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని , భవిష్యత్తు రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య , కస్తాల కనకరత్నం , పాతకోటి లింగారెడ్డి , మాచర్ల రవి, నందిపాటి రవీందర్ , ఎస్ కే రహీం , తిరపయ్య , పాండు నాయక్ , పి. లక్ష్మి ,సుబ్బయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను - ప్రజలకు చేరవేయండి

### - హైదరాబాదు జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక): హైదరాబాద్ జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం-2025 డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్ సూరిశెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర వహించాలని హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఐఏఎస్ అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా గజటెడ్ ఉద్యోగుల సంఘం- 2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాడ్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు అమలు చేయడం లో గెజిటెడ్ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు వారధి లా పనిచేయాలని రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం లో ఉద్యోగులు చిత్త శుద్ధి తో కృషి చేయాలని ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగులందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు సంసిద్ధులుగా ఉంటారని, మా ఉద్యోగులందరు కూడా ప్రభుత్వనికి అన్ని వేళల సహ కరిస్తుంటామని,, చిత్త శుద్ధితో పనిచేస్తు,, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యం బి . కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సహకారం తో, అన్ని సంక్షేమ పథకాలను అమలు పరచ్చుటలో, జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం మన జిల్లా అధికారులు ముందున్నారని,, కలెక్టర్ ప్రోత్సాహంతో మునుముందు యింకా మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేసి మన జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానం వచ్చేటట్లు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బి శ్యాం, జగన్మోహన్రావు. పరమేశ్వర్ రెడ్డి. సుజాత హైదరాబాద్ కార్యదర్శి ఖాదర్ ఆశన్న. డాక్టర్ ఎన్ సురేందర్. కోటాజి. ఎన్జీలరెడ్డి. వెంకటరమణారెడ్డి. శ్రవణ్ కుమార్ శ్రీరాములు డాక్టర్ రమేష్ డాక్టర్ సందీప్ శ్రీనివాస్ ప్రభాకర్ డాక్టర్ సునీత జోషి టీఎన్జీవో జిల్లా నాయకుడు విక్రమ్. వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలో ఉన్న గెస్ట్ ఆఫీసులందరులు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న అన్నను విద్యుత్ షాక్ పెట్టి హతమార్చిన తమ్ముడు
## పాత గొడవలే కారణం తూప్రాన్ సిఐ రంగకృష్ణ వెల్లడి

వెల్దుర్తి మండలం జనవరి18 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా శివంపేట్ మండలం నాను తండా గ్రామంలో చందర్ అనే వ్యక్తికి ఇద్దరూ కొడుకులు శంకర్ 28, గోపాల్ 22 అయితే ఇద్దరు అన్నదమ్ములకు గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి గోపాల్ ఈ మధ్యలో ఒక దొంగ తనం కేసు లో జైల్ నుండి విడుదల అయ్యాడు అయితే పాత గొడవలు మనసులో పెట్టుకుని నిన్న రాత్రి ఇద్దరు అన్నదమ్ములు కలిసి నిద్ర పోయాక అర్థ రాత్రి 12:30 కి తమ్ముడు గోపాల్ లేచి రెండు వైర్లను ఒకటి చేతికి ఒకటి కాలికి చుట్టి స్విచ్ ఆన్ చేయడంతో తన అన్న గట్టిగా అర వడం తో ముందు గది లో నిద్ర పోతున్న తండ్రి చందర్ లేచి డోర్ ఓపెన్ చేయమని గోపాల్ ని పిలిచాడు అప్పుడు గోపాల్ డోర్ ఓపెన్ చేసి తండ్రి నెట్టివేసి పారిపోయాడు అప్పటికే శంకర్ చనిపోవడం జరిగింది పోలీసులు తెలిపారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని శివంపేట ఎస్సై తెలిపారు అలాగే ఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ సిఐ రంగ కృష్ణ పారిపోయిన నిందితుడు గోపాలును త్వరలోనే పట్టుకొని రిమాండ్ కు పంపుతామని తెలిపారు



# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

### - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య డిమాండ్



కేసముద్రం ప్రతినిధి, జనవరి 18( తెలంగాణ పత్రిక): తెలుగు జాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య డిమాండ్ చేశారు.తెలుగుదేశం వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని కేసముద్రం గ్రామం లోని ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమామ్ తో కలసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ యుగపురుషుడు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు అని,ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం అని, కొనియాడారు.తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందీ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు.తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచి,తెలుగుజాతి ఆత్మగౌరవం,సామాజిక న్యాయం,ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని, సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించి కోట్లాది మంది హృదయాల్లో కొలువైన మహానేతక ఎన్ టి ఆర్ అన్యారు. కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఎన్టీఆర్ యుగపురుషుడు:మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య**

తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు వ్యాప్తి చేసిన వ్యక్తి,రాజకీయాలలో ఒక నూతన ఉరవడిని సృష్టించి తెలుగు ప్రజల అభిమాన నాయకుడు నందమూరి తారక రామారావు అని కేసముద్రం విలేజ్ సర్పంచ్ సట్ల నరసయ్య అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడు గానే కాకుండా రాజకీయాలలో కూడా తన చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కదిర సోమయ్య, బుల్లోజు రామ్మోహన్ ,మడుపు వెంకటాచారి ,గుండు విజయ్, కమటం సత్తయ్య ,ముదుసుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొరిగె సోమక్క దశదినకర్మ లో పాల్గొన్న పిర్జాదిగూడ బోడుప్పల్ నాయకులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక)కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ తల్లి గొరిగె సోమక్క దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న పిర్జాదిగూడ కార్పొరేటర్ కొడె పోచయ్య కురుమ బోడుప్పల్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ కురుమ కొత్త కిషోర్ గౌడ్ యువ చైతన్య సమితి ఉపాధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ, కో ఆర్డినేటర్ కనుగంటి వెంకటేష్ కురుమ మునుగోడు ఇంచార్జ్ మందుల సత్యం మేడిపల్లి మండల అధ్యక్షులు మరాఠీ శివెందర్ కురుమ చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల పర్వతాలు కురుమ, ఈస్ట్ బోప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు కేమిడి శ్రీశైలం కురుమ , చెండీశ్వర కురుమ సంఘం అధ్యక్షులు జోగు సోమయ్య కురుమ, వివిధ సంఘాల నాయకులు పాల్గొని నివాలు అర్పించారు

## ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కూచిపూడి నృత్య ప్రదర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాట్య స్కూల్ అఫ్ కూచిపూడి లహరి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా పంచరత్న , మూషిక వాహన, బృందావన సారంగీ తిల్లాన , నీలమేఘ శరీర, ఒకపరికొకపరి, భో శంభో, రుక్మిణి ప్రవేశ దరువు, నారాయణతే నమో నమో, మణినూపుర ధరి, , అమృతమోహిని, కులుకాగా నడవరో, స్గియానోయమ్మా, మహాకాళి కీర్తన, మంగళం అంశాలను లహరి ప్రియా, ఇషిక, పూర్వీక, శ్రావణి, మహాలక్ష్మి, రోహిత, సంవిధా, వర్షిణి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## హాయ్ బుడ్డి ఎగ్జిబిషన్లో ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ 19 రజిత పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక )హబ్సిగూడ బ్రాంచ్ గ్లోబల్ ఆర్ట్ వారి హాయ్ బడ్డీ ఎగ్జిబిషన్ ను ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ పెయింటింగ్స్ ను నిర్వాహకులతో కలిసి పరిశీలించారు.చిన్నారులు వేసిన పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని, కేవలం చదువు- మార్కులు మీద ఒత్తిడి తెచ్చే ఈ రోజుల్లో.... చిన్నారులు తమ కళను ఇలా ప్రదర్శించడం గొప్ప విషయం అని, ఇలాంటివి మరిన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## నూతన ఉపాధ్యాయులకు (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాఖ ఆధ్వర్యంలో రేపు ఆదివారం జనవరి 19వ తేదీన ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని టి పి టి ఎఫ్ దంతాలపల్లి మం డలంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర విద్యా సమస్యలు వారి బాధ్యతల గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఈ కారణంగానే ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర సమకాలిన కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి ప్రసంగించనున్నారని వృత్తిని భద్రత పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు ఉపన్యాసం ఇవ్వనున్నారని కావున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ దంతాలపల్లి మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాసరెడ్డి, ఏం.రుద్రమరాజు, రాంబాబు, మోతీరామ్, పావని, రామ్మూర్తి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థలో వేతన రహిత శ్రమ

ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిలో ఇమిడి ఉండే వేతన, వేతన రహిత శ్రమ పెట్టుబడి సంచయానికి దోహదం చేస్తుంది. సరుకులు, సేవల ఉత్పత్తికి అవసరమైన శ్రామికశక్తి ఒనగూడడానికి సామాజిక పునరుత్పత్తి సంవిధానం తోడ్పాటు ఇస్తుంది. భారీ ఎత్తున జరిగే సరుకుల ఉత్పత్తిని పెట్టుబడిదారీ వ్యవస్థగా నిర్వచిస్తుంటారు. శ్రామికశక్తిని సరుకుగా మార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఈ క్రమంలో సమాజంలోని శ్రామికులు నిస్సహాయంగా తయారయ్యే పరిస్థితులను నిరంతరాయంగా సృష్టిస్తూ ఉంటుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకున్నందుకు బదులుగా జీతం స్వీకరిస్తారు. కాబట్టి ఇది చెల్లుకు చెల్లు అన్న రీతిలో ఎంత మాత్రం నిర్బంధపూరితం కాని సర్వసా ధారణ అంశంగా పైకి కనబడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయో ఆ యాజమానులకు అదనపు విలువ గడించి పెట్టేలా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తారు. యజమానులు లాభాలు, సంపదా పోగేసుకుంటూ ఉంటే కార్మికులు మాత్రం నానాటికీ పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. ఉత్పత్తి సాధనాల మీద కార్మికులను హక్కులు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆదిమ పెట్టుబడి సంచయం ద్వారా అంటే నిర్బంధపూరిత విధానాల ద్వారా శ్రామికులను నిస్సహాయంగా మార్చడం అనేది ఇంకో పద్ధతి. ఇందులో ప్రత్యక్ష ఉత్పత్తిదారుడిని బలవంతంగా ఉత్పత్తి సాధనాల నుండి వేరు చేసి, ఈ ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా మలిచి కార్మికులకు తమ శ్రమశక్తిని అమ్ముకోవడం మినహా మరో గత్యంతరం లేని పరిస్థితి సృష్టిస్తారు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికీకరణ ప్రధాన ధోరణిగా కొనసాగుతుంది. అంటే కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకుని బదులుగా జీతాలు అందుకుంటారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ముదిరాక శ్రామికీరణ మూలంగానే కార్మికులు నిస్సహాయులుగా మారతారని అనుకోనక్కరలేదు. ఎందుకంటే పెట్టుబడి ప్రత్యక్షంగా కార్మికులను పనిలో పెట్టుకోదు. అయితే పెట్టుబడి సంచయం జరిగే క్రమంలో శ్రమశక్తిని కల్పించడానికి కూడా శ్రమ చెయ్యాల్సి ఉంటుంది. ఈ శ్రమ వేతన రహిత శ్రమ కాబట్టి దీనికి పెద్దగా గుర్తింపు ఉండదు. వంట చెయ్యడం, పిల్లలను సాకడం, ఇంట్లో ముసలివాళ్ళకు సేవ చెయ్యడం, కుటుంబంలో సభ్యులందరి మంచి చెడ్డలు చూసుకోవడం ఇవన్నీ ప్రతి ఇంట్లో ఆడవాళ్ళు చేసే పైసా ప్రతిఫలం లేని చాకిరేయే. ఇది ఇంటి పని అని సరిపెడుతున్నారు. కానీ ఇది వేతన రహిత శ్రమ అని వర్ధమాన దేశీల్లోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ గుర్తిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. 'కుటుంబ ఆదాయం' అనేది విచ్ఛిన్నం కావడం, సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, మానవ శ్రమకు బదులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో అటు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, ఇటు వర్ధమాన దేశాల్లోనూ వివిధ తరగతుల్లో వేర్వేరు కారణాల రీత్యా వేతన రహిత శ్రమ పెరుగుతూ వస్తున్నది. పెట్టుబడి సంచయానికి ఉత్పత్తి, వినియోగం ఈ రెండూ కీలక అవసరాలే. పెట్టుబడిదారులు ముడిసరుకులు, యంత్రాలు, కార్మికుల శ్రమను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతారు. ఉత్పత్తి అయ్యే క్రమంలో అదనపు విలువ ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు ఒనగూరుతాయి. అయితే ఈ లాభం పెట్టుబడిదారుడి సొంతం కావాలంటే ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌లో అమ్ముడుపోవాలి. ఇది జరగాలంటే వాణిజ్య పెట్టుబడి అంటే వాణిజ్యపు ప్రకటనలు, సరుకులు, అమ్మే వ్యాపారులు అవసరం. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్‌లో అమ్ముడయ్యేందుకు వీలుగా పెట్టుబడిదారుడు వాణిజ్య అవసరాల కోసం అదనపు విలువలో కొంత భాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియలో శ్రమశక్తి ఇమిడిపోయింది. పెట్టుబడిదారుడు అదనపు విలువను లాభంగా మార్చుకోవడంలో నష్టాన్ని నివారించుకోవడానికి గాను వేతన శ్రమకు బదులు వేతన రహిత శ్రమను వినియోగించుంటారు. కుటుంబ వేతనం విచ్ఛిన్నం కావడంతో ఒక్క జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఉండదు. పూట గడవడం కోసం ఇంట్లో ఆడవాళ్లు కూడా పని వెతుక్కోవాల్సి వస్తుంది. లేదా ఇంట్లో మగ మనిషి పని కోసం పరాయి ఊళ్లోకి వలస వెళితే, మహిళలు ఇంటిపట్టునే ఉండి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వేతనరహిత శ్రమ చేయాల్సి వస్తుంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వినియోగక్రమంలో కొనుగోలుదారులు వేతనరహిత శ్రమను అందించడం గణనీయంగా పెరిగింది. తద్వారా పెట్టుబడిదారు వాణిజ్య పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటాడు. బట్టల షాపుల్లో, డిపార్ట్‌మెంట్ స్టోర్లలో ఇతరేతర షోరూముల్లో సేల్స్ సిబ్బందిని గణనీయంగా తగ్గించివేశారు. వెండింగ్ మిషన్లు, టెల్లర్ కౌంటర్లు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు సెల్ఫ్ సర్వీస్ అలవర్చడం ద్వారా రిటైల్ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. అంటే వేతన రహిత శ్రమను ప్రజాక్షేత్రంలో కూడా విస్తృతపరిచి అమ్మకాల వ్యయాన్ని తగ్గించుకుంటున్నారు. వాస్తవం ఏమిటంటే వివిధ రూపాల్లో వేతనరహిత శ్రమను పెంపొందిస్తున్నా తద్వారా ప్రత్యక్షంగా లాభాలను ఉత్పత్తి చేయలేరు. వేతన కార్మికుల నుండి ఎంత ఎక్కువగా శ్రమ దోపిడి చేస్తే అంత ఎక్కువ అదనపు విలువను పిందుకుంటుంది పెట్టుబడి. అయితే వివిధ రూపాల్లోని వేతన రహిత శ్రమ%ా%శ్రమ శక్తిని మరింత చౌకగా మారుస్తుంది. అలాగే పంపిణీ వ్యయాన్ని తగ్గించి మరింత అదనపు విలువ పిండుకోవడానికి వీలవుతుంది. వేతన కార్మికుల సంఖ్యను తగ్గించే, వేతనరహిత శ్రమను అందించే మిషన్లు ప్రవేశపెట్ట డం ద్వారా తగ్గించుకుంటూ పోవడంద్వారా నిరుద్యోగం ప్రబలడానికి, కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తి తగ్గిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి వేర్వేరు పరిస్థితులలో వేతనశ్రమ, వేతన రహిత శ్రమ మధ్య ఉన్న చలన సూత్రాలను పెట్టుబడి సంచయ స్వభావం నిర్ణయిస్తుంది. లాభాల హెచ్చింపుకు దోహదం చేస్తుంది. వర్ధమాన దేశాల్లోని స్వయం ఉపాధి కార్మికులు చౌక మార్కెట్లలో అమ్ముడుపోయే సరుకులు, సేవలు ఉత్పత్తి చెయ్యడం ద్వారా శ్రామికశక్తి పునరుత్పాదకతకు అవసరమయ్యే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చూస్తారు. అలాగే సంఘటిత రంగంలో కాంట్రాక్టీకరణ ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తి రంగాల రెండింటికీ వేతనేతర శ్రమ తోడ్పాటు ఇస్తుంది. వేతన శ్రమ, వేతనేతర శ్రమలు ప్రధాన వేతన ఆదాయానికి ఎలా తోడ్పడతాయనేది ఆయా వర్గాల వారీగా, వేర్వేరుగా ఉంటుంది. శ్రామిక కుటుంబాలలో కుటుంబ వేతనం మీద అంటే ఒక వేతనం మీద ఆధారపడి కుటుంబ పోషణ గడిచే పరిస్థితి లేదు. నిజ వేతనాలు స్థంభించిపోవడమో, దిగజారి పోవడం మూలంగానో కుటుంబ పోషణ కోసం మహిళలు కూడా శ్రామిక శక్తిలో భాగస్వామ్యం కావడం నానాటికీ పెరుగుతూ వస్తుంది. ఈ విధంగా కుటుంబంలో ఇద్దరూ పని చేయాల్సి రావడంతో వేతన రహిత శ్రమ అంటే ఇంటి పనులు, బిడ్డల సంరక్షణ వంటి బాధ్యతలు పలుచబడతాయి. ఉన్నత మధ్య తరగతి వర్గాల్లో ఈ పనులు చేసేందుకు పని మనుషులను పెట్టుకుంటారు.

## 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 18యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 188 పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 5944 మంది విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ వారి తరుపున ఉచిత స్టడీ మెటీరియల్ ను (హింది, తెలుగు, ఇంగ్లీషు) కరదీపికలను సంబంధిత ఉపాధ్యాయులచే తయారు చేసి, "దీవీస్" లాబోరేటరీ, చౌటుప్పల్ వారి ఆర్థిక సౌజన్యంతో ముద్రించడం జరిగినది. ఈ కరదీపికలను కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హన్మంతరావు,జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ధానాలకన్నా విద్యాధానం గొప్పది అని,రానున్న 10 వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సమయం తక్కువగా ఉన్నందున కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు.గతంలో కూడా దీవిస్ లాబోరేటరీ వారు మన పాఠశాలలకు వాటర్ ప్లాంట్స్, సైన్స్ మెటీరియల్ మరియు స్టడీ మెటీరియల్ లను అందించారని తెలిపినారు.ముమ్ముందు కూడా ఇలాగే విద్యవ్యవస్థకి అవసరమైన సహయ సహాకారాలు అందించాలని ఆ యాజమన్యాన్ని కోరారు.వారిని శాలువతో సత్కరించారు.ఈ



కార్యక్రమంలో దీవిస్ యాజమన్యం తరుపున కిషోర్ కుమార్,గోపి,కార్యాలయ సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి,డి సి ఇ బి సెక్రటరీ పాండు నాయక్,ఏ సి జి ఇ రఘురాంరెడ్డి,బుక్ డిపో మేనేజర్ రంగారాజన్,ఎం ఈ ఓ లు నాగవర్ధన్ రెడ్డి, లక్ష్మీ, సెక్టోరల్ అధికారులు జె.శ్రీనివాసులు,రాధ లింగారెడ్డి,నరహరి మరియు ప్రధానోపాధ్యాయులు రమేష్ , కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి రామంతపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూపాయలు 40 లక్షల నిధులతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను, ప్రగతి నగర్ లో నిరూపయోగంగా వున్నా స్థలన్నీ పార్క్ గా అభివృద్ధి చేసి ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రామంతపూర్ డివిజన్లో 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని త్వరలోనే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.... డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారు వెంకట్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకురి కుమార్ స్వామి, నారాయణ దాసు, పడిగం నగేష్, ప్రగతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ . కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులు బి. వెంకట్ రెడ్డి, కోశాధికారి మురళీధర్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు వెంకటేశ్వరరావు, రాజగోపాల్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, పరమేశ్వర్, వెంకట్ రెడ్డి, సత్యం, సాగర్, గంగాధర్, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, చిన్నబాబు, ఇంద్రసేనారెడ్డి, శాంతి నగర్ వాసులు రం నరసయ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంత బలం కలిగిన కార్యకర్తలకు గుర్తింపు, సామాజిక న్యాయం బిజెపి పార్టీతోనే సాధ్యం

### బిజెపి మేడ్చల్ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక)మేడ్చల్ మున్సిపాలిటీ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా నియమితులైన జెల్లి శైలజ హరినాథ్ మేడ్చల్లో కొమ్మిడి మహిపాల్ రెడ్డి ని ఔషాపూర్ లో మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి దంపతులతో సన్మానించిన ఆయన మాట్లాడుతూబలహీన వర్గాల ప్రతినిధిగా మేడ్చల్ మండల జడ్పిటిసిగా తనదైన శైలిలో బలైమైన మహిళా మణిగా పనిచేసిన శైలజ మేడ్చల్ మున్సిపాలిటీ లో అదేవిధంగా పనితీరు కనబరుస్తారని ఆశిస్తున్నాను. అదేసమయంలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బిజెపి పార్టీలో ఎల్లపుడూ గుర్తింపు ఉంటుందని మహిపాల్ రెడ్డి అధ్యక్ష నియమకంతో నిరూపితం



అయ్యింది అని మహిపాల్ నేతృత్వంలో పార్టీ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు,

## నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో,ఉద్యోగ కల్పనలో డీట్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది

### నకిలీ ఏజెంట్ల ద్వారా విదేశాలకి వెళ్లే వారు మోసపోకుండా జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో పేరు నమోదు తప్పనిసరి-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 18:- శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ జిల్లా కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ కల్పనకై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీట్ యాప్ లో కళాశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు ఈ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. డీట్ యాప్ లో తమ విద్యార్హతలతో పేరును నమోదు చేసుకోవడం ద్వారా వివిధ ప్రైవేటు కంపెనీలు, పరిశ్రమలు వారికి అవసరమయ్యే ఉద్యోగులను నియమించుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులు కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఈయాప్ లో తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. నిరుద్యోగులు ఇచ్చిన సమాచారం క్రోడీకరించుకొని యాప్ లో ఆన్లైన్ రెస్యూమేను పొందుపరుస్తుందని తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా కంపెనీలు నిరుద్యోగుల్ని సంప్రదిస్తాయని తెలిపారు. ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా నైపుణ్యానికి తగ్గ వేతనం లభిస్తుందన్నారు. పలు కంపెనీలో ఖాళీలను డీట్ యాప్ లో పొందుపరుస్తాయని తెలిపారు. డీట్ యాప్ నిరుద్యోగులకు కంపెనీలకు మధ్య వారధిలా పని చేస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులు పారదర్శకంగా తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని పొందవచ్చు అన్నారు. నిరుద్యోగులకు



అప్రెంటిస్, ఇంటర్న్ షిప్ ల సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తుంది అన్నారు. ఇప్పటివరకు ఈ యాప్ లో నమోదు చేసుకున్న జిల్లా నిరుద్యోగుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాకు చెందిన ప్రజలు అనధికారిక ఏజెంట్ల ద్వారా ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్ళినట్లయితే వారి వివరాలను వారి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కార్మిక శాఖ కార్యాలయంలో వారి ఆధార్ కార్డుతో రేపటి నుంచి 26 వ తేదీ లోపు సంప్రదించి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9866072044 నంబరును సంప్రదించవచ్చు అని తెలిపారు.పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సిపిఓ జీవరత్నం, మెప్మా పిడి సుభాష్, జిల్లా కార్మిక అధికారి ముత్యం రెడ్డి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలి

### గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోత్ సైదా పేర్కొన్నారు. శనివారం ఇన్స్పెక్టర్ సైదా సిబ్బందితో కలిసి గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బానోతు సైదా మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని



సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విన్నర్ ఆకాష్ టీం



మల్లాపూర్: జనవరి 18 2025 (తెలంగాణ పత్రిక)సల్మాన్ ఖాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొగిలిపేట్ విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజుల క్రితం ప్రారంభించగా ఇందులో మొత్తం 6 టీంలు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ కి చేరుకున్న ఆకాష్ టీం మరియు పటేల్ టీం శనివారం రోజున పోటీ పడగా ఉత్కంఠ పోరులో ఆకాష్ టీం మొదటి బహుమతిని సాధించగా రన్నర్ గా పటేల్ యూత్ వారు నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది సిరీష్ మ రియు టోర్నమెంట్ మోస్ట్ సిక్సెస్ దండవేణి రోహిత్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎలాల అరుణ్‌లు గెలుచుకున్నారు. కాగా విజేతలకు విడిసి చైర్మన్ మహబూబ్‌ఖాన్ తనస్వంత నిధులతో బహుమతులను అందజేశారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డు దరఖాస్తులను ఆకస్మికంగా తనిఖీ చేసిన బండార కార్పొరేటర్ పన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక)సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డ్ లబ్ధిదారుల సర్వేను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న రేషన్ కార్డ్ దరఖాస్తుల కార్యక్రమంలో ఆకస్మికంగా పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైనా ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి రేషన్ కార్డ్ లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిల్ కలెక్టర్ ముఖేష్, స్థానిక నాయకులు నెమలి రవి, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్, పరమేష్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, శశి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఐఐసీటీ డైరెక్టర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ఐ ఐ సి టి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో వారి కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ప్రధానంగా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారి లో ఇరువైపులా ఐఐసిటి ఇన్స్టిట్యూట్ ఐఐసిటి క్వార్టర్స్ ప్రహరీ గోడల వల్ల ప్రధాన రోడ్డు ఇక్కడికి రాగానే బాటల్ నెక్‌గా మారి ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డైరెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది.ఇదే విషయమై సంబంధిత అధికారుల నుండి క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు వెడల్పు చేసేలా చూడాలని డైరెక్టర్ ను కోరడమైనది. ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నుండి ఒక లెటర్ ఇవ్వమని కోరగా లెటర్ ఇవ్వడం జరిగింది.టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని కోరిన గ్రామస్తులు..

### ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్ల ఆవిష్కరణ చేసిన నారాయణరావు పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 18:- బాసర మండలం కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు ఏర్పాటు చేయనున్న భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపనకి రావాలని కోరుతూ గ్రామస్తులు అంతా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. అందుకు తప్పకుండా విగ్రహ ప్రతిష్టాపనకు వస్తానని తెలియజేశారు. అనంతరం ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్ ల ఆవిష్కరణ ను కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి నారాయణరావు పాటిల్ తన నివాసంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ముధోల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న పథకాలను అభివృద్ధి పనులను తెలిపేలా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. అనంతరం ఎన్ ఎస్ యు ఐ పోస్టర్లను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





## ఓణీల అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న వగ్గెల పూజ, తాటి వెంకటేశ్వర్లు...



చంద్రుగొండ మండల జనవరి 18:తెలంగాణ పత్రిక : అశ్వారావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ఓణీల అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం వంక నెంబర్ గ్రామంలో మండల టిడిపి నాయకులు సున్నం శోభన్, సత్యవతి దంపతుల, కుమార్తె నిహారిక ఓణీల అలంకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వగ్గెల పూజ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, బెండలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి నరుకుల్ల వాసు, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోషం హనుమంతరావు, బానోత్ రాజు కుమార్, మండల రిపోర్టర్లు ఎస్కే జాఫర్, కుంజా వెంకటేష్, మల్లిపెద్ది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో గంగాధరలో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ అధికారులు



గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 18:గంగాధర మండలకేంద్రంలోని 9వ వార్డ్ లో ట్రాన్స్ఫార్మర్ లోడ్ సరిపోక కరెంట్ సమస్య ఉందని అక్కడి ప్రజలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం ఇవ్వగా , ఎమ్మెల్యే ఆదేశాలమేరకు విద్యుత్ అధికారులు పరిశీలించి 25 కెవి ఉన్న ట్రాన్స్ఫార్మర్ బదులు 63 కేవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి శనివారం రోజున బిగించారు.విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ లో విస్తృతంగా పర్యటించిన బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 ( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని బాలేందర్ షాపు వద్ద నాగదేవత గుడి ప్రాంతంలో హయర్ గోదాం ప్రాంతంలో బస్తీ వాసుల అభ్యర్థన మేరకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తిలో పర్యటించారు, బస్తీ వాసులు పలు సిసి రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచినీటి సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది, బన్నాల ప్రవీణ్ వెంటనే స్పందిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత తో చర్చించి నూతన ప్రతిపాదనలు తయారుచేసి వీలైనంత త్వరలో పనులను చేపట్టే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు

## కొత్తగూడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ, గంగారం మండలాల స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో, బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడుతూ.. రెండు మండలాల్లో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడుతున్నాయని, కార్యకర్తలు ప్రతి ఒక్కరిని కలుపుకొని సర్పంచ్ లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా పార్టీ మారవద్దని, సర్పంచ్ ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. కార్యకర్తలు అందరూ ఒక సైనికులవలె పనిచేయాలని, అభ్యర్థులను మీరే సూచించుకోవాలని, ఎవరు కూడా పోటీ పడకూడదని, గెలుపు ఉండే అభ్యర్థులను మాత్రమే ప్రకటించుకోవాలినీ అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై కళాశాల విద్యార్థినులకు అవగాహన



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ లోని విద్యార్థినిలకు శనివారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. షీ టీం బృందం సభ్యులు ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది వినోద సోనీలు మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాద్యతాని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు.

# గజ్వేల్ పోలీస్..! అందుకో సెల్యూట్..!

**- తప్పిపోయిన చిన్నారిని రెండు గంటల్లోనే పట్టుకున్న పోలీసులు- పోలీసుల పనితీరుపై సర్వత్రా హర్షం- ఇన్స్పెక్టర్ సైదాకు, పోలీస్ సిబ్బందికి ఉన్నతాధికారుల అభినందనలు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణం పోలీసుల పనితీరుపై గజ్వేల్ పట్టణంలో సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. తప్పిపోయిన ఓ బాలికను ఫిర్యాదు అందిన రెండు గంటల్లోనే వెతికి పట్టుకొని తల్లికి అప్పగించటంతో బాధిత కుటుంబ సభ్యులతో పాటు గజ్వేల్ పట్టణ ప్రజలు గజల్ పోలీసులకు సెల్యూట్ చేస్తున్నారు. ఈ సంఘటన శనివారం గజ్వేల్ పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. రాత్రి సమయం పది గంటలు దాటుతోంది. అప్పటివరకు ఆడుకుంటూ కండ్ల ముందే ఉన్న చిన్నారి ఒక్కసారిగా ఆ తల్లికి కనిపించలేదు. కన్న కూతురు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన తల్లి బోరున విలపిస్తూ చుట్టుపక్కల వెతికింది. అయినా ఎక్కడ చిన్నారి జాడ కనిపించలేదు. వెం టనే పుట్టెడు దుఃఖంతో పోలీస్ స్టేషన్కు వెళ్లి తన పాప కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ వెనకాల గడ ఓ పూరిగుడిసెలో నివాసం ఉంటున్న మోతె మైసమ్మ యాదగిరి దంపతుల మూడేళ్ల కూతురు పున్నమ్మ శుక్రవారం రాత్రి పది గంటల సమయంలో ఇంటి వద్దనే ఆడుకుంటూ ఎటో వెళ్లి తప్పిపోయింది. తన కూతురు పున్నమ్మ ఇంటి వద్ద కనిపించక పోవడంతో చుట్టుపక్కల వెతికి చిన్నారి తప్పిపోయిన విషయాన్ని గ్రహించిన మైసమ్మ వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా, పోలీస్ సిబ్బంది వెంకటేష్, నరేందర్, కృష్ణ, రాజులు గ్రూపులుగా ఏర్పడి బాలికను వెతికేందుకు రంగంలోకి దిగారు. ఐఓసీ చుట్టు ప్రక్కల ఉన్న అన్ని సీసీటీవీ కెమెరాలలో వెతికి ఆచూకీ కనుగొన్నారు. చిన్నారి ఆచూకీ సిసి కెమెరాల ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీస్ సిబ్బంది అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో వెంటనే వెళ్లి తప్పిపోయిన బాలిక పున్నమ్మను తల్లి మైసమ్మకు అప్పగించారు. ఫిర్యాదు వెంటనే పోలీసులు స్పందించి తప్పిపోయిన చిన్నారిని వెతికి తల్లి చెంతకు చేర్చడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసుల పని తీరు ను ప్రజలు మెచ్చు కొని శభాష్ పో లీస్ అంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డిలు గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదాకు, పోలీస్ సిబ్బంది వెంకటేష్, నరేందర్, కృష్ణ, రాజు తదితరులకు అభినందనలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్ 16, 17 వ తేదీలలో మేడ్చల్ జిల్లా, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించారు. ఈ కోర్సుకి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున నలుగురిని ఎంపిక చేసి ఈ కోర్సుకు పంపించారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలు జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, వారికి రిఫ్రెషర్ కోర్సు సర్టిఫికెట్లను అందించారు.

అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు వీరిని రెఫరీలుగా తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ టెక్నికల్ రెఫరీస్ రిఫ్రెషర్ కోర్సు పూర్తి చేసిన గద్దెల రమేష్, సిహెచ్ మహేష్, కె సంపత్‌లను సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ అభినందించారు.

# ప్రతి బ్యాంకు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి - ప్రజలు దాచుకున్న సొమ్మును కాపాడే బాధ్యత మనఅందరిపై ఉంది- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలి - గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):ప్రతి బ్యాంకు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమంతంగా ఉండాలని, ప్రజలు దాచుకున్న సొమ్మును కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే కాల్ చేయాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో ఉన్న బ్యాంక్ మేనేజర్లతో బ్యాంకుల అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత, సీసీ కెమెరాల యొక్క పనితీరుపై, గజ్వేల్ ఏసిపి కార్యాలయంలో ఏసిపి పురుషోత్తం రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. బ్యాంకులలో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పగలు రాత్రి విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తనిఖీలు చేస్తారని చెప్పారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్, మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్సైల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో బ్యాంకులపై జరుగుతున్న సంఘటనపై బ్యాంకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి సైబర్ పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుంది, డబ్బులు ఏవిధంగా ఫ్రిజ్ అవుతున్నాయి, ఏ బ్యాంకు నుండి ఏ బ్యాంకు ట్రాన్సాక్షన్ అవుతున్నాయో ఎలా అమౌంట్ ఫ్రీజ్ అవుతుందో తదితర విషయాల గురించి బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించారు. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేస్తున్నారని వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటర్న్ వచ్చే విధంగా కోఆర్డినేషన్తో విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ హోల్డ్ అయిన, ఫ్రిజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి, బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా, తొగుట సిఐ లతీఫ్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ వివిధ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారు పల్లి మున్నూరు కాపు సంఘం.. గ్రామ అధ్యక్షులుగా మలిశెట్టి రవి

(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 18: మండలంలోని అయ్యగారి పల్లి గ్రామ కాపు సంఘం అధ్యక్షులుగా మలిశెట్టి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బోళ్ల కృష్ణ,మెట్టు రాజు, ప్రధాన కార్యదర్శి చీకటి స్టాలిన్, సహాయ కార్యదర్శి మామిడి కిరణ్, కోశాధికారి మలిశెట్టి శోభన్ లను యునానిమస్ గా ఎంపిక చేశారు. గౌరవ సలహాదారుగా మామిడి శోభన్, మద్దికుంట్ల వెంకన్న, మలిశెట్టి శ్యామ్,మామిడి జనార్ధన్, సోషల్ మీడియా కన్వీనర్గా మలిశెట్టి నాగార్జున, సంఘం యూత్ అధ్యక్షులుగా మద్దికుంట్ల శ్రీకాంత్, పెండెం శేఖర్లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రవి మాట్లాడుతూ.. సంఘం సమస్యలను అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తన ఎంపికకు సహకరించిన గాయత్రి గ్రూప్స్ అధినేతలు వద్దిరాజు కిషన్, ఎంపీ రవిచంద్ర,సోదరులకు,జిల్లా,మండల అధ్యక్షులతో పాటు నాయకులు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్థానాధిశుల చారిత్రక శిల్ప సంపదను, కట్టడాలను పరిరక్షించాలి

**- ప్లీజ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ ఏమని నాగిరెడ్డి**

పెబ్బేరు జనవరి18( తెలంగాణ పత్రిక) పెబ్బేరు మండల పరిధి సూగూరు గ్రామంలో దాదాపు 400 సంవత్సరాల క్రితం సూగూరు సంస్థానాదీశు లు నిర్మించిన వైష్ణవాలయాన్ని భద్రపరచాలని పరిరక్షించాలని, పురావస్తు పరిశోధకుడు ప్లీజ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏమని శివనాగిరెడ్డి అన్నారు. శనివారంరోజు అయన జిల్లాలోని పురాతన శిల్ప సంపదను గుర్తించి వాటి చారిత్రక ప్రాధాన్యతను గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆయన సుగూరు ఆలయాన్ని సందర్శించారు. గర్భాలయం, అర్ధ మండపంవరకూ, అధిష్టానం,పాదవర్గం ,ప్రస్తరం వరకూ ఉన్న ఈ ఆలయ గోడలపై అపురూప శిల్పాలు ఉన్నాయని కప్పు పైన శిథిలమైన శిఖరాన్ని బాగు చేస్తే ఆలయానికి పూనర్వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని గ్రామస్తులకు నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం దిగుడు బావిని, కోట ద్వారాన్ని వీరభద్ర ఆలయం దగ్గర రోడ్డుపై న నిర్లక్ష్యంగా పడి ఉన్న చాళుక్యుల కాలపు మూడు నందులు, మూడు గణేష్ విగ్రహాలు, సప్తమాతృకలు శైవాచార్యులు, వీరభద్రుడు, భద్రకాళి శిల్పాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్, సితార వెంకటేశ్వర్లు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు డాక్టర్ బై రోజు శ్యాంసుందర్ తోపాటు గ్రామస్తులు నరసిహ్మ నాయుడు రామలక్ష్మయ్య నరేష్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## విహెచ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కుకునూరుపల్లి, జనవరి 18,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావును శనివారం కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి కమాన్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారువారితో హనుమంతరావు ముచ్చటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయాలని హనుమంతరావు సూచించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమంతరావును కలిసిన వారిలో శ్రీనివాసరెడ్డితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్రావు, బొమ్మల యాదగిరి, ప్ర సాద్ గౌడ్, షాబుద్దీన్, సత్యనారాయణ గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కోరుట్ల నుండి లింగంపేట వయా సనుగుల మీదుగా బస్సు నడపాలి



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 18.చందుర్తి మండలం సనుగుల గ్రామం నుంచి ఉదయం 9 గంటలకు వేములవాడ వెళ్లే బస్సు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది . ఉదయం సమయంలో కోరుట్ల నుండి వేములవాడ వచ్చే బస్సును లింగంపేట వయా సనుగుల మీదుగా వేములవాడ కు బస్సును నడపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సనుగుల గ్రామాస్తులు మాట్లాడుతూ, సనుగుల నుండి వేములవాడ బస్సు నిత్యం ఉదయం పూట చాలా రద్దీగా ఉంటుంది. ఈ సమస్య పై వేములవాడ డిపో మేనేజర్, మరియు కోరుట్ల డిపో మేనేజర్ లు ఆలోచించాలని కోరుతున్నామని తెలిపారు.

## “శాతరాజు పల్లి చంద్రశేఖర్ కు బెస్ట్ ఫోటోగ్రఫీ అవార్డు”



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 18):-ఈరోజు తెలంగాణ రాష్ట్ర నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత ఫోటో గ్రాఫర్ అయినా మన శాతరాజు పల్లి చంద్రశేఖర్ ప్రజాప్రతి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ ఫోటో వర్క్ షాప్ లో ప్రథమ బహుమతి సాధించినందుకు గాను “శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్” ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శాలివాహన ట్రస్ట్ ఖమ్మం జిల్లా వారు ఘనంగా సన్మానించడం జరిగింది. తను ఎంచుకున్న ఫోటోగ్రఫీ వృత్తిలో నైపుణ్యతను కనబరిచి అందరి చేత మనలను పొందుతున్న చంద్రశేఖర్ ప్రజాపతిని పలువురు అభినందించడం జరిగింది. శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ , శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తెగుళ్ల వెంకటరమణ, ఉపాధ్యక్షులు కంపాటి రమేష్, దేర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దారిపల్లి కిరణ్, ప్రచార కార్యదర్శి కొలిచలం చిరంజీవి, సమన్వయకర్త కొత్తపల్లి సర్వయ్య, యూత్ అధ్యక్షుడు రాచర్ల రాజు ప్రజాపతి తో పాల్గొని ఘనంగా సన్మానించి సత్కరించి, వారికి అభినందనలు తెలియజేశారు.

## రైతు భీమాచెక్కు పంపిణి ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరు జనవరి 18 (తెలంగాణ పత్రిక): పెబ్బేరు మండల పరిధిలో బున్యాధిపూర్ గ్రామానికి చెందిన శ్యామ్ సుందర్ వాళ్ళ అమ్మ సువర్త చనిపోవడం జరిగింది. అందుకు గాను వాళ్ళ కొడుకు కు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా కింద వారి కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కును శనివారం రోజు ఎమ్మెల్యే మెఘా రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, శ్రీహరి, బీరం రాజశేఖర్ రెడ్డి,రాజా గౌడ్,శ్యాం సుందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం

### గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక): మైనర్లు వాహనాలను నడపడం అత్యంత ప్రమాదకరమని, మైనర్ డ్రైవింగ్ ను వెంటనే మాన్పించేందుకు వారి తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణం పిడిచేడ్ రోడ్ లో యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులను వేధింపులకు

# గురి చేస్తున్న మెడికల్ కళాశాలు....

## మెడికల్ కళాశాలలపై విచారణ కమిటీని ఏర్పాటు చేయాలి

**- సురభి మెడికల్ కళాశాల యజమాన్యం పై కేసులు నమోదు చేయాలి-విద్యార్థులకు తక్షణమే హాల్ టికెట్లు ఇవ్వాలి-యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ**

నంగునూరు/ సిద్దిపేట, జనవరి 18 (తెలంగాణ పత్రిక):ఫీజుల కోసం వేధింపుల గురి చేస్తున్న మెడికల్ కళాశాలపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి తక్షణమే విచారణ చేయాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలలు ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని యజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. నిన్న జరిగిన ఎంబిబిఎస్ మూడో సంవత్సరం సెమిస్టర్ పరీక్షలకు సురభి యజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకపోవడం సరైనది కాదని అన్నారు. అలాగే ఇతర మెడికల్ కళాశాల యాజమాన్యం ఫిబ్రవరిలో జరిగబోయే పరీక్షల కోసం విద్యార్థులను ఇప్పటినుండి ఫీజు కట్టాలని ఇబ్బందుల గురిచేయడం జరుగుతుందని, అలాగే ఇష్టానుసారంగా ల్యాబ్ పేరుతో, స్పెషల్ ఫీజు పేరుతో, రికార్డుల పేరుతో అడ్డు అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఇతర విషయాలపై మంత్రికి వివరించామన్నారు. వారు స్పందిస్తూ



తక్షణమే కళాశాలలపై విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పందించి యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, సిద్దిపేట జిల్లా నాయకులు మధు ,సతీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు మణికంఠ, కోటేష్, హైదరాబాద్ జిల్లా నాయకులు తిరుపతి, రవి లతోపాటు తదితర నాయకులు ఉన్నారు.

### వసంత పంచమి వేడుకలకు

# రావాలని మంత్రికి ఆహ్వానం పత్రిక అందజేత

## వసంత పంచమి వేడుకలకు హాజరుకానున్నట్లు వెల్లడించిన మంత్రి కొండా సురేఖ

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 18:- ప్రతి సంవత్సరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం వైభవంగా నిర్వహించే వసంతపంచమి వేడుకలు దేవస్థాన వైదిక కమిటీ సూచనల మేరకు ఫిబ్రవరి నెల 01-02-2025 శనివారం నుండి 03-02-2025 సోమవారం వరకు నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవ ఆహ్వాన పత్రికలు మరియు గోడ ప్రతులను శనివారం దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి కొండా సురేఖాను వసంత పంచమి ఉత్సవాలకి రావాలని ఆలయ వైధిక సిబ్బంది మంత్రికి ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం మంత్రి మరియు ఆలయ అధికారులు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకి పాత్రులు అవుతారని మరియు ఉత్సవాలను సైతం జయప్రదం చేయవలసిందిగా మంత్రి కోరారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గారు ఎన్. నవీన్ కుమార్ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్ సుదర్శన్, దేవస్థాన వైదిక బృందం వేదపండితులు శ్రీ నవీన్ శర్మ సంజయ్ ఆచార్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జిహెచ్ఎంసి కార్మికుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 ( తెలంగాణ పత్రిక) సౌత్ స్వరూప్ నగర్ లో నివాసముండే ఆలస్య రమేష్ తండ్రి ఆలస్యం సిద్ధరా ములు ఉప్పల్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు, గత పది సంవత్సరముల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు, భార్య మడిపెల్లి మహేశ్వరి, భర్త ఆలస్యం. రమేష్, ఫిర్యాదు చేసిన విధంగా ఉప్పల్ పోలీసుల వివరాల ప్రకారంకేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, ఫిర్యాదుదారుని భర్త మడిపెల్లి రమేష్ పురుగుల మందు తాగి చనిపోయాడని ఆమె భర్త ఇంటి నుండి కింగ్ కోటి ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్ళాడు, తరువాత సుమారు మధ్యాహ్నం 3:00 గంటలకు అతను ఇంటికి తిరిగి వచ్చాడుఅతను ఎవరికీ తెలియజేయకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు . ఫిర్యాదుదారునికి తన భర్త సౌత్ స్వరూప్ నగర్‌లోని



నా లా పక్కన పడుకున్నాడని ఇరుగు పొరుగు వారి నుండి సమాచారం అందింది, వెంటనే ఆమె అక్కడికి చేరుకుని తన భర్త చని పోయాడని , అతని పక్కన పురుగుల మందు బాటిల్ ఉందని గుర్తించింది. అయితే ఆమె భర్త గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని నిస్పృహకు లోనవండి. పురుగుల మందు తాగి చనిపోయి ఉండవచ్చు. తన భర్త మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు తెలిపారు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి ఆశ్రమానికి తరలింపు

## -చొరవచూపిన అధికారులు, జర్నలిస్ట్..

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 18:సూర్యాపేట జిల్లా : గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి సూర్యాపేట పట్టణంలోని శాంతి నగర్ రిలయన్స్ (జియో) బంక్ పక్కన ఉన్న చెట్లను నివాసంగా ఏర్పాటు చేసుకొని ఉంటున్నాడు. సూర్యాపేట సివిల్ సప్లై డీటి నాగలక్ష్మి చొరవతో, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శిగ సురేష్ గౌడ్, చివ్వెంల ఎస్.ఐ మహేష్ సహకారంతో శనివారం ఉదయం రోడ్డువెంట దీనస్థితిలో ఉన్న ఆ వ్యక్తికి జుట్టు కత్తిరించి, స్థానం చేయించి, కొత్త బట్టలు తొడిగించి అతన్ని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమానికి పంపించారు. గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి (వరిబీజంతో బాధపడుతున్న) ఎటు కదల్లేని పరిస్థితిలో ఉండి చెట్టు కింద నివసిస్తూ ఉన్నాడు. సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్లే వాహనదారులు అతని పరిస్థితి చూసి ఆహారం అందించేవారు. అతన్ని ఆశ్రమానికి తీసుకెళ్లడానికి సహకారం అందించిన చివ్వెంల పి.ఎస్ హెడ్



కానిస్టేబుల్ కె. సుధీర్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, దురాజ్ పల్లి ఆటోయూనియన్ సభ్యులు అధ్యక్షుడు షేక్.నాగుల్ పాష, తన్నీరు వెంకట్, నల్లబోతుల బాలరాజు, షేక్.షబ్బీర్, షేక్ ఫిరోజ్, ఎస్ కె .నజీర్, వినోద్ లను పలువురు అభినందించారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్ జనవరి 18 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఈజీఎస్ ద్వారా మూడు కోట్ల నిధులు రాగా ఆయా గ్రామాల్లో పనులను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారం భించారు. ముస్తాబాద్, బదనకల్, చికోడ్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని స్టార్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. బదనకల్ రూ.44 లక్షల వ్యయంతో సీసీ రోడ్ అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్రెడ్డి మాజీ జడ్పీటీసీ యాదగిరి గౌడ్ ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి



జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి. గ్రామ శాఖఅధ్యక్షులు కొప్పు రమేష్. తుపాకుల శ్రీనివాస్ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిటీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేలతో 40 లక్షల బీమా ! ఎస్బిఐ లో ఈ నెల 20న ప్రత్యేక బీమా మేళ




కేసముద్రం ప్రతినిధి, జనవరి 18( తెలంగాణ పత్రిక)కేవలం 2 వేల రూపాయలతో ఏడాది కాలం 40 లక్షల రూపాయల బీమా కవరేజీ, ప్రమాద బీమా పథకం ఎస్బిఐ ద్వారా అందజేస్తున్నట్లు కేసముద్రం ఎస్బిఐ మేనేజర్ సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు.ఖాతాదారుల సౌలభ్యం కోసం ఈనెల 20న సోమవారం కేసముద్రం ఎస్బిఐ శాఖలో ప్రత్యేక బీమా మేళ నిర్వహిస్తున్నట్లు మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. 18-65 ఏళ్ల వయసు గల బ్యాంకు ఖాతాదారులు ఏడాదికి రెండు వేల రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఏదైనా ప్రమాద వశాత్తూ మరణం సంభవించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు నామినిగా ఉన్న వ్యక్తికి 40 లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు.ముఖ్యంగా రవాణా రంగంలో ఉన్న డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులు,ఇతర వ్యవస్థల్లో పనిచేసే వారికి ఈ బీమా పాలసీ ఎంతో ఉపయోగపడుతుందని మేనేజర్ తెలిపారు.

## ఇనుగుర్తి మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులుగా నరేందర్

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 18: మండల కేంద్రం ఇనుగుర్తి మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని శనివారం వద్దిరాజు కిషన్-సోదరుల రైస్ మిల్ లో మామిడి శోభన్ అధ్యక్షతన,గాయత్రి అధినేతలు వద్దిరాజు కిషన్,దేవేందర్,సంఘం జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్ తదితరుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కొణతం నరేందర్, ఉపాధ్యక్షులుగా పింగిలి వీరన్న,కొంత వెంకన్న, ప్ర.కార్యదర్శిగా ఆవుల వెంకన్న,స.కా.గా శ్రీరామచందర్,కందాల రంగన్న,కోశాధికారి కావటి రవి,గౌ.స.లు జడల నాగేశ్వరరావు,కావటి నరసయ్య,అల్లపు రాములు,కుల్ల రాజయ్య సోషల్ మీడియా కన్వీనర్ సుంకరి శివ,యూత్ అధ్యక్షులు బండి ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మండల నేతలు తుంపిల్ల శ్రీనివాస్ గారు,చందా గోపి,కమటం శ్రీనివాస్,రావుల మురళి, రాయలి ఉపేందర్,గుండ్ల సునిల్,శరత్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (తెలంగాణ పత్రిక) మల్లాపూ ర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టిఎస్ఐఐ సి కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం అక్కడికి వస్తానని తెలియజేయడం జరిగిం ది.మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి. ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ వెల్లడి




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జ నవరి 18:తుంగతుర్తి మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ద్విచక్ర వాహనాదారులతో ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలోని ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ ను ధరించాలని మరియు ప్రతి ద్విచక్రదారుడు లైసెన్సును, వెహికల్ రిజిస్ట్రేషన్ పేపర్స్ కలిగి ఉండాలని లేనియెడల ఫైన్ లు కట్టవలసి వస్తుందని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో స్థానిక పోలీసు రవి మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పై విచారణ జరిపిన డిప్యూటీ సీఈఓ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 18:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో పై డిప్యూటీ సీఈఓ విచారణ జరిపారు ఫిర్యాదు ధారైన మండల చంద్రమౌళి మాట్లాడుతూ ఎంపీడీవో ముందు పిఓ పిఆర్డి పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ కార్మికులు ట్రాక్టరు డ్రైవర్లు టాటా ఏసి డ్రైవర్లతో స్టేట్మెంట్ రికార్డు చేసుకుని ఎంపీడీవో తో స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది ఫిర్యాదు చేసిన నాతో అన్ని విషయాల పైన సమగ్రంగా విచారణ జరిపారు తప్పులు జరిగినటువంటి అంశాల పైన చర్యలు తీసుకోని రికవరీ చేయాలని ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజల ప్రభుత్వ పథకాలని అన్నింటిని ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ మండల అధికారులు విధులను నిర్వహిస్తు సమయపాలన తప్పకుండా పాటించాలని ప్రజా సమస్యలను వింటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా మండల అధికారులు అందరూ ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత మంగళ చంద్రమౌళి విచారణ అధికారులకు తెలియజేశారు

## 75ఏండ్ల భారత రాజ్యాంగం గమ్యం- గమనం- పై సెమినార్ హాజరుకానున్న ప్రముఖులు



సూర్యాపేట జనవరి 19 (తెలంగాణ పత్రిక ):నేడు సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో 75 ఏళ్ల భారత రాజ్యాంగం గమ్యం గమనం అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్టు సూర్యాపేట పౌర, ప్రజాస్వామ్య వేదిక ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్లు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాజ్యాంగ కోవిదులు మాడభూషి శ్రీధర్, శాసనమండలి సభ్యులు తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సెంటర్ ఫర్ గర్ల్స్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్ట్ కే రామచంద్ర మూర్తి ,తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తదితరులు ప్రసంగిస్తారని వారు తెలిపారు ఈ సెమినార్కు విద్యావంతులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. సూర్యపేట పౌర, ప్రజాస్వామ్య వేదిక నిర్వహణ కమిటీ త%శీ%డు నాగరాజు గౌడ్,ఎన్ కిరణ్ కుమార్ ముదిరాజ్,కుంచం చంద్రకాంత్,వీరేష్ నాయక్ లు తెలిపారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి18.నేడు మానుకోటలో జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులనువిస్మరించకుండా తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన కోరారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి:జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం జనవరి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. వైద్య సిబ్బందిని ఆదేశించారు.శనివారం సాయంత్రం ఏటూరు నాగారం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని , లేబర్ రూములను, రోగుల ట్రీట్మెంట్ వార్డులను, గైనిక్ వార్డులను మరియు ఓ. పి రిజిస్టర్లు పరిశీలించినారు. రోగుల వార్డును పర్యవేక్షించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి, రోగుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ సురేష్ సూచించారు.

## ఎం.కె.ఎస్ ఇనుగుర్తి ప్ర.కార్యదర్శి'ఆవుల'

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 18: మండల కేంద్రం ఇనుగుర్తి మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వద్దిరాజు రైస్ మిల్లు లో శనివారం మామిడి శోభన్ అధ్యక్షతన జరిగిన కుల సమావేశంలో తనను ఈ మేరకు ఎంపిక చేసినట్లు చెప్పారు. కులస్తుల సహకారంతో సంఘం సమస్యలు పరిష్కరిస్తామన్నారు.తన ఎంపికకు సహకరించిన గాయత్రి గ్రూప్స్ వద్దిరాజు కిషన్,ఎంపీ రవిచంద్ర- సోదరులు జిల్లా,మండల,గ్రామ నాయకులకు, కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తలసేమియా చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17.కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన ఓంకార్ 10 సంవత్సరాల బాలుడు తల సేమియాలతో బాధపడుతూ వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జగద్గిరిగుట్ట అధ్యక్షులు కాపర్తి నాగరాజు సాహరంతో తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో పటోళ్ల రాజేందర్ రెడ్డి ఓ పాజిటివ్ రక్తాన్ని ఈరోజు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన పటోళ్ల రాజేందర్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి తెలియజేయలని అన్నారు.



## ఆదివాసుల మనుగడ ను రక్షించుటకై ఉద్యమిద్దాం! ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 18: ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 20 న. ఏటూరు నాగారం ఐటిడి ఏ నందు ఆదివాసి సమస్యలను పరిష్కరించుటకై ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ఉపా ధ్యక్షులు ఉయిక శంకర్,ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ , ఏటూరు నాగారం డివిజన్ అధ్యక్షులు టింగ భుచ్చయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదో ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలు 1/70 చట్టం అటువై హక్కుల చట్టం ఫేస్ చట్టాలు వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు,పాలకులకు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీలో గిరిజనేతరులకు అన్ని విధాలుగా హక్కులు కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు పోడు సాగు వ్యవసాయం చేసుకుంటు ఉంటే ఫారెస్ట్ అధికారులు ఆది వాసుల పై దౌర్జన్యంగా అక్రమ కేసులు బనాయిస్తూ ఆదివాసులను వేధిస్తున్నా రని ధ్వజమెత్తారు. రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికా రులు ముడుపులు తీసుకుంటూ ఏజెన్సీ ప్రాంతాలు చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన ఇతరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు ఉన్న అభివృద్ధి ఫలాలు అందని ద్రాక్ష అని వాపోయారు. అందుకే మన ఐటీడీఏ ఏటూరు నాగారం నందు మన హక్కులు, మన చట్టాలు, మన ఉద్యోగం, మన ఉపాధి, మన భూమి, మన రిజర్వేషన్, మనగడలను రక్షించుటకై 20 జనవరి 2025న ఏటూరు నాగారం ఐటీడీఏ నందు ర్యాలీ, మహాధర్నను జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు తుర్స కృష్ణ బాబు, లోడిగ నరసింహరావు, తాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణను హాత మారుస్తామంటున్నారు

### -మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోండి- ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ

-యాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు :యాచారం జనవరి 18 (తెలంగాణ పత్రిక):-ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు పాటుపడుతూ నేడు లక్ష్యసాధన దిశగా సాగుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధినేత మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాచారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మూలి మహేష్ డిమాండ్ చేశారు.యాచారం మండలం పోలీస్ స్టేషన్లో పసుల రామ్మూర్తి పై ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు.పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉయ్యాల మధుకి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మూలి మహేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ బహిరంగ ప్రకటన చేసిన వ్యవహారం పత్రికల్లో కూడా ప్రచురింపబడిందని దీనిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్య తీసుకుని మందకృష్ణ మాదిగ



ప్రాణాలు కాపాడాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతుల సాయిలు,బోడ అబ్బయ్య,తొట్ల యాదయ్య,యాచారం అధ్యక్షుడు మస్కు మహేందర్,చింతపట్ల అధ్యక్షుడు సతీష్,తబలం అధ్యక్షుడు మస్కు మహేష్,మస్కు బలవంతు,కోంద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన అరుంధతి నగర్ జవహర్ నగర్ బాలాజీ నగర్ వాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 18 (తెలంగాణ పత్రిక) :అరుంధతి నగర్ కాలనీలో ఇళ్లకు కూలగొట్టి, మార్కింగ్ పెట్టారని బాధితులు శనివారం ఉదయం షామీర్ పేట్ నివాసానికి వచ్చి చెప్పిన వెంటనే కాలనీకి వెళ్ళి పరిశీలించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకుని, కన్నవారిని వదిలిపెట్టి బతుకు తెరువు కోసం వచ్చి నివసించే ప్రాంతం జవహార్ నగర్, బాలాజీ నగర్. నిత్యం కూలిచేసి బతుకుతూ 5వేలకో, పదివేలు జమచేసుకుని జీవో నెంబర్ 58, 59 కింద భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. హుడా అధికారులు వచ్చి మా బౌండరీలో వచ్చాయని బెదిరిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు హద్దే లేకుండా పోయింది. ఈ ప్రాంతం కీసర, కాప్రా మండలాల కిందకు వస్తుంది. పాత ఇల్లు కూల్చి కొత్తది కట్టుకుందామన్న, ఖాళీ జాగాలో ఇల్లు కట్టుకోవాలన్న 50 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇక్కడున్న బ్రోకర్లకు ఇస్తే తప్ప కట్టుకొనివ్వడం లేదు, ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే వారి ఇల్లు కూలగొట్టే పద్ధతి ఉంది. హుడా వాళ్ళు వచ్చి ఈ ప్రాంతం మాదే అని మార్కింగ్ చేసి వెళ్తున్నారు, రెవెన్యూ వారు సోమవారం వచ్చి ఒక 100 ఇళ్లయిన కూలగోడతమని బెదిరిస్తున్నారంట. వాళ్ళు మూరు?లు, దుర్మార్గులు, పేదల రక్తం తాగుతున్నారు. ప్రభుత్వం ఏం చేస్తుంది, ఎందుకు ఉంది. కలెక్టర్ తో వంద సార్లు మాట్లాడాను. ఈ బాలాజీ నగర్ నేను పుట్టక ముందు నుంచి ఉంది. ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించమని చెప్పడం జరిగింది. అయినవారు నిమ్మకు నీరెత్తనట్టుగా, ప్రజలు బతుకులు మనకు పట్టనట్టుగా ఉన్నారు. ఈ విషయం గురించి రెవెన్యూ మంత్రి తో కూడా చర్చించే ప్రయత్నం చేస్తా. ప్రభుత్వం పిచ్చి పని చేస్తే, పేదల జోలికి వచ్చి ఇల్లు కూలగోడితే బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను. సోమవారం వచ్చి ఇల్లు కూలగొడతా అంటే మీ సంగతేందో చెప్పటానికి నేను ఇక్కడే ఉంటా.

## తుంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున నిర్వహించిన నవోదయ పరీక్ష

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి 18: (18.01.2025) తుంగతుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించనైనది ఈ పరీక్షకు విద్యార్థుల హాజరుఉన్నది ఇంగ్లీష్ మీడియం - అప్లై చేసుకున్న వారు -182 పరీక్షకు హాజరైన వారు- 140 పరీక్ష రాయనివారు - 42 తెలుగు మీడియం - అప్లై చేసుకున్న వారు - 24 పరీక్షకు హాజరైన వారు- 13 పరీక్ష రాయనివారు - 11ఈ పరీక్షను నవోదయ విద్యాలయ చలకుర్తి ప్రధానాచార్యులు శ్రీ ఆర్ నాగభూషణం మరియు తుంగతుర్తి మండల విద్యాధికారి శ్రీ బోయిని లింగయ్య సంద ర్శించారు ఈ పరీక్షకు చీఫ్ సూపర్డెంట్ గా శ్రీ ఏ ప్రవీణ్ కుమార్ మరియు సిఎల్ వో గా శ్రీ విష్ణు వ్యవహరించారు . మండల విద్యాధికా రి తుంగతుర్తి




## అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి....

### బిఆర్ఎస్వి యువ నాయకులు బన్నీ, చింటూ....

నంగునూరు, జనవరి 18 (తెలంగాణ పత్రిక):అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామ బిఆర్ఎస్వి యువ నాయకులు బన్నీ, చింటూ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గట్లమల్యాల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం విడుదల చేసిన కొత్త రేషన్ కార్డు లిస్టులో చాలామంది అర్హులైనప్పటికీ వారి పేర్లు లిస్టులో రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రజలకు అందించే పథకాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి లబ్ధిదారులకి పథకాలు అందాయని, మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని ప్రజల్లో విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల్లో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ లా ఎగనామం



పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశానుసారం జరగబోయే ప్రతి గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలన్ని ఎండగడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు బుద్ధి వెంకటేష్, తిప్పిన వెంకటేష్, రంగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభం:బిఏజిఎం కె ఎస్ మాధవి

తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 18) వైరా పట్టణం లో మధిర రోడ్డులో శనివారం కెనరా బ్యాంక్ బ్రాంచి ని ప్రారంభించారు. బ్యాంక్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ కె ఎస్ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది తో పూజలు నిర్వహించిన అనంతరం ఖాతాదారుల సమావేశం లో మాధవి మాట్లాడారు. వైరా ప్రాంతం పూర్తిగా వ్యవసాయాధారిత మై ఉన్నందున రైతుల కు ప్రత్యేక సేవలు అందిస్తామని అన్నారు. గృహ నిర్మాణాలకు ,వాహన కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. బంగారు నగల పై రుణాలు ఇస్తామన్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల పై తమ పరిధిలో రెండు లక్షల వరకు, ఆ పరిధి దాటితే మార్టేజ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. బాలల సేవింగ్స్, విద్యా రుణాలు ఇవ్వనున్నట్లు మాధవి వివరించారు. ఖాతాదారుల అవసరాల మేరకు త్వరలో లాకర్ సౌకర్యం కల్పి స్తామని వివరించారు.హాజరైన భవన యజమానులు నలజాల సత్యనారాయణ ఉదయశ్రీ లను, ఖాతాదారులను బ్యాంక్ సిబ్బంది శాలువాలు పూల గుచ్చాలతో సత్కరించారు.బ్రాంచ్ మేనేజర్ టి చక్రధర్, డి ఎం మైలారప్ప డి ఎం అలోక్ మిశ్రా ,సిబ్బంది పాల్గొన్నారు

## అందుగులపేట గ్రామం లో రైతు భరోసా సర్వే



చెన్నూర్/జనవరి 18(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన రైతులకు రైతు భరోసా అమలు చేయాలని వ్యవసాయ శాఖ చెన్నూర్ ఏడిఏ బానోత్ ప్రసాద్ అన్నారు. మండలంలోని అందుగులపేటలో శనివారం రైతు భరోసా సర్వేలో రైతుల వివరాలు నమోదు చేసి మాట్లాడారు. గ్రామంలో సాగుకు యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా సర్వేలో రైతుల భూములను పరిశీలించి సాగుకు యోగ్యంగా ఉన్నవి లేనివి నిర్ధారించడం జరుగు తుందన్నారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహించి రైతు భరోసాకు అర్హులైన రైతుల జాబితా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల వ్యవసాయాధికారి జ్యోతిర్మయి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, ఎమ్మార్ఐ గణపతి, గ్రామ కార్యదర్శి వీరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్, రైతులు హనుమంత రెడ్డి, ముత్యం రాజేష్, బండారి కృష్ణ, రేగుంట రాజయ్య, లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

రాజేంద్రనగర్ప్రతినిధి , జనవరి 18, తెలంగాణ పత్రిక..రోడ్డు దాటుతున్న మహిళను బైక్ ఢీ కొట్టడం తో ఆసుపత్రి తో చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సత్య కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన శాంతి (35) భర్త శీను, వృత్తి లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ప్రతిరోజు మాదిరిగా ఉదయం కాటేదాన్ లో పని కోసం వెళ్ళింది. పని లేకపోవడంతో ఇంటికి తిరిగి వస్తు బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారి పై రోడ్డు దాటుతున్న క్రమంలో దుర్గా నగర్ నుండి ఆరం ఘర్ వైపు వెళ్తున్న బైకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతోఅక్కడికక్కడే పడిపోయింది. బైక్ తో ఢీ కొట్టిన యువ కుడు ఆ మహిళ ను వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 13 వ వార్డులో కల్వర్టు పనుల ప్రారంభం



నర్సంపేట జనవరి 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం లోని 13 వ వార్డులో కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కల్వర్టు పనులు, నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారం తో ఈ రోజు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంబటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామోజు మురళి, అంబటి సత్యనారాయణ రాజు, ఎం డీ ఖలీల్, లక్కర్సు రమేష్, డిష్ బాబా, పాక చక్రపాణి, కొల్లూరి రాజు, కోమండ్ల గణేష్, పైండ్ల శ్రీనివాస్, కొండోజు కార్తీక్, కొండోజు చరణ్, వజినపల్లి శారద, పాక ప్రవీణ్, ప్రేమ్, అన్వర్, సాబీర్ అలి, రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రీడాకారులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన దొంతి అవియుక్త్ రెడ్డి

నర్సంపేట జనవరి 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామానికి చెందిన మొగిలి పవన్ మరియు గడ్డం వెంకటేష్ 38వ నేషనల్ గేమ్స్ ఉత్తరఖాండ్ నెట్ బాల్ కు సెలక్ట్ కావడం జరిగింది , విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసన సభ్యులు పేద ప్రజల పెన్నిధి దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తు ఆర్థిక సహాయంగా 20000 రూపాయలు ఇవ్వడం జరిగింది పవన్, వెంకటేష్ దొంతి అవియుక్త్ రెడ్డి కి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

## - సాకులు చూపి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సరికాదు
## - గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీక రించిన అప్లికేషన్లలో కేవలం 30 శాతం మందిని మాత్రమే లబ్దిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల, ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం చేతలు గడప దాటని తీరుగానే ఉన్నాయన్నారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్ కార్డులు ఇ స్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినప్పటికీ లక్షలాది మంది అప్లయ్ చేసుకోగా గ్రామ సభల్లో ప్రదర్శించాలని అప్లయ్ చేసిన దరఖాస్తు దారుల్లో 30-40 శాతం మందిని కూడా లబ్ధిదారులుగా గుర్తించలేదని అన్నారు. గ్రామ సభల్లో అర్హులను గుర్తిస్తామని చెప్పిన ప్రభుత్వం కొంతమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి గ్రామాలకు పంపడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏ ప్రాతిపాధికన రేషన్ కార్డుల లబ్దిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికా దన్నారు. ప్రభుత్వం కేవలం కొద్దిమందికే సంక్షేమ పథకాలను అందించి పథకాలు అందరికీ ఇచ్చేశాం అనే పద్దతిలో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం, జీరో కరెంట్ బిల్లుల విషయంలో, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ విషయంలో, ఇందిరమ్మ భరోసాలో ఉపాధి కూలీల విషయంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ విషయంలో సగం మందికి కూడా మాఫీ చేయకుండానే మాఫీ జరిగిపోయిందని చెప్పడం, అర గ్యారంటీని ఆమలు చేసి ఆరు గ్యా రంటీలు అమలు చేశామని అబద్దాలు ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయిందాన్నారు. గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి మిగితా లబ్దిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్దిదారులు అందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా, సాకులు చూపకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## - ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి. - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



దుబ్బాక ప్రతినిధి, జనవరి18(తెలంగాణ పత్రిక):విద్యార్థినిలు చదువుల్లో రాణించి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచి ఉన్నతమైన స్థానాలను పొందాలని విద్యార్థినిలకు మంత్రి కొండ సురేఖ సూచించారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ని ఆదర్శ పాఠశాల వద్ద నిర్మించిన బాలికల హాస్టల్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించి, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో ఒక కోటి 54 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మోడల్ స్కూల్ హాస్టల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరమ్మ డబ్బులు బెడ్ రూమ్ నిర్మల భూమి పూజ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు ఫ్లెక్సీ పై లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడం ఏంటని అధికారులపై మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్ ఎస్ఐలు వారిని వారించారు. అనంతరం రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కలగచేసుకొని అధికారిక కార్యక్రమాలు, ప్రజలకు అందించే పథకాలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో ఫ్లెక్సీ లపై ఎమ్మెల్యే పేరు లేకుండా మళ్లీ పునావృతం కావద్దని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండ సురేఖ అభివృద్ధి పనులను ముగించుకొని వెళ్తున్న క్రమంలో వాహనాన్ని నిలిపి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ గిరిజను, అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తాహాసిల్దార్ చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, టిఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రైమోద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్...- 5గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.



చిగురుమామిడి,జనవరి 18(తెలంగాణ పత్రిక):గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు నవాబుపేట,కొండాపూర్, సుందరగిరి,రామంచ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. నవాబుపేట గ్రామంలో 20లక్షల రూపాయలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణాలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీఓ మహేష్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. కొండాపూర్ గ్రామంలో 15లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. సుందరగిరి నుండి వయా బంజరపల్లి మీదుగా చిగురుమామిడికి ఎక్స్ రోడ్ వరకు 22లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 35 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు రెండు కోట్ల 95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 45 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి, చిగురుమామిడి బైపాస్ రోడ్డు నుండి లేకుండా వరకు కోటి 97లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామంచ గ్రామంలో 12 లక్షల రూపాయలతో చేపట్టి అంగన్వాడి భవనానికి మంత్రి శంకుస్థాపనలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ప్రజలకు సమస్యలుంటే తన దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏస్ ఆర్ నగర్ లోని ఫిల్మ్ స్టూడియోలో సినిమా నిర్మాతగా టైగర్ పురం సంతోష్ కుమార్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ తెలంగాణ పత్రిక : జనవరి 18:హైద్రాబాద్ లోని ఏస్ ఆర్ నగర్ లోని ఫిల్మ్ స్టూడియోలో శనివారం రోజున పీవీసీ ప్రొడక్షన్ బ్యానర్ లో టైగర్ పురం సంతోష్ కుమార్ నిర్మాత గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి అన్నవీణ రమేష్ సీనియర్ స్క్రీన్ ప్లే,దర్శకత్వం వహించిన ఈ చిత్ర యూనిట్ సభ్యులు త్వరలో నూతన నటి నటులతో సెలక్షన్ నియమించే ప్రక్రియలో భాగంగా ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాల్లోని గ్రామీణ ప్రాంతాలలో ఈ యొక్క చిత్రాన్ని మొదటగా ప్రారంభిస్తామని కొన్ని ప్రాంతాల్లో షూటింగ్ సన్నివేశాలు చిత్రీకరణ జరుగుతోందనీ అదే విధంగా ఫిబ్రవరి మొదటి వారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నటి నటుల సెలక్షన్ ఉంటుందని,మరల మిగతా జిల్లాలకు సంబంధించి ఫిబ్రవరి రెండో వారంలో మిగతా నటి నటుల సెలక్షన్ ఉంటుందని నిర్మాత టైగర్ పురం సంతోష్ కుమార్ తో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు దర్శకుడు రమేష్ మీడియాకు తెలిపారు. ఈ ముఖ్య సమావేశంలో కథ కొండ లతా,నూతన చిత్ర టీమ్ సభ్యులు బండమీది రవి ముదిరాజ్, మిర్యాల నాగరాజు గుప్త,అర్పిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచాలలో ఘనంగా స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు



మంచాల జనవరి 18 (తెలంగాణ పత్రిక): -స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని మంచాల మండల కేంద్రంలో మంచాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యార మహేందర్ ముదిరాజు అధ్యక్షతన తేదీ శనివారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఇబ్రహీం పట్నం మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి,మండల అధ్యక్షులు ఇన్చార్జి యార మహేందర్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు సినీ ప్రవేశం ముగిం చుకొని పేదల కోసం పాటుపడుతూ బడుగు బలహీన వర్గాల అ భ్యున్నతి కోసం పాటుపడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదరిక నిర్మూలన కోసం పట్టేలు పట్వారి వ్యవస్థను రూపుమాపి కులాలకు,మతాలకు అతీతంగా రిజర్వేషన్లు కల్పించి ప్రజలందరికీ రాజకీయ భిక్ష పెట్టినారు అన్నారు. ఆ రోజుల్లో పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అన్న నినాదంతో పేదల కడుపు నింపినారని ఆయన పేదలకు చేసిన సేవలను గుర్తిస్తూ ఆయనను కొనియాడారు. తదనంతరం వర్ధంతి సందర్భంగా ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగాల కృష్ణ,రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొంగర వెంకటరెడ్డి,మండల నాయకులు పగడాల ఆనంద్,మండల యువత పోలమని మల్లేష్ ముదిరాజ్,మంగళవారం శంకర్,శ్రీరామ్,హనుమంతు, జనగాపర్వతాలు,ఎండి అజీమ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల

# ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

## - శఖటాలు,స్టాల్స్ ఏర్పాటు- ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక18: 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏ ర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సంస్కృతికకార్యక్రమాలు నిర్వహించాలని,మున్సిపల్ శాఖ త్రాగునీరు,శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ జనార్ధన్ రేడ్డి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి

# నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి

### మరుపురాని మహమనిషి ఎన్టీఆర్-మోతె రాజిరెడ్డి



సిరిసిల్ల, జనవరి 18,(తెలంగాణ పత్రిక) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపి మరియు టి,ఎన్,ఎస్,ఎఫ్ నాయకులు మిద్దె ప్రకాష్(6)వసారి ,శ్యాగ ప్రశాంత్ (8) వసారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపి వేములవాడ నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు,టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది,నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీనవర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది,స్త్రీలకు సాధికారతనిచ్చిన గొప్ప మహనీయులు ఎన్టీఆర్ అని అన్నారు. సంక్షేమం,అభివృద్ధి, సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన మహనీయులు ఎన్టీఆర్. ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ ఆ యుగపురుషునికి వర్ధంతి సందర్భంగా నివాళులు మరొకసారి ఘననివాళులు అర్పిస్తూ శ్యాగ ప్రశాంత్,మిద్దె ప్రకాష్ లను అభినందిచారు..

# ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## - గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 18, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి గౌరారం గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటిం చాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమా దకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షమే



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17.కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఇప్పుడు పేదల పక్షమే ఉంటుందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)26 చెక్కులను దాదాపు ఒక కోటి 60 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో శనివారం దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో ఆసుపతలలో చేరి వైద్యం చేయించుకొని అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారు. సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు. జనవరి 26 తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం, రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా త్వరలో అందిస్తున్నాం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు , 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, మాజి వార్డ్ మెంబర్ అంజాత్, కారంగుల అశోక్ రెడ్డి, ఐరేని సందీప్, తేజపు ప్రసాద్, రాజా గౌడ్, లక్కపతిని గంగాధర్, శ్యామ్ గౌడ్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా తమ పనులను చేసుకునే విధంగా ఉండాలి

- అందరికీ పోష్ యాక్ట్-23 గురించి అవగాహన పరచాలి- అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్- పని ప్రదేశంలో వారికి భద్రత కల్పించడం- మహిళా చట్టాల పై అవగాహనకలిగి ఉండాలి-న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి





సూర్యాపేట జనవరి 18(తెలంగాణ పత్రిక ): జిల్లాలో పనిచేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురి అయిన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీవోలకు మహిళా ఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఉన్నచోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ప్రతి శాఖ అధికారి హెూటల్స్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ హాస్పిటల్స్ నన్ను కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీ లో ఫిర్యాదు చేసుకొనవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి నెల ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి లైంగిక చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల కిందికి వస్తుందని సెక్రటరీ శ్రీవాణి తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీ కి అందజేయాలని తెలిపారు వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటీ మెంబర్లు పరిష్కరించడం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఉండి (ప్రభుత ,ప్రైవేటు) అధికారి ద్వారా జరిగిన లైంగిక వేధింపులకు గురి అయిన ఎడల స్థానిక ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదు చేసే మహిళల యొక్క ప్రతి విషయాన్ని గోపయ్యగా ఉంచబడతాయని ఆమె తెలిపారు సంఘటన జరిగిన వెంటనే ఫిర్యాదు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఈ యొక్క సభ్యుల బాధ్యతలను వివరించడం జరిగింది వేధింపులకు గురి అయిన మహిళ మూడు నెలల కాలం లోపు ఫిర్యాదు చేసుకోవాలని ఆమె తెలిపారు జిల్లాలో ఉన్న ఎన్జీవోలు అందరూ జిల్లా మహిళా సమైక్యలు కూడా మహిళా చట్టాలపై మహిళలందరికీ అవగాహన పరచాలని ఆమె తెలిపారు మహిళలకు వికలాంగులకు పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని దానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు అమ్మాయిలు తెలియని వ్యక్తులతో అస్సలు మాట్లాడవద్దని సోషల్ మీడియా ఇది వాడు రావట్లే సోషల్ మీడియా ఇంస్టాగ్రాము లలో వచ్చే ఫేక్ సమాచారాలకు సమాధానం ఇవ్వవద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత ,అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు ,జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది ,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ సభ్యులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## ముఖ్య అతిధులుగా పాల్గొన్న పోచారం సురేందర్ రెడ్డి





కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 18.కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతోపాటు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేమని గుర్తు చేశారు. ఆయన ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువకులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు అనిల్ కుమార్ కులకర్ణి కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ కొల్లూర్ కిషోర్ బాబు రమేష్ శ్రీధర్ బర్ల మధు తేళ్ల రవికుమార్ఆనంద్ ఎన్టీఆర్ అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నీళ్లు చల్లి ప్రాణాలు కాపాడండి !





అన్నపురెడ్డిపల్లి జనవరి 18 . (తెలంగాణ పత్రిక)నియోజకవర్గంలోని కొందరు కాంట్రాక్టర్లు పనులు హుటా హుటిన ప్రారంభించి వధీలి వేయడమే కాకుండా కనీసం నీళ్లు చల్లి దుమ్ము రానీకుండా చేసే ప్రయత్నం కూడా కొనసాగించకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొంటుంది అంతేకాకుండా చివరికి మనిషి ప్రాణాలు కాపాడే 108 ప్రభుత్వ వాహనానికి సైతం అదే ఇబ్బందులు గురవుతున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి పట్టణం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి అబ్బుగూడెం సీతాయిగూడెం రహదారి నుండి వెళ్లే ప్రధాన రహదారి పై కాంట్రాక్టర్లు కనీసం నీళ్లు చల్లకపోవడంతో ప్రభుత్వ వాహనం108 కి అనేక ఇబ్బందులకు గురై అవకాశాలు ఉంటున్నాయని మనిషిని కాపాడబోయి సమయం కాస్త గడిసిపోవడంతో అనేకమంది ప్రాణాలను విడిచిపెట్టే సంఘటనలు ఉంటున్నాయని పట్టణం వాసులు కాంట్రాక్టు తీరుపై మండిపడుతున్నారు నిజానికి ఇటువంటి సందర్భంలో వాహనాన్ని నడిపే సంఘటనలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని దీనివల్ల నిర్దిష్టమైన సమయానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోలేక పోతున్నామని 108 సిబ్బంది సైతం తెలుపుతున్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం గాని ప్రజాప్రతినిధులుగాని స్పందించి తక్షణమే రోడ్డుపై నీళ్లు జల్లే ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నపరెడ్డిపల్లి పట్టణవాసులు కోరుకుంటున్నారు.

# ఆదివాసీ కోల్డ్ స్టోరేజ్ ని సందర్శించిన జిల్లా కలెక్టర్





ఏటూరునాగారం (మంగపేట) జనవరి 18 తెలంగాణ పత్రిక:ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ' వృత్తి ' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగపేట బస్ స్టేషన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణం త్వరితగతులు పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్ టి రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ చేరాలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.



కొత్తగూడెం ఆర్సి జనవరి 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో. అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను.కొత్వాల. పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ. అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం. వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని.కొత్వాల. అన్నారు.ఈ నెల 21 వ తేదీ.నుండి ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో.గ్రామా సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26వ తేదీనుండి గుర్తించిన.అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో.కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి. తమ వంతు సహకారం అందించాలని కొత్వాల. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో.తెలిపిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహాలు.మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని.కొత్వాల. కోరారు. తహసీల్దార్ జి. వివేక్, మండల అభివృద్ధి అధికారి కె.విజయభాస్కర్ రెడ్డి, ఏపీ ఎం ఎన్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సి సి జి పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కం దుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, పులి సత్యనా రాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 18(తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు.

రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరు లో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# వేల గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా చిప్పలపల్లి నిహారిక మాదిగ ఎన్నిక



తుంగతుర్తి నియోజకవర్గ :ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక: జనవరి18.వేల గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గం ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా చిప్పలపల్లి నిహారిక మాదిగను, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు చైతు ను బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గ వేల గొంతులు లక్ష డప్పులు కళామండలి అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కమిటీ వేసి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ సాధనకై సూర్యాపేట జిల్లా నుండి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల ఆక్సిడెంట్ లో మృతి చెందిన ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న కుటుంబానికి 5 వేలు , పేరాల జ్యోతి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు శైలేందర్ మాదిగ , తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు తడకమల్ల పరుశరాములు మాదిగ , నాగారం మండల అధ్యక్షులు వంగూరు నరేష్ మాదిగ , తిరుమలగిరి మండల అధ్యక్షులు కందుకూరు రవి మాదిగ , తుంగతుర్తి మండల అధ్యక్షులు గుడిపా టి కోటేష్ మాదిగ , జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు సంపత్ విష్ణు మాదిగ , నాగారం మండల ఉపాధ్యక్షులు గణపురం ప్రసాద్ మాదిగ ,కార్యదర్శి మామిడి శ్రావణ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపల్లి రాములు మాదిగ,సోమ నరసయ్య మాదిగ , పి మల్లయ్యమాదిగ , ఎం సోమయ్య మాదిగ , సిహెచ్ అంజయ్య మాదిగ , సిహెచ్ సోమయ్య మాదిగ , జి సైదులు మాదిగ , సిహెచ్ లక్ష్మయ్య మాదిగ , వెంపటి రమేష్ మాదిగ , ఎమ్.పరశురాములు మాదిగ , వంగూరు మహేందర్ మాదిగ , ఆకారపు కృష్ణ మాదిగ , సముద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోఅలసత్వం వహిస్తేఊరుకోం



చంద్రుగొండ మండలం, జనవరి 18:తెలంగాణ పత్రిక :నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ స్పష్టం చేశారు. శనివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సంబంధిత రికార్డులను సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ప్రభుత్వ సూచనలు, సలహాలు పాటించాలన్నా రు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సైతంగ్రామాల్లో అందుబాటులో ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు ఆయన వెంట డి ఐ ఓ బాలాజీ , సిహెచ్ఓ నాగభూషణం మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 1241 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన గోదావరి జలాలు

తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి18.తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు అత్యధికంగా 1241 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లుగా జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు గత రెండు రోజుల క్రితం 567 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా నిన్నటి రోజున శుక్రవారం 1241 క్యూసెక్కుల నీటిని 69 71 3 డిస్ట్రిబ్యూటర్లకు విడుదల చేశారు 70 డిబిఎం కు 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ మిగతా నీటిని 69 70 డిబిఎంలకు పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఈ తుంగతుర్తి నియోజకవర్గంలో ముమ్మరంగా నాట్లను వేయడం జరుగుతుందన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా చెరువులను నింపే విధంగా చర్యలు చేపడుతూ సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు తక్షణమే రైతులు కాలువల ద్వారా చెరువులను నింపే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు కానీ గత కొన్ని నెలల నుండి కొంతమంది రైతులు మెయిన్ కాలువల లో మోటార్లను పెట్టి వారి వ్యవసాయ భూములకు తరలించుకుని వెళ్తున్నారు. ఇంకా కొంతమంది రైతులు చెరువులలో కూడా మోటార్లను పెట్టి వారి వ్యవసాయ క్షేత్రాల్లోకి నీటిని తరలించుకుని వెళ్తున్నారు ఇలా చేయడంతో కింది దిగువన ఉన్న కాలువలకు నీరు వెళ్లకపోవడం చాలా కష్టతరంగా మారిందని రైతులు గగ్గోలు



పెడుతున్నారు. తక్షణమే జిల్లా అధికారులు కొంతమంది రైతులు దౌర్జన్యంగా మోటార్లను ఉపయోగిస్తూ వారి వ్యవసాయ క్షేత్రాల్లోనికి నీటిని తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పలు మండలాల రైతులు గగ్గోలు పెడుతున్నారు లేనియెడల. ఈ తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు నీటిపారుదల శాఖ ఆఫీసుల ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా నేటిపారుదల అధికారులు కాలువలపై అజమయిషిని ఏర్పాటు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పలు మండలాల రైతులు కోరుతున్నారు. అన్ని మండలాలకు కాలువల ద్వారానే నీటిని సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: టీఎన్‌జీఓస్ ఉద్యోగులు

ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు టీఎన్జీవో నేతలువిజ్ఞప్తి చేశారు. శనివారం సచివాలయంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ తదితరులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే కేబినెట్ సబ్? కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నేతలతో పూర్తిస్థాయిలో చర్చించి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలన్నింటిని కూడా ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒక్కొక్కటిగా మంజూరు చేస్తున్నామని, పెండింగ్ సమస్యలను ఫిబ్రవరి మొదటి వారంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరిస్తామని ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

## కృష్ణ మాదిగ పై అనుచిత వాక్యాలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

### సమాజం చిదరించు కుంటుందని మతి భ్రమించి మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామూర్తిని వెంటనే అరెస్ట్ చేయాలి



కొత్తగూడెం ఆర్సి జనవరి 18 (తెలంగాణ పత్రిక )యస్.సి.వర్గీకరణలో లక్ష డప్పులు,వెయ్యి గొంతుకుల వాట 12% అంటే,ఎం .ఆర్.పి.యస్. వక్రీకరించిందని అసహనం వ్యక్తంసమాజం ఒక వైపు,మీరు ఒక వైపు ఉండి,సమాజం దృష్టిలో దుష్టులుగా ఉండొద్దని మాల సోదరులకు సూచనవర్గీకరణలో మాదిగలకు 12% సాధనకు,ఫిబ్రవరి 2న,డా.పిడమర్తి. రవి నాయకత్వం లో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి యువ గర్జనను జయప్రదం చేయండి.మాదిగ జే.ఏ.సి.ఎవ్వరికి వ్యతిరేకం కాదని,మాకు మాదిగ వాట 12% ముఖ్యంలి.సమాజంలో ఎవ్వరికి అన్యాయం జరిగిన,మాదిగ జే.ఏ.సి.వారి పక్షాన ఉంటుందని తెలిపినారు. యస్.సి. వర్గీకరణ విషయంలో ఎవ్వరు అడ్డుపడినా,మా వాట 12% న్ని డా.పిడమర్తి రవి నాయకత్వంలో సాధించుకుంటాము. భద్రద్రి కొత్త గూ డెం జిల్లా జిల్లా కేంద్రంలోని ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడిన. మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:: జోగారావు.

## తెల్లబంగారానికి చీడపీడలు

పులివెందుల:తెల్లబంగారంగా చెప్పుకునే పత్తి పంటను చీడ, పీడలు వెంటాడుతన్నాయి. పత్తి పంటకు తెగులు సోకడం, లద్దెపురుగు విజృంభిస్తుండడంతో రైతులకు శాపంగా మారింది. ప్రతి చేలో ఏదోక రోగం సోకి పంట దెబ్బతింది. ఈ ఏడాది ఎండు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. అంతేకాక దాదాపు నెల రోజులపాటు వర్షం లేకపోవడంతో ఆకులు ఎండి రాలిపోయాయి. డిసెంబరు వరకు పచ్చగా ఉండాల్సిన పొలాలు నెల ముందుగానే ఆకులు రాలి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదలు కాసిన కాయలు గింజ కట్టకుండానే పగిలాయి. ముందుగా పగిలిన పత్తి బరువు తూగదని రైతులు అల్లాడిపోతున్నారు. పదిహేను రోజుల కిందట వర్షం ఉంటే పూతంతా కాతగా మారేది. చెట్లు ఎండిపోయాక వర్షం కురిసిందని, ఈ వానతో ప్రయోజనం లేదంటున్నారు. మూడు సార్లు పత్తి ఏరాల్సి ఉండగా, ఒకే దఫాతో పత్తి సేకరణ పూర్తయ్యేలా ఉందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పత్తిలో లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంది. మాయదారి చీడ రైతుల ఆశలను తొలిచేసింది. కాయలు పెరిగే దశలో పురుగు ఎక్కువకావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రోజుల వ్యవధిలోనే ఆకు, పూత, పిందె, కాయలను తినేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పురుగు నియంత్రణకు రైతులు పాడరానిపాట్లు పడుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మందులు స్ప్రే చేస్తున్నారు. గతంలో ఒకేసారి పురుగు మందు స్ప్రే చేస్తే లార్వా నుంచి పురుగుల వరకు నాశనం అయ్యేవి. పురుగులను అదుపు చేసేందుకు ఒక్కో రైతు మూడు సార్లు మందులు పిచికారీ చేశారు. మందు స్ప్రే చేసిన వారం పదిరోజుల్లో చేలల్లో పురుగులు మళ్లీ కనిపిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. పెరిగిన విస్తీర్ణం..

తగ్గనున్న దిగుబడిఈ సీజన్‌లో జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది 12 వేల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం పెరిగింది. సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ప్రతికూల పరిస్థితులు, చీడపీడల కారణంగా దిగుబడులు తగ్గనున్నాయి. చెట్టుకు వందకుపైగా కాయలు ఉండాలి కానీ.. 20 నుంచి 25 మాత్రమే ఉన్నాయి. ఉన్న కాయలు కూడా సైజు పెరగడం లేదని అంటున్నారు. సాదారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. అలాంటిది 5 నుంచి 6 క్వింటాళ్లు దిగుబడి రావడమే కష్టమని రైతులు అంటున్నారు.సగం చేను ఎండిపోయిందినాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశాను. మొదట మంచి గా ఎదిగిందిాయలు పెరిగే దశలో పురుగు ఎక్కువకావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రోజుల వ్యవధిలోనే



ఆకు, పూత, పిందె, కాయలను తినేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పురుగు నియంత్రణకు రైతులు పాడరానిపాట్లు పడుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మందులు స్ప్రే చేస్తున్నారు. గతంలో ఒకేసారి పురుగు మందు స్ప్రే చేస్తే లార్వా నుంచి పురుగుల వరకు నాశనం అయ్యేవి. పురుగులను అదుపు చేసేందుకు ఒక్కో రైతు మూడు సార్లు మందులు పిచికారీ చేశారు. పదిహేను రోజుల కిందట తెగులు సోకింది. వారం పది రోజుల్లోనే సగం చేను ఎండిపోయింది. మిగతా చెట్లు కూడా వడలిపోతున్నాయి. ముం దుగా కాసిన కాయలే తప్ప, ఆ తర్వాత వచ్చిన పూత కాత రాలిపోయింది. ఏటా మూడు సార్లు పత్తి ఏరే వాళ్లం.. ఈ సారి ఒక్క సారికే చేను ఖాళీ అయ్యేలా ఉంది. – గంగమ్మ, పత్తి రైతు, పెర్నపాడు, వేముల మండలం లద్దె పురుగు లొంగడం లేదుపొగాకు లద్దెపురుగు పత్తికి తీవ్రంగా నష్టం చేస్తోంది. ఈ ఏడు వర్షాలు లేక చేలు సరిగ్గా ఎదగనే లేదు.

పూత, కాతను దక్కించుకుందామంటే లద్దె పురుగు దాపురించింది. పురుగులు ఆకులను మేసి జల్లెడలా మారుస్తున్నాయి. రెండుమూడు రోజుల వ్యవధిలోనే చేనంత మేసేస్తున్నాయి. పూత, గూడ, కాయలను తినేస్తున్నాయి. ఇప్పటికి మూడు సార్లు పురుగు మందు పిచికారీ చేశాను. మందుకు పురుగులు లొంగడం లేదు. పురుగు మందులకు వేలకు వేలాది రూపాయలు ఖర్చవుతోంది. – నాగేశ్వర్‌రెడ్డి, రైతు, లింగాలవర్షాభావంతో తగ్గిన దిగుబడినాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నా.. వర్షాలు మొదట్లో మంచిగా కురిశాయి. దీంతో చెట్లు ఏపుగా పెరిగినా కాయలు లేవు. కొంత పూత దశలో ఎండ వేడికి రాలిపోగా.. మరికొన్ని కాయలు వచ్చిన తర్వాత రాలిపోయాయి. చెట్టుకు 20 కాయలకు మించి లేవు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు

## ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు అమలు చేయాలి

### షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్.

కొత్తగూడెం ఆర్సి జనవరి 18 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం పట్టణ సింగరేణి ఏరియా హాస్పిటల్ సెంటర్ నుండి శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ కులాలకు అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తీసుకోవడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సగ%శీ% భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అభివృద్ధికి అమలు చేసే బాధ్యత ఉపముఖ్యమంత్రి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో వెనుకబాడుతనానికి గురైన ఎస్సీ కులాలను గుర్తించి అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు అభివృద్ధిపై దృష్టి పెట్టి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్



నిధులు పక్కదారి పట్టకుండా ఎస్సీకులాల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి అంధకారంలో నెత్తివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రైవేటు పాఠశాల కోసం పార్కు అభివృద్ధా...?

పీఎం పాలెం,:ఇళ్ల ముందు పార్కులు అభివృద్ధి చేయాలని ప్రజలు ఎన్నిమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోని జీవీఎంసీ అధికారులు.... ఓ ప్రైవేటు పాఠశాల విన్నపంతో పార్కు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన జీవీఎంసీ పార్కు స్థలం ఉంది. దీనికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు క్రీడా మైదానం లేదు. పలువురు తమ పిల్లలు శారీరక క్రీడలకు దూరమవుతున్నారని సంబంధిత పాఠశాలలో చేర్పించేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో పాఠశాల యాజమాన్యం జీవీఎంసీ అధికారులతో అంతర్గత చర్చలు జరపడంతో వారు సైతం పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వెంటనే దీని అభివృద్ధికి సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం. త్వరలోనే పలు క్రీడా పరికరాలతో పార్కును సిద్ధం చేస్తారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ రెండు రోజుల క్రితం పార్కు ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రత చర్యలు పూర్తి చేసింది. పాఠశాల యాజమాన్యం లోతట్టుగా ఉన్న పార్కులో



మట్టిని వేసి చదును పనులు చేసింది. ఇదే ప్రాంతంలో జనావాసాల మధ్య విశాలమైన రెండు పార్కులను అభివృద్ధి చేయాలంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ పార్కు విషయంలో జీవీఎంసీ అధికారులు అత్యుత్సాహం చూపడంపై విమర్శలు వస్తున్నాయి.

## మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలినీడలు



మార్కాపురం: మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గత మూడు నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ కూడా యంత్ర సామగ్రిని తరలించే పనిలో ఉంది. మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోతుందేమోనని పశ్చిమ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్కాపురం ప్రాంతం వైద్య రంగంలో పూర్తిగా వెనుకబాటులో ఉంది. మెరుగైన వైద్యం కోసం వందల కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఆపద సమయాల్లో అత్యవసర సేవలు అందుబాటులో లేక దూర ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఒంగోలు, గుంటూరు, విజయవాడ, కర్నూలు నగరాలకు చేరేందుకు గంటల పాటు సమయం పట్టేది. ఈ లోగా ఎందరో రోగులు మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత వైసిపి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అవసర మని గుర్తించింది. అందుకోసం మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద 53 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం రూ.473 కోట్లు కేటాయిం చింది. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ కంపెనీ దక్కించుకుంది. నిర్మాణ పనుల ను అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కరోనా సమయంలో పర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మార్కాపురం ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అత్యవసరమని తలచిన ప్రభుత్వం 2024 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. మెగా కంపెనీ కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసింది. 30 శాతానికి పైగా పనులు పూర్తి చేసింది. పూర్తి స్థాయిలో పనులు పూర్తవ్వాలంటే మరో రెండేళ్ల పాటు సమయం పట్టనుంది. ముందుగా నిర్ణయించిన 2024 సెప్టెంబరులో మెడికల్ కళాశాలను నిర్వహణలోకి తీసుకురావాలనే సంకల్పంతో మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సర్వజన వైద్యశాలగా మార్పు చేశారు. ఆ వైద్యశాలలో కొన్ని భవనాలు నిర్మించారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన వసతు లన్నీ కల్పించారు. కొంద రు వైద్యులను, వైద్య సిబ్బందిని నియమిం చారు. ఇక్కడ పరిస్థితుల దృష్ట్యా మెడికల్ కళాశాలను నిర్వహించా లని కోరు తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరిన సంగతి తెలిసిందే. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ఓటమిపాలైంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలల నిర్మాణం తాత్కాలికంగా నిలుపుదల చేసింది. అందులో మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఉంది. మొత్తానికి మూడు నెలలుగా నిర్మాణ పనులు ముందుకు సాగలేదు.

## నిర్మాణాలు ఇష్టారాజ్యం.. పనులు అస్తవ్యస్తం

మిర్యాలగూడ,:కోదాడ నుంచి జడ్చర్ల వరకు నిర్మిస్తున్న 167 నంబరు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో విద్యుత్తు లైన్ల మార్పిడి ప్రక్రియలో నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కోదాడ– జడ్చర్ల రహదారిని పట్టణంలో వంద అడుగుల మేరకు విస్తరించాలి. దీనికి రెండువైపులా మురుగు కాల్వ నిర్మించి విద్యుత్తు స్తంభాలను పక్కకు జరిపి, నూతన విద్యుత్తు టవర్లు అమర్చి, తీగలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పట్టణంలో విస్తరణ పనులకు రూ.54 కోట్లు కేటాయించారు. పట్టణంలోని ఎఫ్‌సీఐ సమీపం నుంచి రాజీవ్ కూడలి మీదుగా ఈదులగూడెం వరకు రహదారి విస్తరించేందుకు నిర్ణయించారు. రహదారిని మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు మీదుగా వెళ్లేలా ఏర్పాటు చేయగా.. నిబంధనల మేరకు మిషన్ భగీరథ పైపులైన్లు పక్కకు జరపటంతో పాటు విద్యుత్తు స్తంభాలను పక్కకు జరిపించటం, ఫుట్‌పాత్ నిర్మించి 7 అడుగుల మేరకు రెండువైపులా మురుగుకాల్వ నిర్మించాల్సి ఉంది. పాత విద్యుత్తు స్తంభాలు మార్చి వాటి స్థానంలో 79 ఎం–6 టవర్లు, 106 ఎం–3 టవర్లు, 11 మీటర్ల స్తంభాలు 180, 9.1 మీటర్ల స్తంభాలు 66 ఏర్పాటు చేయాలని గుత్తేదారుకు అధికారులు ఒప్పందం చేశారు. రహదారి విస్తరణలో విద్యుత్తు టవర్ల మార్పిడి పనులను గుత్తేదారు పలువురు సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించారు. సబ్‌కాంట్రాక్టులు పొందిన వారు కనీసం నిబంధనలు పాటించకుండా విద్యుత్తు లైన్ల పనులు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎం–6 టవర్లు వేయాల్సిన చోట ఎం– 3 వేయటంతో పాటు ఎత్తు తగ్గించి, లోపల భాగంలో దిమ్మెలు

## నిర్వాసితుల భూములను కాపాడాలి



ముద్దనూరు: అన్యాక్రాంతమైన గండికోట నిర్వాసితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నిర్వాసితులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, డివైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో కలిసివారు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ గండికోట నిర్వాసిత ప్రజలకు ప్రభుత్వం ముద్దనూరులోని చౌటిపల్లె గ్రామంలో కేటాయించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు.జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్వాసితుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అన్యక్రాంతమైన భూములను కూటమి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని నిర్వాసితులందరికీ, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ముద్దనూరులోని మంగపట్నం రెవెన్యూ పొలంలో కేటాయించిన భూములకు జిల్లా అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో ఆ భూములు స్థానికులు, కొందరు అక్రమార్కులు, రాజకీయు నాయుకులు వందలు ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చౌటిపల్లి గ్రామం నిర్వాసితులకు కోసం అప్పటి ప్రభుత్వం 2010లో 869 ఎకరాల భూమి కేటాయించి, కంప చెట్లు, పొదలు తొలగించేందుకు రూ. 31,29,696 ఖర్చు చేసిందన్నారు. ఇప్పటికే అసైన్ మెంట్ ఆమోదం పొందిన భూములకు పట్టాలు మంజూరు చేయాల్సింది ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్వాసితుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అన్యక్రాంతమైన భూములను కూటమి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని నిర్వాసితులందరికీ, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ. 3.5 లక్షలు ఇవ్వలేదన్నారు. నిర్వాసితులు అధికారులను అడిగితే బడ్జెట్ లేదని దాటేస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 12 లక్షల అమలు చేస్తామని వాగ్దానం చేశారన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిర్వాసితులను కలుపుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చౌటపల్లి నిర్వాసితులు రామలింగారెడ్డి యోహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురునాథ పాల్గొన్నారు.

# నిజామాబాద్ వేదికగా (పి ఎం జె) జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి జనవరి 18తెలంగాణలోని ( పి ఎం జె) షోరూమ్ల వరుసలో మరో కొత్త అవుట్లెటను నిజామాబాద్ ధనపాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు...దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయినటువంటి పి ఎమ్ ఐ జ్యువెల్స్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో కొత్త షోరూమ్ను ప్రారంభించింది. నిజామాబాద్ ఎమ్మెల్యే శ్రీ ధనిపాల్ సూర్యనారాయణ గుప్తా, పి ఎం జె జ్యువెల్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ శ్రీ మహేశ్వరం సుధన్ కుమార్, పి యం జ్యువెల్స్ నిజామాబాద్ స్టోర్ హెడ్ శ్రీ వడ్నాల కమల్తో కలిసి ఈ కొత్త అవుట్లెదు ప్రారంభించారు. ఈ ఎలైట్ షోరూమ్ పి ఎమ్ ఐ. యొక్క నమ్మకమైన కస్టమర్లతో నిండిపోయింది. వారంతా ప్రారంభోత్సవం సందర్భంగా ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.నిజామాబాద్ స్థానిక కస్టమర్ల అభిరుచులను దృష్టిలో ఉందుకుని ఈ స్టోర్ ప్రత్యేకంగా రూపొందించబడింది. ముఖ్యంగా వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లతో కూడిన డిజైన్ల విస్తృత ప్రదర్శన ఉంటుంది. పి ఎం జె ఆధ్వర్యంలోని అత్యుత్తమ కలెక్షన్ తో పాటు ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాల శ్రేణి, హాండ్ మేడ్ ఆభరణాల సృజనాత్మకతతో పాటు ప్రాంతీయ సాంస్కృతిక, వివాహ ఆభరణాల ప్రదర్శనే కాకుండా అన్ని సందర్భాలలో మరియు వేడుకలకు తగిన తేలికపాటి క్రియేషన్ల స్టోర్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ నూతన స్టోర్ తన వినియోగదారులందరికీ ఆధునాతనంగా, అత్యుత్తమమైనc ఇంతకు ముందు ఎప్పుడూ చూడని డిజైనర్ తో అద్భుతమైన వజ్రాల పెళ్లి ఆభరణాల విస్తృత శ్రేణిని అందిస్తుందని హామీ ఇచ్చింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనాపాల్ సూర్యనారాయణ గుప్తా.... ఈ చిరస్మరణీయ కార్యక్రమం గురించి తన ఆలోచనలను పంచుకుంటూ.., నిజామాబాద్ లోకి పి ఎం జె జ్యువెల్స్ విస్తరించడం ఆనందంగా ఉంది. అంతే కాకుండా నాణ్యత, చేతిపనుల పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం. ఈ కొత్త స్టోర్ నిజామాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రజలకు అద్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని, ఈ ఆసక్తిని మరింత పెంచుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం మధన్ కుమార్, వడ్నాల కమల్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. పి ఎం జె జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన రిటైల్ షాపింగ్ చేసే సమయంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్యాన్ని అనుభవించడానికి మేము ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాము. నిజామాబాద్ లోని మా పి ఎం జె, జ్యువెల్స్ కొత్త స్టోర్ సైతం ఇన్ని సంవత్సరాలుగా పి ఎమ్ ఐ



కొనసాగిస్తున్న ఘనమైన వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుంది" అని అన్నారు. దక్షిణ భారతదేశంతో పాటు యూఎస్ఏ అంతటా విస్తరించి ఉన్న పి ఎం జె ఆధ్వర్యంలోని స్టోర్ల వృద్ధిలో ఈ నూతన చేరిక... దూకుడుగా ముందుకు సాగుతున్న ఈ బ్రాండ్ యొక్క విస్తరణ ప్రణాళికలను ప్రతిబింబిస్తుంది. పి ఎం జె జ్యువెల్స్లోని డిజైన్లు... భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన నైపుణ్యం, కళాత్మకతలను ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భంగా పేజీకి సంస్థకు చెందిన విశ్వసనీయ కస్టమర్లు పాల్గొని.. ఈ వేదికలో ప్రదర్శించబడిన కొత్త డిజైన్లపై ఓ లుక్కేశారు.

## పశుసంవర్ధక శాఖ అవగాహన సదస్సు



మల్లాపూర్ జనవరి 18 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెపల్లి గ్రామంలో పశువులలో వచ్చే గర్భకోశా వ్యాధులు చికిత్స మరియు నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 12 గేదెలు మరియు ఆవులు మొత్తం 36 పశువులకు చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగింది. పశువుల పట్ల రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని వ్యాధులు రాకముందే పలు జాగ్రత్తలు తీసుకోవాలని పశువులు ఉండే చోట పరిశుభ్రత పాటించాలని పశు పోషణ తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి గంగా ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది రవి. లక్ష్మణ్. అటెండర్ లక్ష్మీనారాయణ మరియు పలువురు యువకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నా బలం బలగం మీరే ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 18**ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు నన్ను గెలిపిస్తే వారి సంరక్షణ కోసం సంరక్షణ చట్టం తీసుకువస్తానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి శివ గార్డెన్స్ లో మండలంలో గల వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు సంరక్షణ చట్టం తీసుకువస్తానని,నా బలం బలగం మీరే అని అయినా అన్నారు. కరోనా సమయంలో దాదాపు రెండు లక్షల 21 వేల ప్రైవేట్ ఉపాధ్యాయులకు 25 కేజీల బియ్యం, 2వేల రూపాయలు గత ప్రభుత్వంతో తను పోరాడి ఇప్పించడం జరిగిందని అన్నారు. నన్ను పట్టబద్ధులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పది లక్షల హెల్త్ కార్డుతో పాటు, 10 లక్షల ఆరోగ్య బీమా, అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు షుగర్, బిపి, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్, లాంటి వ్యాధులతో ప్రవేట్ ఉపాధ్యాయులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాన్ టీచింగ్ డ్రైవర్స్ , ఆయాలకు, సైతం హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేసే విధంగా పోరాడతానని పేర్కొన్నారు, రాష్ట్రంలో 1995-2000 సంవత్సరాలలో ప్రైవేట్ పాఠశాలల కారణంగా 78% అక్షరాస్యత పెరిగిందని అన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి దాదాపుగా పదివేల రూపాయల పింఛన్ వచ్చే విధంగా, పోరాటం చేస్తానని, ప్రైవేట్ టీచర్లను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని, అన్నారు. 2016 వ సంవత్సరం పూర్వం రాష్ట్రంలోని 8 వేల ప్రైవేట్ పాఠశాలలకు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లకు ప్రభుత్వం నుండి తను పర్మిషన్ ఇప్పించానని అన్నారు. నాకు ఎలాంటి బిజినెస్లు లేవు, సంక్షేమమే నా ధ్యేయమని, పేర్కొన్నారు. 2021 నుండి విద్యార్థులకు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. దీంతో రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీణ్యం చేయాలని కుట్రలు పన్నుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల నుండి సుంకం తీసుకొని దానిలో 10 శాతం కూడా విద్యావ్యవస్థకు కేటాయించడం లేదని, పాలకులు, పాలితులు, మధ్య అగాధం పూడ్చడానికి తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో , మార్చ్ 31న 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్నారని, వారికి ఉద్యోగ విరమణ



బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందని వారి కాల పరిమితిని 64 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర సర్కారు భావిస్తుందని అన్నారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో 20 లక్షల మంది పట్టబద్రులు ఉండగా కేవలం నాలుగు లక్షల మంది మాత్రమే ఓటర్గా నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి లతీఫ్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పరిరక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం



**కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 18.** కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని ఉద్దేశించి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ మాట్లాడుతూ.... కోటగిరి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు నిజాం సాగర్ కెనాల్ బోచింద్రి స్థలాలు అక్రమానికి గురవుతున్నాయన్నారు .ఈ స్థలాలు కాపాడుకోవడానికి పరిరక్షణకై ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు ఏఎస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పార్టీల ప్రజా సంఘాల దళిత సంఘాల నాయకులు పాల్గొని కోటగిరి అభివృద్ధి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గుడాల రాములు శ్రీనివాస్ ఎడ్డేడి దత్తు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి పార్టీ పేదల ప్రజల పార్టీ

### ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా భేగం అన్నారు,

**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 18 :** కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ అని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా సేగం అన్నారు, ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు కలిసి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం మాట్లాడుతూ గరీబు లను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమే అన్నారు, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ పిసిసి కమీటి సభ్యులు సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈజీఏస్ కింద 20 లక్షల రూపాయలతో సి సి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తున్నారన్నారు, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి పనులకు నాలుగు కోట్ల 80 లక్షలు మంజూరు చేశారని అన్నారు, సిసి రోడ్ల నిర్మాణం పనులు తీసుకున్న కాంట్రాక్టర్లు నాణ్యతగా పనిచేసే ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని కోరారు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి మంచి పేరు పొందాలన్నారు, ఇంకా అరగంట గాని



రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని ఈ నెల జనవరి 26 వ తేదీ నుండి రేషన్ కార్డుల పంపిణీ అదేవిధంగా రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు, అందరిని కలుపుకుని గ్రామాలలో అభివృద్ధికి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుధమొల్ల దేవరాజు, ఎఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సింగిరెడ్డి బాల్ రెడ్డి, మాజీ తాజా సర్పంచ్ ముక్క శంకర్, సీనియర్ నాయకులు షేక్ గౌస్ బాయి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, కటికే రవి, ఉడుగుల సురేందర్, మాజీ సర్పంచ్ కళ్యూరి రమరెడ్డి, బాపురెడ్డి , తదితరులు పాల్గొన్నారు,

# మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ

**మందమర్రి టౌన్ జనవరి 18 (తెలంగాణ పత్రిక)**మున్సిపాలిటీ ఎన్నికల సాధన కొరకై బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, జనసేన, బిఎస్పి, వివిధ పార్టీల తోటి కలిసి సమైక్యంగా పోరాటం చేసి ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తామని స్థానిక ప్రెస్ క్లబ్ లో మందమర్రి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలు జరిపిస్తామని మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికలు జరగాలంటే అన్ని పార్టీలు, అన్ని కుల సంఘాలు ఏకమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తేనే ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోటి అన్ని పార్టీలు మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీగా ఉద్యమ బాట పడుతున్నాం ఏజెన్సీ ప్రాంతమైన ఊరు మందమర్రి నీ గ్రామపంచాయతీ గా చేసి ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది ఇటు అర్బన్ కు అటు ఏజెన్సీ ప్రాంతమైన ఊరుమందమర్రి కి న్యాయం జరగాలంటే 1950 యాక్టివ్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంగా కేటాయించిన బౌండరీస్ ని గుర్తించి గ్రామపంచాయతీగా కేటాయించి మిగతా అర్బన్ ప్రాంతాన్ని మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తే మందమర్రి పట్టణం అభివృద్ధి జరుగుతుంది అని మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి కూడా కలిసికట్టుగా తీసుకువెళ్తాం తెలంగాణ రావడం కోసం ఎంత పోరాటం చేసామో మందమర్రి మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా కూడా మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ పోరాటాలు చేస్తుందని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది అలాగే స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కూడా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మందమర్రి మున్సిపాలిటీ ఎలక్షన్ జరిగే విధంగా చూడాలని కోరడం జరిగింది అనంతరం మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన జేఏసీ కమిటీ కన్వీనర్ గా అందుగుల శ్రీనివాస్ ని ఏన్నుకోవడం జరిగింది ఈ



కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ నాయకులు వారి వారి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది అన్ని కుల సంఘాలు కూడా తరలివచ్చి మద్దతు ఇచ్చి మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ తో కలిసి మందమర్రి మున్సిపల్ ఎలక్షన్ సాధించాలని కోరడం జరిగింది20/01/2025 నాడు సోమవారం రోజు ఉదయం 10 గంటలకు మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ కి మందమర్రి మున్సిపల్ ఎలక్షన్ జరపాలని వినతి పత్రం సమర్పించడం జరుగుతుంది తదుపరి జిల్లా కలెక్టర్ కి కూడా ఇవ్వడం జరుగుతుందిమందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ కో కన్వీనర్స్, మేడిపల్లి సంపత్, బండారి సూరిబాబు, సప్పిడి నరేష్, రంగు శ్రీనివాస్, కొంగల తిరుపతిరెడ్డి ఎండి ఆ పాస్, ముల్కల రాజేంద్రప్రసాద్, మాయ రమేష్, ఆశాది సురేష్, రాయబారపు వెంకన్న ఎం ఏ రసూల్ తదుపరి కార్యాచరణ మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన %వ%కమిటీ నాయకులు ఆధ్వర్యంలో తెలియడం జరుగుతుంది అలాగే మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ కో కన్వీనర్స్ నీ ఇంకా కొంత మంది నాయకులను తెలపడం జరుగుతుంది

# కొత్తగూడెం ప్రగతి మైదానంలో వాకింగ్ ట్రాక్ మరియు ఇతర అభివృద్ధి పనులకు 45 లక్షలతో పనులను ప్రారంభించిన

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 18(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో ప్రగతి మైదానం లో వాకింగ్ ట్రాక్, మరియు ఇతర అభివృద్ధి పనులు, ఎంపవర్మెంట్ సెంటర్ కు కలిపి 45 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ తాసిల్దార్ పుల్లయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సిపిఐ జిల్లా నాయకులు మరియు వార్డు కౌన్సిలర్స్ కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్,మాచర్ల



శ్రీనివాస్, బోయిన విజయ కుమార్ ,యూసఫ్,బండి నరసింహ,పిడుగు శ్రీనివాస్, ధర్మరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పి కాశీ హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్,మరియు 27వ వార్డు కౌన్సిలర్, రుక్మిందర్ బండారి,వేముల ప్రసాద్, న్యాయవాదులు మునిగడప వెంకటేశ్వర్లు,మనుబోతుల సత్యనారాయణ, బూసి, జీడి శీను,నల్ల శీను మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియార్ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 18 (తెలంగాణ పత్రిక)**అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం స్థూపం వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నప్రసాదాలు ఏర్పాటుచేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నందమూరి అభిమానులు, పెద్దరపు నాగరాజు, కొండేటి వెంకన్న, వీరబోయిన నాగబాబు, నల్లగొర్ల లాలా ప్రసాద్, బన్నే శ్రీనివాసరావు, బన్నే కృష్ణయ్య, ప్రతాప్ రెడ్డి, బొద్దిపువ్వు అంజి, చింతల పాపారావు, మైబు, నాగులు మీరా, కొండేటి విజయ్, కొత్తూరు వెంకటేశ్వరరావు, ఒడ్డు బోయిన చెన్నారావు, పలగాని చిన్నారావు, జవాజి భద్రం, మందాసు ఎల్లయ్య, మందాసు గోపి, నర్సింగు కృష్ణ, రంగా, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 18.చందుర్తి మండలానికి చెందిన లింగం పెల్లి వెంకటి 62 ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు.వెంకటి కుటుంబ పరిస్థితిని గమనించిన వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 10,000 రూపాయలు ఎన్నారై మోతె రాములు చేతుల మీదుగా వెంకటి కుటుంబానికి అందజేశారు. వెంకటి కుటుంబం ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో, మాజీ ఎంపిపి పులి సత్యం, దారం చంద్రం,గొట్టే ప్రభాకర్ పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్

**నర్సంపేట జనవరి 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్లో తెలంగాణ నికార్సైన ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యావత్ తెలుగుజాతి జీవన గతిని మార్చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అలాగే సినీ రాజకీయ రంగాలలో ధృవ తారగా వెలిగి తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన విశ్వవిఖ్యాతిని స్మృతికి నివాళులర్పించినందుకు నా జన్మ ధన్యంగా భావిస్తున్నానని వారిని ప్రత్యేకంగా కలిసే అవకాశం నాకు రాకపోయినా వారి అల్లుడు నారా చంద్రబాబు నాయుడు తో కొంత చనువు ఉందని, నాడు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుపై సహకరించాలని నాడు సవినయంగా విన్నవించానని వారు సానుకూలంగా స్పందించారని కొనియాడుతూ ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని అమ్మలో మొదటి అక్షరం నాన్నలో చివరి అక్షరం కలగలిసిన "అన్న " గా చిరస్థాయిగా మిగిలిపోయారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

# మనకుటుంబ సభ్యులను మనం రక్షించగలం

## రాజన్నసిరిసిల్ల జిల్లా రవాణాశాఖ మోటారువాహన తనిఖీ అధికారి వంశీదర్. జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా

**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 18**మండలంలోని దుమాల గ్రామంలో జిల్లాపరషత్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి ముఖ్య విషయాలు విద్యార్థులకు తెలిపారు.మీరంతా మీ మీ కుటుంబముతో బంధువులతో మిత్రులతో ప్రయాణము చేస్తారుకాబట్టి దయచేసి మీరు ప్రయాణము చేసేటప్పుడు మీ ప్రయాణము సుఖప్రదము గా సంతోషంగా జరగాలి కాబట్టి మీ పాఠశాలకు వచ్చిరోడ్డుభద్రత అవగాహనా గురించి ఈ కార్యక్రమము చేపట్టడం జరుగుతుందన్నారు.అధిక వేగము, ప్రమాదాలకు ముఖ్య కారణము అతివేగము మీ నాన్నలకు అన్నలకు బంధువులకు అతివేగము వద్దు అని తెలియచేయండి, రేపటి రోజు మీరు పెద్దవారైనక కూడా ఈ విషయము మరువద్దు.మత్తు పదార్థాలను తీసుకోని వాహనాలు నడపకూడదు, డ్రైవింగ్ చేసేప్పుడు మన ద్యాస రోడ్డుమిదే ఉండాలి మన గమ్యాస్థానం చేరేవరకు దృషి మరలచ్చ కూడదు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపారాదు. పనివోత్తిడి లో డ్రైవింగ్ చేయరాదు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి. ఓవర్ టేక్ చేసే సమయములో ఓపిక శ్రద్ధ చాల అవసరము సరిగా ఓవర్ టేక్ చేయకపోవడము రోడ్డు వంపులవద్ద మీకు రోడ్డు కొంత దూరం వరకు కనిపించదు మనకు రోడ్డు సరిగా కనపడనప్పుడు ఓవర్ టేక్ చేయరాదు. రోడ్డు పైన ఒకే లైన్ లో ప్రయానించాలి మీ ఎదుటివారు తప్పు చేసినప్పుడు మీ తప్పును గమనించి వారు చేసినంతప్పుతో ప్రమాదము జరగకుండా ప్రయత్నించండి. కార్లలో ప్రయాణము చేసేప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. బస్సు లో ప్రయాణం చేసి దిగిన వెంటనే మననడక ప్రారంభించకూడదు బస్సు వెళ్లినతరువాత రోడ్డు కి ఇరువైపుల వాహనాలను గమనించి రోడ్డు దాటలని తెలిపారు. ఈరోజు జరిపిన కార్యక్రమములో పాఠశాల




వందమంది విద్యార్థులు రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణాశాఖ మోటారు వాహనముల తనిఖీ అధికారి జి వంశీదర్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రత్విరాజ్ వర్మ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాలుగొన్నారు.

# ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిర్లక్ష్యం..!



భీమవరం:అన్ని పట్టణాలకు విడతల వారీగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తోంది. వీటిని సకాలంలో ఖర్చు చేయాల్సిన బాధ్యత పురపాలక సంఘాలదే. ఇప్పటికే ఆయా పట్టణాలకు విడుదలైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయలేదు. అయిదేళ్లపాటు కొనసాగే ఆర్థిక సంఘం ముగిసే వరకు సద్వినియోగం చేయరు. ఆఖరిలో హడావుడిగా చేపట్టి మధ్యలో వదిలేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులదీ ఇదే పరిస్థితి. తాడేపల్లిగూడెంలో వ్యర్థాల బదిలీ కేంద్రాలను నాలుగు చోట్ల నిర్మించాలని నిర్ణయించారు. రెండు చోట్ల పనులు ప్రారంభించగా అసంపూర్తిగా మిగిలాయి. పట్టణంలో నిత్యం సేకరించే చెత్తను ఈ కేంద్రాల ద్వారా తడి, పొడిగా వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించాలన్న లక్ష్యం చెత్తలో కలిసింది. 2020-21 నుంచి ప్రారంభమైన 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికి మూడు విడతలుగా ఆయా పురపాలికల బ్యాంకు ఖాతాల్లోకి చేరాయి. వీటిలో 40 శాతం అన్‌టైడ్‌గా పట్టణంలో ఏవైనా అభివృద్ధి పనులకు ఉపయోగించవచ్చు. మిగిలిన నిధుల్లో నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకు 30 శాతం చొప్పున ఉపయోగించాలి. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో మంజూరైన నిధులతో చేయాల్సిన పనులు ఇంకా పూర్తికాలేదు. పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. డంపింగ్ యార్డులు లేవు. వ్యర్థాల నిర్వహణ కోసం గార్బేజ్ స్టేషన్లు అంటూ కొన్ని పట్టణాల్లో రూ.50లక్షలకు పైగా ఖర్చు చేసినా వాటిని పూర్తి చేయలేదు. పర్యవేక్షణ లేకపోవడంతో మురుగు, చెత్త తదితర సమస్యలు ప్రజలను ఏటా వెంటాడుతున్నాయి. భీమవరంలో శ్రీరామపురం నుంచి బలుసుమూడి మీదుగా భీమవరం మండలానికి వెళ్లే రహదారి ఇది. దీని అభివృద్ధికి ఆర్థిక సంఘం నిధులు కేటాయించారు. రూ.40 లక్షలతో తారుపొర వేయాల్సి ఉండగా ఆ పనులు చేపట్టలేదు. ఇప్పటికే గుంతల్లో రాళ్లు బంతుల్లా లేస్తున్నాయి.

# మద్యం దుకాణాల్లో నగదు రహిత విక్రయాలు..!



వీరవాసరం: దశలవారీగా మద్య నిషేధం అమలు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు మాట తప్పింది. దశలవారీగా ధరలు పెంచుతూ మద్యంలో నాణ్యత తగ్గిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వచ్చింది.మద్యం తయారీ సంస్థల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్రాండ్లే ఎక్కువ. ఓవైపు నగదు రహిత సేవలు మాత్రమే చేయాలంటున్న అధికారులు అదే క్రమంలో కొనుగోళ్లు మాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూపర్‌వైజర్లు, సేల్స్‌మ్యాన్లకు ఆదేశాలు ఇవ్వడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని వారంతా వాపోతున్నారు. అయిదేళ్ల పాలనలో మద్యనిషేధం అమలు చేయకపోగా కూలీలు, నిరుపేదల ఉసురు తీసింది. తాజాగా మద్యం దుకాణాల్లో నగదు రహిత సేవలు ప్రారంభించింది. దీంతో రెండు రోజులుగా యూపీఐ సేవలు తెలియని కూలీలు బ్లాక్‌లోమద్యం కొనుగోలు చేసి మరింత నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏటా సుమారు రూ.1,500 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో ఊరూ పేరూ తెలియని మద్యంతయారీ సంస్థల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్రాండ్లే ఎక్కువ. ఓ వైపు నగదు రహిత సేవలు మాత్రమే చేయాలంటున్న అధికారులు అదే క్రమంలో కొనుగోళ్లు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూపర్‌వైజర్లు,దుకాణాల వద్ద క్వార్టర్ సీసాలు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ మద్యం వ్యాపారం చేసే వారికి రెండు రోజులుగా కాసుల వర్షం కురుస్తోంది.

# పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపడేదెట్లా...?

మహబూబాబాద్: ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మహబూబాబాద్ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పడడంలేదు. అరకొరగా ఉన్న పారిశుద్ధ్య సిబ్బందితో కేవలం ప్రధాన రహదారులు, మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారు. శివారు కాలనీల్లో మాత్రం కొంతమంది సిబ్బంది పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించలేక పోతున్నారు. అంతర్గత రహదారులు అధ్వానంగా ఉండడం, మురుగు కాలువలు లేక రహదారులపై నీరు ప్రవహిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంది. వానాకాలం ప్రారంభం కావడంతో పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలకు అనారోగ్య సమస్యల ఎదురయ్యే అవకాశం ఉంది. ఇటీవల పురపాలక సంఘం అధికారులు పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. 16 మందితో రెండు బృందాలను ఏర్పాటు చేసి వార్డులవారీగా ఇద్దరు చొప్పున పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. సిబ్బంది కొరత, అత్యవసరమైన పరికరాలు మూలన పడి ఉండడంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు ఏ ప్రాంతంలోనూ ఫాగింగ్ చేయలేదు. పురపాలక సంఘంలో ఆరు ఫాగింగ్ మిషన్లు ఉండగా పని చేయకుండా మూలన పడేశారు. ఏ వార్డుకు ఆ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మహబూబాబాద్ పట్టణంలోని హన్మంతుని గడ్డ, గోగుల మల్లయ్య బజార్ ప్రాంతం నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశం చెత్త చెదారంతో అపరిశుభ్రంగా మారింది. మురుగు కాలువ నిండిపోయి ఈ నీరు అంతా రహదారిపైకి వచ్చి మురికి కూపంగా దీంతో దీంతో పందులు సంచరిస్తూ ఆ ప్రాంతాన్ని మరింత అపరిశుభ్రం చేస్తున్నాయి. పురపాలక సంఘంలో 27ఆటోలు, 9 ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నారు.

# నెక్కొండలో మోకుదెబ్బ క్యాలెండరు ఆవిష్కరణ

**నర్సంపేట జనవరి 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట నియోజకవర్గం లోని నెక్కొండ మండల కేంద్రం లోని శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంహోత్సరం 2025-26 క్యాలెండరు ఆవిష్కరణ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై క్యాలెండరు ఆవిష్కరణ చేసి ప్రసంగించడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ ముందుండి పని చేస్తున్నారు.రాబోయే స్థా%ఖు%నిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు పోటీ చేయాలని, వారి గెలుపు కోసం ప్రతి గౌడ కులస్తులు కృషి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులుఅధిక స్థానాల్లో పోటీచేసి తమ సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు కక్కేర్ల నాగయ్య గౌడ్, నెక్కొండ వైస్ ఎంపీపీ ధోనికెలా సారంగపాణి గౌడ్, జిల్లా నాయకులు కొండి రాము



గౌడ్, చెన్న కేశవులు గౌడ్, గోపా నాయకులు జక్కుల మధు గౌడ్, మండల అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్, కదురు సాంబయ్య గౌడ్, కొయ్యేడ శ్రీనివాస్ గౌడ్, జనగాం సాయన్న గౌడ్, మూసిన సారయ్య గౌడ్, దిశ శ్రీనివాస్ గౌడ్, గోల్కొండ వెంకట్ గౌడ్, పల్సం రాజేందర్ గౌడ్, కక్కేర్ల అనిల్ గౌడ్, కొర్పోల్ సుధాకర్ గౌడ్, గడ్డం సంతోష్ గౌడ్, గడ్డం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పుల లింగయ్యను పరామర్శించిన

# చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్ జనవరి 18 (తెలంగాణ పత్రిక):-**అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామ పంచాయితీ సిబ్బంది ఏర్పుల లింగయ్య కాలికి శస్త్ర చికిత్స జరిగి ఎల్బీ నగర్ లోని ఆరంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అతనిని పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆసుపత్రి చికిత్స ఖర్చులు తాను చూసుకుంటా అని చిలుక మధుసూదన్ రెడ్డి వారికి భరోసా ఇవ్వడం జరిగింది.

# గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

## త్రిబుల్ వన్ భూమినీ సర్వే చేయాలి

**నర్సంపేట జనవరి 18( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**18/1/2025 రోజున దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం నర్సంపేట లోని ఎన్టీఆర్ నగర్లో గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని దళితులకు పట్టాలు ఇవ్వాలి, త్రిబుల్ వన్ ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాక్షికంగా కాకుండా అర్హులైన అందరికీ వర్తించేలా చూడాలని నర్సంపేట డిప్యూటీ తాసిల్దార్ కు మెమొ రాండం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమములో భాగవత్ సక్రు గండికోట సమ్మక్క రాపోలు




వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విత్తు.. మొలకెత్తు



ఖమ్మం:ఖమ్మం గ్రామీణంలో ఇటీవలి వర్షాలకు మొలకెత్తిన పత్తి విత్తనాలు పొడి దుక్కుల్లో విత్తనాలు వేసిన రైతుల ఆశలు మొలకెత్తనున్నాయి. ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లోనూ ఆదివారం భారీ వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో పంట సాగుకు అనుకూలమైన తొలి వర్షమిదే. ఇటీవల దుక్కులు దున్ని పత్తి విత్తనాలు వేసిన రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. చెరువులు, కుంటల్లోకీ ప్రవాహాలు మొదలు కావడంతో సీజన్‌పై సానుకూల వాతావరణం నెలకొంది. వ్యవసాయ ప్రధానాధారమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరి నార్లు పోసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరికొందరు అదును లేదని ఇంకా పత్తి విత్తనాలు వేయలేదు. తాజా వర్షాలతో వారికి ఊరట లభించనుంది. ఇప్పటికే మొలకెత్తిన పైర్లకు, అధి విస్తీర్ణంలో సాగయ్యే మొక్కజొన్నకు ఇక ఢోకా లేదు. ఖమ్మం జిల్లాలో శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు మొత్తం 484.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. సగటు వర్షపాతం 23.1 మి.మీ. కురిసింది. మండలాల వారీగా చూస్తే.. సింగరేణి 22.8, కామేపల్లి 26.2, రఘునాథపాలెం 8.2, ఖమ్మం గ్రామీణం 32.4, తిరుమలాయపాలెం 23.2, కూసుమంచి 34.6, నేలకొండపల్లి 3.8, ముదిగొండ 7.6, చింతకాని 8.2, ఖమ్మం అర్బన్ 36.8, కొణిజర్ల 18.4, ఏన్కూరు 15.6, కల్లూరు 30.2, పెనుబల్లి 59.2, సత్తుపల్లి 64.2, వేంసూరు 13.6, తల్లాడ 23.2, వైరా 34.4, బోనకల్లు 7.2, మధిర 11.6, ఎర్రుపాలెంలో 2.8 మి.మీ. వర్షం నమోదైంది.

## పదోన్నతుల్లో జాప్యం..!

# ఉపాధ్యాయుల్లో నైరాశ్యం..?

సిరిసిల్ల:: బదిలీల్లో నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం శనివారంతో పూర్తి కావాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తే మరిన్ని రోజులు ఆలస్యం అనివార్యం కానుంది. ఇది విద్యార్థుల చదువులపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2023 అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లను పీజీహెచ్‌ఎంల పదోన్నతి జరిగింది. తర్వాత వీరి బదిలీలు జరుగుతుండగా న్యాయస్థానం తీర్పుతో నిలిచిపోయింది. తిరిగి ఈ నెల 8 నుంచి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో లాంగ్వేజ్ పండిట్ (ఎల్‌పీ) పదోన్నతి, బదిలీలకు ఈ నెల 10న ధ్రువపత్రాల పరిశీలన జరిగింది. దీనికి 220 మంది ఉపాధ్యాయులు ముందుకొచ్చారు. హిందీలో 102 పోస్టులు ఉండగా 97 పోస్టులు స్కూల్ అసిస్టెంట్‌గా (ఎస్‌ఏ) అప్‌గ్రేడ్ అయ్యాయి. దీనికి అర్హులైన అందరూ వెబ్ ఆప్షన్లు పెట్టుకున్నారు కానీ.. అంతర్గతంగా రోస్టర్ పద్ధతిని అమలు చేయడంతో 90 మంది ఎస్‌ఏలుగా పదోన్నతి పొందారు. మిగతా ఏడుగురు నిరాశలో ఉన్నారు. అలాగే తెలుగులో 105 మంజూరైన పోస్టులకు గాను 98 అప్‌గ్రేడ్ అయ్యాయి. వీటిలో 93 మంది ఎస్‌ఏలుగా పదోన్నతి పొందగా ఐదుగురికి కాలేదు. దీంతో వీరంతా శుక్రవారం డీఈవోను కలిశారు. అప్‌గ్రేడ్ అయిన వారంతా బదిలీల్లో భాగంగా పాఠశాలలకు వెళ్తున్నారు. పదోన్నతి పొందనివారు అదే పాఠశాలలో ఉండగా.. అక్కడికి పదోన్నతి



పొందినవారు వచ్చి విధుల్లో చేరుతున్నారు. దీంతో వీరు ఎటువెళ్లాలో తెలియక అయోమయంలో పడ్డారు. జిల్లాలో 928 ఎస్జీటీ పోస్టులకు ప్రస్తుతం 858 మంది పనిచేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ల బదిలీల ప్రక్రియలో వెబ్ ఆప్షన్లు రెండు, మూడు చూపించారు. అందులో ఉపాధ్యాయులు మూడు చోట్ల ఆప్షన్ పెట్టుకున్నారు.అందులో ఒకచోటికి బదిలీ అయింది. మిగతా రెండు చోట్ల ఖాళీలు చూపుతోంది. ఈ ఖాళీలను ఎస్జీటీల బదిలీలకు ముందే భర్తీ చేయాలి. మరోవైపు ఎస్జీటీల బదిలీల కోసం విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారి నుంచి బదిలీ కోసం దరఖాస్తులు స్వీకరించారు. దీనిలో సీనియారిటీ జాబితాను విడుదల చేయనున్నారు.

# ఇక.. సమగ్ర భూసార విశ్లేషణ

ఖమ్మం: రైతులు తమ భూమిలోని సారాన్ని తెలుసుకుని అందుకు తగిన విధంగా పంటలు సాగు చేసేందుకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి మట్టి నమూనాల సేకరణ, నేల ఆరోగ్య కార్డుల ప్రణాళిక లక్ష్యం ఖరారు చేసింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మొత్తం 1,32,300 మట్టి నమూనాలను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఖమ్మం జిల్లాలో తల్లాడ మండలాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ మొత్తం 7,627 మట్టి నమూనాలను తీయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పంట వైవిధ్యానికి ప్రత్యేకంగా ఉన్న సుజాతనగర్ మండలాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ 2,780 నమూనాలను సేకరిస్తున్నారు. దీనికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం ఇప్పటికే మొదలైంది. ఒకటి రెండు రోజుల్లో ఖమ్మం జిల్లాలో ప్రారంభిస్తారు. సహజంగా మే నెలలోనే మట్టి నమూనాలను సేకరిస్తారు. ఈసారి కొంత ఆలస్యం జరగటంతో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 25 శాతం వరకు లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు.
ఏడాది చివరి వరకు పూర్తి స్థాయిలో సేకరించి ఫలితాలను విశ్లేషిస్తారు. గతంలో ప్రతి 25 ఎకరాలకు ఒకటి చొప్పున మట్టి నమూనాలను సేకరించేవారు. ఈసారి కేవలం రెండున్నర ఎకరాలకు ఒకటి చొప్పున తీయనున్నారు. దీంతో పంట క్షేత్రాల సంఖ్య తగ్గి ఎక్కువ నమూనాలను సేకరించటం ప్రతీ అంగుళంలో ఉన్న మట్టి గురించి తెలుసుకునే



అవకాశం ఉంటుంది. ఫలితంగా కచ్చితమైన భూసార పరీక్షలు తెలుస్తాయి. వీటి ఆధారంగా రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. దీంతో అనవసరమైర రసాయన ఎరువుల వాడకం తగ్గి భూమి సారవంతమవుతుంది. పెట్టుబడులు తగ్గటంతో రైతులకు సాగులో కొంత వెసులుబాటు కలుగుతుంది. మట్టి నమూనాలను సేకరించిన తర్వాత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సంబంధిత నమూనా వివరాలను సాయిల్ హెల్త్ కార్డు(ఎస్‌హె చ్‌సీ) పోర్టల్ మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.

# బాలికలకు వరం.. మినీ గురుకులం

ధర్మారం: గిరిజన ఆవాసాల్లో బాలికల అక్షరాస్యతను పెంచేందుకు 1999-2000 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గురుకులాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు గిరిజన గురుకులాల్లో ధర్మారం పాఠశాల ఒకటి. మండలంలో మూడు పంచాయతీలతో పాటు కొత్తూరు, కొత్తపల్లి గ్రామాల్లో ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటంతో మండలకేంద్రంలో మినీ గిరిజన గురుకులం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్కో తరగతికి 30 మంది చొప్పున అయిదు తరగతుల్లో 150 మంది చదువుకొనే వీలుంది. అయిదేళ్ల కిందటి వరకు ధర్మారంలోని పాతబస్టాండు ప్రాంతంలోని ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకొని నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం ఉన్న స్థానిక జక్కన్నపల్లిలోని సొంత భవనంలోకి మారింది. ధర్మారం మండలకేంద్రంలోని జక్కన్నపల్లి వద్ద కరీంనగర్-రాయపట్నం రహదారి పక్కన గురుకులానికి సొంత భవనం ఉంది. విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఆట స్థలం ఉన్నాయి. స్నానాలకు వేడి నీటి వసతి ఉంది. శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నారు. అయిదుగురు ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎం, పీఈటీ ఉన్నారు. మెనూ ప్రకారం భోజనాలతో పాటు పడుకునేందుకు సరిపడా మంచాలు న్నాయి. కంప్యూటరు విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పాఠశాల ఆవరణలో బాలికలు ఆడుకునేందుకు వీలుగా జారుడు బల్ల, తిరుగుడు కుర్చీలు, ఊయలలు తదితర ఆట పరికరాలున్నాయి. చిన్నారులు అసౌకర్యానికి గురి కాకుండా అన్ని వసతులున్నాయి. ఈ విషయమై తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రవేశాలు పెంచుతున్నాం. కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నాం.

# విద్యార్థులు చదువుతో పాటు సైబర్ నేరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన పెంపొందించుకోవాలి

**- "ఖాకీ కిడ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్..**

సిరిసిల్ల , జనవరి18,(తెలంగాణ పత్రిక)సైబర్ నేరాల నియంత్రణయే లక్ష్యంగా విద్యార్థి దశ నుండి విద్యార్థులకు సైబర్ నేరలపై,ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాడమే లక్ష్యంగా "ఖాకీ కిడ్స్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఖాకీ కిడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, లైబ్రరీ చైర్మన్ సత్యనారాయణ,విద్యార్థులు,పోలీస్ అధికారులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యంమని, పోలీసు శాఖ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందని,జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా యువతకు క్రీడా పోటీలు,ఆరోగ్య శిబిరాలు,డ్రైవింగ్ లెసైన్స్, సీసీ కెమెరాల ఎర్పాటు మొదలగు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ,శాంతి భద్రతల పరిరక్షణతో పాటుగా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని తీరు అభినందనీయం అన్నారు.ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు కొంత కొంత మోసలతో ప్రజలను మోసాగిస్తున్నారని, అట్టి మోసాల బారిన ప్రజలు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్ లను ఎంపిక చేసి వారికి సైబర్ నేరాలు జరుగు విధానం,ట్రాఫిక్ నియమలపై శిక్షణ ఇచ్చి జిల్లాలో ఉన్న అన్ని కళాశాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ దుర్వినియోగం, ఆన్లైన్ మోసాలు,సైబర్ మోసాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నారు. విద్యార్థులు ఖాకి కిడ్స్ కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకి,కుటుంబ సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు మంచిని స్వీకరించి చెడుకు దూరంగా ఉండాలని, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి గార్లని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లితండ్రులకు,పుట్టున గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని,సంకల్పం, మనోబలం ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చాని అన్నారు.విద్యార్థుల జీవితంలో పదవ తరగతి పరీక్షలు మొదటి అడుగని,మార్చ్ లో నిర్వహించే పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.రాజన్న ఆలయంలో ఇటీవల జరిగిన పాప అపహరణ కేసును చాకచక్యంగా ఛేదించి రాష్ట్ర స్థాయిలో జిల్లా పోలీస్ వారు మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.తల్లిదండ్రులు, ప్రజలు పిల్లలు చెప్పితే తప్పక పాటిస్తారనే ఉద్దేశ్యంతో ఖాకీ కిడ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్లకు సైబర్ నేరాలకు జరుగు విధానం,ఎలా అరికట్టాలి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి రానున్న మూడు నెలల్లో జిల్లాలో ఉన్న అన్ని



కళాశాలలో,పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అనంతరం గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుదన్నారు.విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలలో వ్యక్తిగత గోప్యత పాటించాలని,ప్రస్తుతం ఎక్కువగా వస్తున్న డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, సోషల్ మీడియాలో వచ్చే ఉద్యోగ ప్రకటనలు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే విడియో కాల్స్ కుఫ్రాడ్, %శీశ్రీఇ% ఫ్రాడ్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూప,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్ ,ఎస్.ఐ లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయికి చాటి చెప్పిన మహానేత స్వర్గీయ ఎన్టీఆర్



**- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట రజినీకాంత్**

స్టేషన్ ఘనపూర్ జనవరి18 (తెలంగాణ పత్రిక ):తెలుగు జాతి ప్రతిష్ఠను ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్ టి ఆర్ అనిస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట రజినీకాంత్ అన్నారు.తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం వరంగల్ పార్లమెంట్ స్టేషన్ ఘపూర్ నియోజకవర్గ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్ట రజినీకాంత్ మాట్లాడుతూ యుగపురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు.ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనంఅని తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందీ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు.తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచి తెలుగుజాతి ఆత్మగౌరవం సామాజిక న్యాయం ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించి కోట్లాది మంది హృదయాల్లో కొలువైన మహానేత ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు ప్రసాద్ బాబు ఎం ధర్మారెడ్డి పిట్టల శ్రీనివాస్ మేకల రమేష్ ఎల్లయ్య గౌడ్ కొట్టే దామోదర్ అరురీ రాజు సిద్ధి రాములు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడంలో డాక్టర్స్ చిత్తశుద్ధితో పని చేయాలి

**- అర్బన్ ఎమ్మెల్యే..**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 18నిజామాబాద్ సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది.అర్బన్ నియోజకవర్గంలో ఉన్న ఏడు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు ప్రజలకు కావలిసిన చికిత్స, మందులు అందించాలని సూచించారు.అర్బన్ లో బస్తీ దవాఖానాల తీరు పైన ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు డాక్టర్స్, సిబ్బంది ఉన్నప్పటికీ దావఖనకు వచ్చే రోగులను పట్టించుకోవడం లేదని, మందులు ఇవ్వకుండా రికార్డులో మాత్రం లెక్కలు అధికంగా ఉండటం పై మండిపడ్డారు.ఈ మధ్య కాలంలో ఓ బస్తీ దవాఖాన తనిఖీ చేసిన అంశాలను గుర్తు చేసారు అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని (డి ఎం అండ్ ఏ ఓ) ను ఆదేశించారు.ప్రైమరి, బస్తీ దావఖానా సెంటర్ల డాక్టర్స్ చిత్త శు ద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు,పేదలకు అందాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు.డి ఎం అండ్ హెచ్ ఓ) రాజశ్రీ ప్రైమరి హెల్త్ సెంటర్ లో టాయిలెట్స్ మౌలిక సౌకర్యాల ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది,



స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ (డి ఎం అండ్ హెచ్ ఓ) అంజన, (డి. ఎస్. ఓ) డా. నాగరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి కట్ట మీద మట్టి పోయించిన నాయకులు



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 18.చందుర్తి మండలం బండపల్లి చెరువు కట్టమీద మట్టి పోయించి బండపల్లి, కిష్టంపేట గ్రామ ప్రజలకు సౌకర్యం గా ఏర్పాట్లు చేస్తున్నారు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.ఈ సందర్భంగా కిష్టంపేట, బండపల్లి, మాజీ ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల మాట్లాడుతూ,వర్షం పడి కట్ట మీద రోడ్డు పూర్తిగా పాడైపోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలుపగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం టిప్పర్ల సహాయంతో రోడ్డు మరమ్మత్తులు శనివారం ప్రారంభించారు .బండపల్లి, కిష్టంపేట గ్రామస్తులు ఆది శ్రీనివాస్ కి మరియు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి, సత్తి రెడ్డి, నాగిరెడ్డి,కిష్టంపేట, బండపల్లి ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల, కిష్టంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వుగిలే శ్రీనివాస్,నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, మ్యాదరి లచ్చయ్య,పోతుగంటి రంజిత్,భూమాండ్ల కొమురయ్య,భైరగోని గోపీ,పోతుగంటి రఘుపతి,పుల్లూరి జేలెందర్, గ్రామస్తులు, పిట్టల రమేష్, వాసల నర్సయ్య, మొకానపెల్లి సంజీవ్,గడ్డం రమేష్, మ్యాదరి రాములు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 18.చందుర్తి మండల కేంద్రంలో (టీఎస్ యుటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించారు. మండల మానవ వనరుల కేంద్రంలో ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొలిగె శంకరయ్య మాట్లాడుతూ,ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న సర్వీస్ పర్సన్స్ గౌరవ వేతన బడ్జెట్ను త్వరగా విడుదల చేసి హెచ్ఎంల అకౌంట్లో జమ అయ్యేలా చూడాలని, పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డి.ఏ. లను ప్రకటించి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయుల వేతన సవరణ చేయాలని, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే



పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముకేశ్ , నరేష్, రవికుమార్, బాలకిషన్, దేవరాజు. రమేష్, తిరుపతి లు పాల్గొన్నారు.

## 'ఆదర్శ'ప్రవేశాల కు ఆన్లైన్ లో దరఖాస్తులు

**- ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 18: స్థానిక ఆదర్శ పాఠశాల లో 6వ,తరగతి 100 సీట్లకు,7,8,9,10 తరగతుల ఖాళీ సీట్ల కు ఫిబ్రవరి 28 లోగా అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఇ డబ్ల్యూ ఎస్,పిహెచ్ సి విద్యార్థులు ఫీజు రూ. 125 , జనరల్ కేటగిరి బాలబాలికలు రూ. 200 చెల్లించాల పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 3 న, ఉంటుందని తెలిపారు.

## బ్యాంకులు భద్రత చర్యలను పటిష్టపరుచుకోవాలి...

**- ఏటూరు నాగారం ఎస్పీ శివ ఉపాధ్యాయ**

ఏటూరునాగారం జనవరి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారుల తో లావా దేవీలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఆయా బ్యాంకులు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకులను ఆకస్మాత్తుగా సందర్శించారు. బ్యాంకు పరిసర చుట్టు ప్రాంతాలను . బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్ అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు. లాకర్లు పనిచేస్తున్నాయా లేదా. పటిష్టంగా ఉన్నాయా లేదా. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలోసరిచూసుకోవాలి. రుణగ్రస్తులు. తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వ లు పర్యవేక్షణ చేస్తూసరిచూసుకోవాలన్నారు. ఏటీఎంలో వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని. తెలిపారు. అనునిత్యం అలర్ట్ గా ఉండాలని సూచించారు.పోలీస్ శాఖ అనునిత్యం తమకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని. బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తుతే పోలీసు శాఖ వారికి సమాచారం భద్రత చర్యలను కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. నిత్యం ప్రజారక్షనే ద్యేయంగా. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ. తమ ప్రాణాలు పణంగా పెట్టి భద్రత కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే . పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై తాజుద్దీన్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కు అందజేత



చందుర్తి మండలం జనవరి 18.చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కేశవేణి కొమురయ్య కి 20 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కు మంజూరు కావడంతో, మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు కేశవేణి కొమురయ్య మాట్లాడుతూ, చెక్కు మంజూరుకు కృషిచేసిన కిష్టంపేట కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, కిష్టంపేట, బండపల్లి ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల, కిష్టంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వుగిలే శ్రీనివాస్,నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పోతుగంటి రఘుపతి,పుల్లూరి జేలెందర్, గ్రామస్తులు, పిట్టల రమేష్, వాసల నర్సయ్య, మొకానపెల్లి

## మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష

వేములవాడ, జనవరి 18,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ సర్కిల్ పరిధిలోని బోయినపల్లి , వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నెల లో వివిధ సందర్భాలలో జరిపిన వాహనాల తలఖీల లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 32 మంది డ్రైవర్ల పై చార్జి షీటు దాఖలు చేసి ఈరోజు వేములవాడ కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా, వారిలో ఇద్దరికీ ఐదు రోజులు జైలు శిక్ష ,జరిమానా, ఇద్దరికీ రెండు రోజులు చొప్పున జైలు శిక్ష , జరిమానా మిగతా 28



మందికి జరిమానా విధించిన న్యాయమూర్తి. మొత్తంగా 64000 జరిమానా విధించడం జరిగింది. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసుల్లో పదిమందిని న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి 1000 చొప్పున 10,000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని వేములవాడ రూరల్ సిఐ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం గారూ... మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారని మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారన్నారు.ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143


# తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

## - బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు, పిఎసిఎస్. డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కల్లి బొల్లి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ఖరీఫ్ సీజల్ లో పండించిన వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, క్వింటాకు 500రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి, మొదలు అమ్ముకున్న రైతులకు రెండు, మూడు లారీ లోడులకు మాత్రమే బోనస్ వెను వెంటనే ఖాతాల్లో జమ చేశారు. తదానంతరం అమ్ముకున్న రైతులకు ఇప్పటి వరకు బోనస్ పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా రేషన్ కార్డులలో కూడా చాలా జాప్యం జరుగుతుందని, గత బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ఇప్పుడు పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు దొందు దొందేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బతుకులు మారుతాయాని నమ్మి, కాంగ్రెస్ ప్రభుత్వనికి ఓట్లేసి మోసపోయామని అంటున్నారని, ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం. అది కొంత మందికే పరిమితం చేసిందని, పూర్తిగా రైతులకు రుణమాఫీ కాలేదని, రేషన్ కార్డు, కరంట్ బిల్లు, ఆధార్ కార్డు, తీసుకొని, కరంట్ ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్ చుట్టూ విరామం లేకుండా తిరిగిన లాభం లేకుంట పోయిందని ప్రజలు వాపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాధలు పట్టించుకోని సకాలంలో అన్ని హామీలను నెరవేర్చాలని, లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే తూతూ మంత్రంగా సర్వేలు చేపడుతున్నారని, ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రజలు ఎద్దేవ చేస్తూ.. ప్రశ్నిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అయన హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరం




## - ఆర్య వైశ్య మహా సభ

వేములవాడ, జనవరి 18 తెలంగాణ దినపత్రికశ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏసియన్ వాస్కులర్ హాస్పిటల్ లి హైదరాబాద్ గారి సహకారం తో. రేపు ఉదయం. 10.00 గ. నుండి మధ్యాహ్నం. 3.00గ. వరకు.వేములవాడ మరియు చుట్టు పక్కల గ్రామాల వారు ఇట్టి శిబిరం లో పాల్గొని దాదాపు 5 వేల రూపాయల పరీక్షలు ఉచితంగా పొందగలరు... మీ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం కనుగొని ఆరోగ్యంగా ఉండగలరని మీ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం. అధ్యక్షులు. కృషి రత్న.. బుస్స శ్రీనివాస్ మరియు ఫుడ్ కమిటీ చైర్మన్ బుస దశరథం కార్య వర్గం..వేములవాడ..... ఒక ప్రకటనలో తెలిపారు

# 13 ఏళ్ల బాలున్ని బండరాయితో కొట్టి చంపిన దుండగులు

- బాలుని తల,మర్మాంగాల వద్ద బలంగా గాయపరచడం వల్ల ఘటనస్థలిలోనే మృతి
- క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ లతో దుండగుల కోసం గాలింపు
- ఘటనస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 18:- అత్యంత కిరాతకంగా 13 సంవత్సరాలు గల బాలుని బండరాయితో తలభాగం మరియు మర్మాంగాలపై మోది అత్యంత దారుణంగా చంపేసిన ఘటన నిర్మల్ జిల్లా పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్యాల గ్రామంలో శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. నిర్మల్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన అడిగెల ప్రశాంత్ (13) అలియాస్ రిషి అనే బాలుని అతి కిరాతకంగా దుండగులు హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మరియు గ్రామస్తుల సమాచారం మేరకు చిట్యాల గ్రామ శివారు ప్రాంతంలోని చింతల చెరువు ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగి ఉంటుందని ఊరి జనం అంటున్నారు. శనివారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన కొందరికి బాలుడి మృతదేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి శనివారం ఉదయమే చేరుకొని వివరాలు సేకరించే పనిలో పడ్డారు అదే సమయంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల నేతృత్వంలో క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లను వెంటనే రప్పించారు. ఘటనా స్థలం వద్ద క్లూస్ టీం పోలీసులు వేలిముద్రలను ఇతరత్రా ఆణవాళ్లను గుర్తించారు. డాగ్ స్క్వాడ్ బృందం వారు నిందితుల పరారీ ఎటువైపుగా వెళ్ళిందో కనుక్కునే ప్రయత్నంలో భాగంగా గ్రామంలోని పంచాయతీ భవనం వరకు వెళ్లి ఆగిపోయినట్లు సమాచారం తెలుసుకున్నారు. ఇదే విషయమై జిల్లా ఎస్పీ జానకి షర్మిల మృతదేహం వద్ద రోదిస్తున్న మృతిని తల్లిని విచారించగా ఎప్పుడు కలివిడిగా ఉంటాడే తప్ప ఎలాంటి వెళ్లలేదని మరియు ఇలాంటి విషయమైనా తప్పకుండా తనకు చెప్పే వెళ్తాడని చెప్పుకొచ్చింది. అలా ఎస్పీ తల్లిని విచారిస్తున్న క్రమంలో అంతకుమించి తనకు ఏమీ తెలియదని అంటూ ఉండడం వల్ల అసలు ఇంత దారుణానికి ఒడిగట్టాల్సిన అవసరం ఎవరికి వచ్చింది అనే కోణంలో పోలీసులు గ్రామంలో ఉన్నటువంటి సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులను విడిచి పెట్టే ప్రసక్తే లేదని పోలీసులు చెప్పుకొస్తున్నారు. కాగా మృతి చెందిన ప్రశాంత్ తండ్రి గత కొంతకాలం కిందట చెరువులో మునిగి చెడిపోయాడు కాగా ఇంట్లో తల్లి కొడుకు ఉంటున్నారు. ప్రశాంత్ స్థానిక చిట్యాల గ్రామంలో







ఉన్నటువంటి కల్లుబట్టిలో పనిచేస్తున్నట్లు సమాచారం. కాగా శుక్రవారం సాయంత్రం అక్కడ పని ముగించుకుని ఇంటికి వెళ్ళాడా లేక ఆ తర్వాత ఏమైంది అనే కోణంలో పోలీసులు ముమ్మరంగా విచారణ జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి దారుణాలకు ఒడిగట్టే నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఖరాఖండిగా నిర్మల్ జిల్లా పోలీసులు తెలిపారు.

# పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక:జనవరి 18: ఆళ్లపల్లి మండలం:మండలంలోని పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి19మంది లబ్ధిదారులకు.(1902204) రూపాయలు మంజూరు అయినాయని సీఎంఆర్ఎఫ్ (450000)రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు మా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ వస్తున్నామని తెలిపారు గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పరిపాలనలో దోచుకొని దాచుకోవటమే సరిపోయిందని కుంభకర్ణులు లాగా లక్షల కోట్ల దోపిడీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఎద్దేవా చేశారు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతు భరోసా పథకం కింద సాగులో ఉన్న భూములు అన్నిటికీ ఎకరాకు 12,000 అమలు చేస్తుందని తెలిపారు ఆళ్లపల్లి మండలంలో కస్తూరిబా ప్రహరీ గోడ పనులను ఎలా జరుగుతున్నాయని అధికారులని కాంటాక్ట్ ని అడిగి తెలుసుకున్నారు త్వరగా పనులు పూర్తి చేసే విధంగా చూడాలని కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు పినపాక నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటిని మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే మా యొక్కధ్యేయం అని అన్నారు కొత్త రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులు అందరికీ రానున్న రోజుల్లో అందించడం జరుగుతుందని సూచించారు



మండలంలోని అధికారులు అందరూ సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలంలో జరిగేటి భూమి సర్వే ఇందిరమ్మ ఇల్లుసర్వేలకు పారదర్శకంగా చేయాలని అధికారులకు తెలిపారు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు ఏ బాధ వచ్చినా నాకు తెలియజేయాలని మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వివి శకుంతల,ఎంపీడీవో ధారావత్ శ్రీను,ఎంపీఓ సీతారామరాజు,డాక్టర్ సంఘమిత్ర, ఆళ్లపల్లి స్టేషన్ ఎస్ఐ ఇ రతీష్, ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య, మండల నాయకులు,తాళ్లపల్లి వెంకన్న,కేక్కర్ల సునీత,మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య, పెండకట్ల పాపారావు,కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్,బూర్గ రవి,భరత్,రాము, సుతారి



కృష్ణ,సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గుడుంబా కేంద్రాలపై దాడులు

కేసముద్రం ప్రతినిధి, జనవరి 18( తెలంగాణ పత్రిక)గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ణి తండా, అమీనపురం, ఎన్ టి ఆర్ నగర్, బ్రహ్మం గారి గుడి తండా, గ్రామాల్లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 1 కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది, 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.అరెస్టు చేసి కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేయటం జరిగింది...వారి వివరాలు1) నూనె ముత్తమ్మ, బ్రహ్మంగారి గుడి తండా, 2) బానోతు నిర్మల, బ్రహ్మంగారి గుడి తండా.ఈ దాడులలో గూడూరు సి ఐ భిక్షపతి, గూడూరు ఎస్సై రాజేశ్వరి మరియు సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, మల్లికార్జున్ పాల్గొన్నారు. ప్రజలకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి



సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా



రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న ఐడి సిఎంఎస్ చైర్మన్ బాదావత్ తారాచంద్ నాయక్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 18నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహ ప్రతిష్టాపన,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐడిసిఎంఎస్ చైర్మన్ బాదావత్ తారాచంద్ నాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలు తేలియజేశారు. రాజకీయంగా, సినీ నటుడిగా,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ప్రజల కోసంమే పాటుపడిన వ్యక్తి అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కలగిరి శ్రీనివాస్ రావు , బాగా రెడ్డి , అనంతరెడ్డి , రాజా కిషన్ రావు , గోపాల్ , నగేష్ , గోవర్ధన్ , రామా గౌడ్ , మోహన్ , నర్సారెడ్డి , భాస్కర్ రెడ్డి, బలారాం, మరియు వివిధ వర్గాల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## - రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

(పటాన్చెరు తెలంగాణ పత్రిక జనవరి18)ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సందీప్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా సందీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ...

- ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భూమి పూజ



వేములవాడ, జనవరి18,(తెలంగాణ పత్రిక)అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ప్రజాపాలన సమయంలో పెట్టుకున్న దరఖాస్తులను ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు వస్తూ ప్రత్యేక కోట కింద ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయడం జరుగుతుందని విప్ స్పష్టం చేశారు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా ఆయా ఆఫీసుల్లో దరఖాస్తు చేసి పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కాన్సెప్టే పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడ మేనని పేర్కొన్నారు. అధికారులు ఎవ్వరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదనీ, సర్వే, గ్రామ, వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణనను చేపట్టడం జరిగిందని విప్ చెప్పారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మేలైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతామని ప్రకటించారు. తాను కూడా 21 నుంచి నిర్వహించే సభల్లో పాల్గొంటాననీ తెలిపారు. మోడల్ హౌసును వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టి మన ప్రాంత ప్రజలకు నమూనాగా చూపెట్టాలనీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పి.డి.గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎమ్మార్వో మహేశ్, ఎంపీడీవో ఎన్ మల్హోత్రా, హౌసింగ్ డిఈలు భాస్కర్, ముజఫర్, ఎంపీడీవోలు శ్రీనివాస్,ఎన్ మల్హోత్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ...




తెలంగాణ పత్రిక ప్రతినిధి 18 మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గండీడ్ లో మండల విద్యాధికారి శ్రీ ఆర్.జనార్ధన్ నూతన సంవత్సర క్యాలెండర్-2025 మరియు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం టి.ఎస్.యు. టి.ఎఫ్ గండీడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంట శ్రీనివాస్ మరియు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సార్ మరియు సుజాత మేడం కోశాధికారి ఏ.గోవింద్ సార్ సీనియర్ ఉపాధ్యాయులు ఎల్.ఎఫ్.ఎల్.హెడ్మాస్టర్ సేవియా నాయక్ సార్ గారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కృష్ణవేణి పవర్ మేడం, శ్రీమతి తిరుపతమ్మ మేడం శ్రీ ప్రశాంత్ కుమార్ సార్ మల్లికార్జున్ సార్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం...




- అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 18శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం పుష్యమాసం కృష్ణపక్షం హేమంత రుతువు పంచమి శనివారం జనవరి 18వ తేదీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శనివారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. దేవాలయంలోని శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు, పలువురు ప్రముఖులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# మళ్లీ నిరాశ మిగిలింది....

- పేద ప్రజలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదు
- అధికారులు పూర్తి గా వివరాలు సేకరించి అర్హులైనటువంటి వారికి రేషన్ కార్డు మంజూరు చేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేయాలి
- పూర్తి వివరాలు సేకరించకుండా రేషన్ కార్డ్ లిస్ట్ ఫైండ్ అవుట్ ఎలా చేస్తారు




వట్టిపల్లి. సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 18ఎంతో ఆశతో ఎదురు చూసిన పేదలకు నిరాశే మిగిలింది గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది పేద ప్రజలకు రేషన్ కార్డు లేకుండా పోయింది కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్న రేషన్ కార్డులు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలింది ఎంతో మంది గ్రామస్థాయిలో ప్రజలు రేషన్ బియ్యం పై ఆధారపడి జీవనాన్ని సాగిస్తుంటారు ఒక్కో గ్రామంలో సుమారుగా 200 నుంచి 300 కు దగ్గర్లో రేషన్ కార్డ్ అప్లికేషన్స్ రాగ అందులో కేవలం తూతూ మంత్రంగా కేవలం 20 నుంచి 30 మధ్యలో రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎన్నుకోవడం సరికాదు గ్రామాలలోని సర్పంచులు గాని ఎంపిటిసిలు గాని మరియు వార్డ్ మెంబర్లు గానీ మున్సిపాలిటీలలో కౌన్సిలర్లు గాని ఏమైనా చొరవ చూపించి కేవలం వారికి కావాల్సిన వారికి మాత్రమే రేషన్ కార్డులు నేమ్ లిస్టులో రావాలని అధికారులకు ఏమైనా ఒత్తిడి చేశారా?అలా ఒత్తిడి చేసినట్లయితే పేద ప్రజలు ఏం కావాలి ?గ్రామ సభల్లో ఎన్నిసార్లు మొత్తుకున్నా ఇప్పటివరకు మార్పు లేదు ప్రజాపాలన సర్వేలో కూడా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలు ఎన్నో కులగనలలోనూ మొరపెట్టుకున్న పేద ప్రజలు అయినా కావాల్సిన వారికి మాత్రమే రేషన్ కార్డులు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమగ్ర సర్వే చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చే విధంగా చూడాలి

# రేషన్ కార్డుల అర్హులు వెయ్యిలలో అర్హత జాబితా 126 మాత్రమే?

- ఆందోళన చెందుతున్న గంభీరావుపేట పట్టణవాసులు
- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను ఎంపీడీవో రాజేందర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 18రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వైట్ రేషన్ కార్డ్ అర్హులు వెయ్యిలలో ఉండగా అర్హత జాబితా మాత్రం 126 రావడంపై ఉన్నత అధికారులను వివరణ అడగగా పైనుండి కేవలం 126 మందితో కూడిన లిస్ట్ రావడం జరిగిందని వీరి వివరాలను మాత్రమే సేకరించాలని ఆదేశించినట్లు వారు చెప్పరు ఏ ప్రతిపాదికన అర్హులను గుర్తించారో తెలియదు వైట్ రేషన్ కార్డు ఉండాలని ప్రజలు ఎంతో ఎదురుచూస్తు ఉన్నప్పటికీ 126 మంది పేర్లు రావడంతో వచ్చే గ్రామ సభలో తీవ్ర దుమారం రేపనుంది. అర్హులు వేల సంఖ్యలో ఉంటే లబ్ధిదారుల పేర్లు మాత్రం 126 ఉండడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది ప్రజా పాలన లేదా కుల గణన ప్రకారం అర్హులను గుర్తించి ఉన్నత అధికారులు ఇవ్వాల్సిన అవసరం ఉంది గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు తక్కువ పేర్లు రావడంతో అధికారులు కూడా సర్వే చేయడానికి వెనక అడుగు వేస్తున్నట్టు సమాచారం వేల సంఖ్యలో లబ్ధిదారులు ఉంటారనుకుంటే లిస్ట్ మాత్రం ఇలా రావడం తమకు కూడా ఆందోళన కలిగించిందన్నారు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సర్వే కొనసాగిస్తామని ప్రభుత్వపరంగా మళ్లీ ఏదైనా మాకు ఆదేశాలు వస్తే దాని ప్రకారం ముందుకు వెళ్తామని రాజేందర్ తెలిపారు

# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...

- ప్రక్క గ్రామాల వారిని కూడా ఫ్యాక్టరీలోకి అనుమతించని యాజమాన్యం
- అదానీ సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణలో
- రాపోలు నవీన్ హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు
- అదనపు కలెక్టర్లకు 330 లికిత పూర్వక దరఖాస్తులు
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 18 స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ఊరుకునేది లేదని హుజూర్నగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు రాపోల్ నవీన్ అన్నారు. శనివారం అదానీ సిమెంట్ పరిశ్రమ వద్ద ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. జాన్ పహాడ్ దర్గా పరిధిలోని గణేష్ పహాడ్ వద్ద 2001లో చాణిక్య సిమెంట్ పేరిట ఏర్పరిచేసిన పరిశ్రమను ఆపై పెన్నా గ్రూప్ కొనుగోలు చేసి పెన్నా సిమెంట్స్ గా మార్పు చేసింది. ఇటీవల ఈ కర్మగారాన్ని ఆదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. సూర్యపేట జిల్లాలలో విస్తరించి ప్రస్తుతం ఉన్న గనులకు అదనంగా మరో 304 హెక్టార్ల లో సున్నపురాయి వెలికి తీసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, పి. రాంబాబు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలైన గణేష్ పహాడ్, శూన్యపహాడ్, మహంకాళి గూడెం, జాన్ పహాడ్, కల్మేట తండా తదితర గ్రామాల నాయకులు ప్రజలు, పర్యావరణ వేత్తలు, ఎన్జీవోస్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బిఆర్ ఏస్ నాయకులు రాపోలు నవీన్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పడం మంచిదే కానీఅదానీ లాంటి పెద్ద సంస్థ సిమెంట్ ఫ్యాక్టరీని టేక్ ఓవర్ చేయటం, గనుల విస్తరణ చేపట్టడం ఆమోదయోగ్యమైనప్పటికీ, మొట్టమొదట కర్మాగారం ఏర్పాటు చేసిన సందర్భంలో ఇచ్చిన హామీలే ఇంతవరకు నెరవేర్చలేదని, స్థానికులకు అరకొర ఉద్యోగాలతో



సరిపెట్టారని, సరైన వేతనం, సదుపాయాలు కల్పించడంలో గత యాజమాన్యాలు విఫలమయ్యాయని ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రతిసారి కల్లబొల్లి మాటలు చెప్పే యాజమాన్యం, ఆ పైన వాటిని నెరవేర్చకపోగా, కర్మాగార పరిసర ప్రాంతాల ప్రజలను ఫ్యాక్టరీ ఎవరిని అనుమతించే పరిస్థితి ఉండదని ఆరోపించారు. స్థానికులు దుమ్ము ధూళి తిని ఆ వాసనతో అనారోగ్య పాలవుతుంటే ఫ్యాక్టరీ వల్ల నష్టపోయేది స్థానికులేనని . సి ఎస్ ఆర్ నిధులు పరిసర గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలని నిరుపేదలైన విద్యార్థులకు ఉచితంగా పై చదువులు చదివించాలని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని గత యాజమాన్యాలలా కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధిలో, స్థానికుల ఉపాధి కల్పనలో అదానీ యజమాన్యమైన చొరవ చూపాలని గతంలో లాగే మాట తప్పితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యావరణవేత్తలు, ఎన్జీవోస్ స్థానికులు విస్తరణకు సానుకూలంగా లేక కొంతమంది గొడవకు దిగారు కొంతమంది అనుకూలం వ్యక్తం చేశారు. అనంతరం దాదాపు 330 లిఖిత పూర్వక దరఖాస్తులు అందజేశారు. కర్మాగారం జి. యం. సుబ్బు లక్ష్మణన్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయి లో సహకరిస్తామని హామీ ఇచ్చారు. లగచర్ల సంఘటన దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ రెండు సార్లు వాయిదా పడ్డ ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి అలా జరగకుండా రెండు జిల్లాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తారన్న అనుమానం ఉన్న వారిని ముందస్తు అరెస్టులు చేశారు. పరిసర గ్రామాలలో భారీగా పోలీసులు మోహరించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఈ ఈ విజయలక్ష్మి, పలు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# దప్పుతో దరువు వేద్దాం హక్కులను సాధిద్దాం

-హలో మాదిగ చలో హైదరాబాద్..
-లక్ష డబ్బులు... వేయి గొంతులు సభకు తరలిరావాలి..
-ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు..



మఠంపల్లి, జనవరి 18,(తెలంగాణ పత్రిక)హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు.శనివారం మఠంపల్లి లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణన్న నాయకత్వంలో దండోరా సమాన హక్కుల కొరకు పయనమై మానవ హక్కుల దండోరా వేసింది. సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.ఆయన వెంట ఎం జె ఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, మండల నాయకులు పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు ఉన్నారు.

# జనవరి 25 నుండి జరుగు సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ, మహా సభలను జయప్రదం చేయండి....

-బోయినిపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదలచేయడం జరిగింది.
-బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ తరపున కార్మిక వర్గాలకు పిలుపు.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయి.25న సంగారెడ్డిలో జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర సిపిఎం పార్టీమహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ మండల నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్, మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి భవిష్యత్తులో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు ఈ సభ వేదిక అవుతుంది. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచిపెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరుగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా విభజించి కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులు తమ హక్కుల కోసం నిరసన వ్యక్త పరచకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ వారి హక్కులను కాలరాసే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యహరిస్తుంది. అలాగే మహాసభలో రైతులు, మహిళా కార్మికులు, విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు వేదిక అవుతుంది. ఈ మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, అలాగే రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రము. అగ్ర నాయకులు పాల్గొనడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కార్మిక వర్గం, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరియు కార్మికులు రాజనర్సు, కదుదుల రవి, గూడ లచ్చిరెడ్డి, అలువల అంజయ్య , అల్వాల నాంపల్లి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు కాంగ్రెస్ నాయకులు వార్నింగ్

-సత్యమన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదే లేదు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాట్లాడిన మాటలు ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన య్యక్తం చేశారు. చొప్పదండి నియోజకవర్గం .ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అన్న గురించి మాట్లాడే అర్హత నీకు లేదు రవిశంకర్,అని హెచ్చరించారు ఖబర్దార్ రవిశంకర్, అనంతపల్లి గ్రామం గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏమి అభివృద్ధి చేయలే కాని మా కాంగ్రెస్ పార్టీ సత్యమన్న గెలిచిన సంవత్సరంలో మాకు నల్లగొండ వరకు డబల్ రోడ్డు శాంక్షన్ ఐమాక్స్ లేట్లు అలాగే పలు అభివృద్ధి పనులు అనంతపల్లి గ్రామానికి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జాగిరి వెంకటేష్,అల్వాల ధర్మయ్య, యమ జనార్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతిని కుటుంబాన్ని పరామర్శించిన..

-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన కంబాల లచ్చయ్య, కుమారుడు కంబాల రాజు గత మూడు రోజుల క్రితం మరణించడంతో పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ .ఈరోజు ఉదయం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని బాధపడ్డారు ఎంతో భవిష్యత్తు కలిగి ఉన్న కంబాల రాజు, చిన్నతనంలోనే ఇలా జరగడం దురదృష్టమని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఇలాంటి సమయంలోనే మనోధైర్యంగా ఉండాలని ఏ లోకంలో ఉన్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేస్తూ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి

# ఎం ఆర్ పి ఎస్ మఠంపల్లి గ్రామ కమిటీ ఎన్నిక



మఠంపల్లి, జనవరి 18,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామ కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. గ్రామ శాఖ గా అధ్యక్షుడు కురాకుల సైదులు, ఉపాధ్యక్షుడుఆరాల అంజి,అధికార ప్రతినిధి దైదాశౌరి,ప్రధానకార్యదర్శి:పల్లెపంగురాధాకృష్ణ,కార్యదర్శిమం గలపల్లి సుధాకర్,సహాయక కార్యదర్శి తుపాకుల శ్రీను,సంస్కృత కార్యదర్శి ఆరాల జోజి,ప్రచార కార్యదర్శి విజయ్,మంగళంపల్లి ఏసుబాబు ఈయొక్క సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. గౌరవసలహాదారులు గా ధైదా రాయేలు, ఆరాల సైదులుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సంస్కృత మండల అద్యక్షుడు సత్తరపు శివ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కురాకుల నర్సయ్య,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులుకొమ్ము సైదులు ,కొత్తపల్లి కృపానందం,వస్కుల జయరాజు ఆరాల నాగరాజు, కస్తాల మట్టయ్య,ఆరాల వీరాస్వామి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణం కోసం కోటి 15 లక్షల నిధులు కేటాయించిన

-కేంద్ర హెూ%శీ% శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈరోజు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బోయినిపల్లి మండలంలో ఉన్న 23 గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కోసం కోటీ 15 లక్షల రూపాయల నిధులు కేటాయించిన సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,కి పాలాభిషేకం చేయడం జరిగినది, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు, బిజెపి మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి పాటుపడేది బీజేపీ ప్రభుత్వం అని, దేశాభివృద్ధి లో గ్రామాల అభివృద్ధి కీలకం కాబట్టి కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వినియోగిచుకొని దేశాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో బీజేపీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారీ, బొంగాని అశోక్ గౌడ్, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, రాజురి కిరణ్, కళ్యాణం అనిల్, సింగరి వెంకటేష్, గంగాధర్ చారి, అనిల్, సాయికుమార్, రాజేశం, మెరుపుల గంగాధర్, రామానుజం, ధర్మేందర్, అజయ్, ప్రశాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొరేం గ్రామంలో ఈరోజు రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ , ఆదేశాల మేరకు బోయినిపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్, ఆధ్వర్యంలో కోరేం ప్రాథమిక పాఠశాల యందు మహిళా సిబ్బంది (పింకీల్యాదవ్) ద్వారా బోయినిపల్లి మండల పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థిని విద్యార్థులకు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది 100 డైల్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో 100 డైలు మరియు ఎవరైనా ఆకతాయిలు ఏడిపిస్తే షీ టీం నెంబర్ 8712656425 కి గాని ఫోన్ చేయమని విద్యార్థులకు తెలపడం జరిగింది.

# హైదరాబాదులో లక్ష డబ్బులు- వేలగొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 17సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేరీగా మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పొట్టేపంగు సతీష్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు మీసాల చంటి మాదిగ,ప్రధాన కార్యదర్శి తేళ్ళ గోపి మాదిగ,కోశాధికారి పోలే మురళి మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏండ్లగా సుదీర్ఘగా పోరాటంలోఎన్నోఒడిదుడుకులు,ఎన్నోఅవమానాలుఎదుర్కొన్ని,ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో ఎన్నో ఏండ్ల నుంచి దాని ప్రతి ఫలం అనుభవిస్తున్న మన మాల సోదరులు వర్గీకరణను అడ్డుకోవటం కోసం ఎన్నో ఎత్తులు వేస్తూ అధికార బలం,అంగబలం తో వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు మందకృష్ణ మాదిగ తలపెడుతున్న ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు-వేలగొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని యువకులు పెద్దలు మాదిగ జాతి బిడ్డలు పెద్ద ఎత్తున కదిలి రావాలని మన డప్పు చెప్పులతో హైదరాబాద్ మహానగరం దద్దరిల్లిపోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎం జె ఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ పుట్టె పొంగు వీరబాబు రెడపంగు లజర్ పొట్టేపంగు సైదులు తేళ్ళ విజయ్ నాగేష్ లక్ష్మణుడు రవి వీరబాబు నాగరాజు శ్రీకాంత్ వెంకన్న పుష్పరాజు జకర్ యువకులు మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి

-తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుర్రం నర్సయ్య,



కొడిమ్యాల జనవరి 19.(తెలంగాణ పత్రిక).కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ చౌరస్తాలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ కొడిమ్యాల మండల అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు మండల అధ్యక్షులు గుర్రం నరసయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నట వీరుడు నట ధీరుడు.. ఇది అందరూ ఒప్పుకునే విషయం ప్రతి తెలుగు వాడూ బయటికి వచ్చి..నేను తెలుగు వాడిని అని చెప్పుకొనే ధైర్యం కల్పించాడు.తెలుగు దేశం పార్టీ పెట్టి పేద ప్రజలకు అండగా నిలిచాడు.రాజకీయ పార్టీ పెట్టి అందరికీ అండగా నిలిచాడు.పేద వాడి ఆకలి బాధ తెలిసిన అన్న ఎన్టీఆర్.మహిళలకు అన్నగా అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్.ఎన్టీఆర్ అంటే యువతకు ఆదర్శం.అందరి గుండెల్లో నిలిచే నిత్యామృతంగా మారాడు ఎన్టీఆర్.రాజకీయంగా ఆయన తెచ్చిన ఎన్నో పథకాలు ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి.తాలుకాల నుంచి మండలాలు ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆర్. 2 రూపాయలకే రేషన్ బియ్యం అందించిన ఘనత కూడా ఎన్టీఆర్?దే. చెన్నై నగరానికి కూడా నీళ్ళ ఇచ్చి భగీరథుడు అయ్యాడు.కూడూగుడ్డ సిద్ధాంతంతో సొంత ఇల్లులు అందించాడు.ఎంతోమంది నాయకులను తయారు చేశాడు ఎన్టీఆర్.ఎప్పటి వరకు ఒకే కోవలో వెళ్తుంటే.. రాజకీయ విధానాలను మార్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. ఆయన శివైకం అయ్యి 29 ఏళ్లు గడిచినా.. ప్రజల గుండెల్లో బ్రతికే ఉన్నారు. అన్నారు.ఇట్టి కార్యక్రమములో తెలంగాణ తెలుగుదేశం పార్టీ కొడిమ్యాల మండల అధ్యక్షులు గుర్రం నర్సయ్య, తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సెక్రటరీ గజ్జెల కరుణా చారి, దీకొండ గణేష్, గుర్రం మల్లేశం గౌడ్, వెంకన్న. రాజు. నరేష్ మచ్చ బలరామ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కు అందజేత...



చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక. జనవరి 18.చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కేశవేణి కొమురయ్య కి 20 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కు మంజూరు కావడంతో, మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు కేశవేణి కొమురయ్య మాట్లాడుతూ, చెక్కు మంజూరుకు కృషిచేసిన కిష్టంపేట కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, కిష్టంపేట, బండపల్లి ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల, కిష్టంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వుగిలే శ్రీనివాస్,నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పోతుగంటి రఘుపతి,పుల్లూరి జేలెందర్, గ్రామస్తులు, పిట్టల రమేష్, వాసల నర్సయ్య, మొకానపెల్లి సంజీవ్,గడ్డం రమేష్, మ్యాదరి రాములు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**-ప్రతికుటుంబానికి సంబంధించిన సమాచారం పక్కాగా పరిశీలన చేయాలి**
**-నిజమైన అర్హులను గుర్తించడం- నిష్పక్షపాతంగా పని చేయడం -అధికారుల బాధ్యత**
**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 18:– ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. శనివారం కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదుచేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఆస్పత్రిలోని అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. డ్రగ్స్ స్టోర్ రూమ్ ని పరిశీలించి గడువు తీరిన మందులను వెంటనే తీసివేయాలని రికార్డులలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం పౌర సేవా కేంద్రం, మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ అజీజ్, తదితరులు ఉన్నారు.

# ఈ నెల జనవరి 25,26,27,28 తేదిలలో సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ పిలుప**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 18ఆలేరు పట్టణంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రదర్శన బహిరంగ సభ పోస్టర్లను శనివారం రోజున మండల పార్టీ ఆఫీసు లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ మాట్లాడుతూ..నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం,రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 25,26,27,28 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు.నాటినుండి నేటి వరకు సిపిఎం పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు.గత పది సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల్లో స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు, లౌకిక విధానం,ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు,ఆలేరు సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శ వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,జూకంటి పౌలు,నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్ ,దాసి శంకర్,మండల కమిటి సభ్యులు సంగీ రాజు, మిట్ట శంకరయ్య,అందే అంజయ్య,చౌడబోయిన యాదగిరి, కేతావత్ లక్ష్మి, జాలపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నేడు డీఎస్సీ 2024 ఉపాధ్యాయ సదస్సు...

**-భారీగా హాజరై విజయవంతం చేయాలి.టి పి టి ఎఫ్**



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 18: మానుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నేడు టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే 2024 డిఎస్సి నూతన ఉపాధ్యాయుల సదస్సుకు తరలి రావాలని ఆ సంఘం మండల అధ్యక్షులు యాకయ్య,జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ టీచర్స్ కు పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం స్థానిక ఎమ్మార్సీ ఆఫీస్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యా రంగ సమస్యలపై కొత్త ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండటానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సదస్సులో ముఖ్య అంశాలపై ప్రముఖులు నరసింహారెడ్డి,ఎం. శ్రీనివాసులు ప్రసంగిస్తారన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో శ్రీరామ్ ప్రవీణ్ కుమార్, సంపత్ రెడ్డి, మధుసూదన్, కరుణాకర్,ప్రవీణ్,శ్రీనివాస్, ఉమా రాణి, ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ -నాయకుల దాడిని ఖండించిన బి.ఆర్ఎస్ నాయకులు**



కొడిమ్యాల జనవరి 18. తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసి పాత్రికేయులతో మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, పార్టీ మండల ఉపాధ్యక్షులు రొడ్డ శరత్,రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ బండపల్లి అంజన్ కుమార్,పలువురు నాయకులు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటికి దాడికి యత్నించిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో బావ ప్రకటన స్వేచ్ఛ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన విషయాన్ని గుర్తు%శీ%చుకోవాలన్నారు.రాజకీయ పార్టీ నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు ఉండాలే కానీ ఇలా దాడులకు దిగడం మంచి సంస్కృతి కాదన్నారు.కొడిమ్యాల నుండి నాచుపల్లి కి వెళ్లే దారిలో బ్రిడ్జి కట్టించింది, చెక్ డ్యాములు నిర్మించి రైతులకు నీరు అందించింది మాజీ ఎమ్మెల్యే సుంకి రవిశంకర్ అని అన్నారు.సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం మాట్లాడుతూ దళితుడైనందుకేనా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటిపై దాడి చేశారా.జిల్లావ్యాప్తంగా దళితులమంతా ఏకమై నిరసనలు తీవ్రతరం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, సీనియర్ నాయకులు బైరి వెంకటి,రామంచ లక్మణ్,రాచకొండ చందు, ఆకునూరి మల్లయ్య, జాలిగపు బాబు, దుబ్బాక చందు, శంఖు బి ఆర్ ఎస్.యూత్ నాయకులు పర్లపల్లి శ్రావణ్, అఖిల్, రాకేష్, మహేష్,చరణ్, సన్నీ అభి, సామెల్,ప్రేమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్యార అండాలు అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశం..

**-జనవరి మాసంలో ప్రజా సమస్యలపై పోరాటం..**
**-సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 18ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామశాఖ సమావేశం అధ్యక్షురాలు గ్యార అండాలు అధ్యక్షత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్ మాట్లాడుతూ..గ్రామంలోని పార్టీ సభ్యత్వాని పెంచాలని, జనవరి మాసంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,కొత్తగా ప్రజాసంఘాలు నిర్మించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నీ అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని,ప్రతి ఇంటికి సందర్శించి గ్రామంలోని నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డు సౌకర్యాలు కల్పించాలన్నారు.నిరుపేదలకు నిర్మాణం చేపట్టి గవర్నమెంట్ ఏదైతే ఇస్తుందో వెంటనే గ్రామంలో నిరుపేద వారికి ఇండ్లు నిర్మించాలని,రేషన్ కార్డులు ఇవ్వాలని పాత పెట్టుకున్న వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మిట్ట శంకరయ్య,మేకల బాలరాజు శాఖ సహాయ కార్యదర్శి చెక్కిళ్ల ఉపేంద్ర,రమణమ్మ,కోల సదానందం,బింగి చంద్రయ్య,గుగులోతు రమేష్, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు..

# సర్వే సందేహాలు నివృత్తి చేస్తూ చేయాలి...

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ.**



( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 18: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వే లో ప్రజల సందేహాలు సైతం నివృత్తి చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ సర్వే టీం అధికారులకు సూచించారు.శనివారం నెల్లికుదురు మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వే ను స్వయంగా పరిశీలించారు. సర్వే వేగవంతం చేసి త్వరగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ రజిత కుటుంబాన్ని పరామర్శించిన సుర కంటి చిన్నారెడ్డి.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 18ఆర్మూర్ మండలంలోని చెపుర్ గ్రామములో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రజిత వారి అమ్మ ముత్తమ్మ ఇటీవల మరణించరు ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటీ చిన్నారెడ్డి శనివారం వారి ఇంటికెళ్లి పరామర్శించారు.కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. అయన వెంట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్. క్రిస్టియన్ మైనారిటీ మండల అధ్యక్షుడు కంపదండి వినోద్ కుమార్. కాంగ్రెస్ నాయకులు. బద్ధం రాజు. పట్నం భాస్కర్. గంగమోహన్. గంగాసాయన్న. డి సాయన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా యన్ టీ ఆర్ వర్ధంతి..



దమ్మపేట తెలంగాణ ప్రతినిధి18.01.2025 – శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమూల్యమైన సేవలు అందించిన మహానీయుడు స్వర్గీయనందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ స్వగ్రామం గండుగులపల్లి సెంటర్లో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ప్రజల కోసం నిరంతరం పని చేసిన ఆదర్శవంతమైన నాయకుడు మాత్రమే కాకుండా ఒక సమర్థవంతమైన పాలకుడిగా తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారన్నారు సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి సంక్షేమం అందించడమే లక్ష్యంగా ఆయన అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించారని ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలలో ప్రధానంగా రైతుబీమా రెండురూపాయలకు కేజీ బియ్యం పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు వారు కేవలం రాజకీయ నాయకుడే కాకుండా ఒక గొప్ప నటుడిగా తెలుగు సంస్కృతికి విశేషమైన గుర్తింపు తీసుకొచ్చిన మంచి కళాకారుడిగా చరిత్రలో నిలిచారన్నారు. తెలుగు భాష సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచమంతటా గుర్తింపు పొందడానికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు మనమందరం ఆయన ఆదర్శాలను ఆచరిస్తూ ప్రజల కోసం కష్టపడితే అది మన స్వర్గీయ నేతకు నిజమైన నివాళి అవుతుందన్నారు.ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఈ సందర్భంగా తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి స్థానిక నాయకులు యన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు...

**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 18జిల్లాలో నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ( 20.01.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించగలని,సర్వే కోసం వస్తున్న అధికారులకు అందుబాటులో ఉండడం కోసం ప్రజావాణి రద్దు చేయడం జరిగింది అన్నారు...

# ఇనుగుర్తిలో సిపిఎం సమావేశం



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 18: మండల కేంద్రం ఇనుగుర్తి లో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం ఆ పార్టీ కార్యదర్శి ఆవుల వెంకన్న అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దీనికి పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు హాజరై మాట్లాడుతూ..వికలాంగులు వృద్ధులు వితంతువులు పింఛన్లు మంచులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పథకాల అమలుకోసంనిర్వహిస్తున్నసర్వేపారదర్శకంగానిర్వహించాలనికోరారు .కార్యక్రమంలోకావటినరసయ్య,సత్యం,యాకమ్మ,ఉప్పలయ్య,హరీష్ అనిల్,పి.ఉప్పలయ్య,జన్నయ,అమీర్,వెంకటయ్య,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే పట్టుకోర ఇసుక ట్రాక్టర్లు -పట్టుకుంటే ఇచ్చేస్తాం మామూళ్లను..





-అచ్చం ఓ సినిమాలో డైలాగు లాగా ఛాలెంజ్ చేస్తూ మరీ అక్రమ ఇసుక రవాణా

-సహకరిస్తున్న వారు ఎవరూ..!

తూతూమంత్రంగా అధికారుల తనిఖీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 17:- అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు అని అధికారులు, ఒకవైపు పోలీస్ స్టేషన్ ముందు నుండే వెళ్తున్న వాహనాలు, మరోవైపు ఆ ఊరి గ్రామ ప్రజలు, ఆ ప్రాంత స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు, ఆయా మండలాల పరిధుల రెవెన్యూ అధికారులు, సెలవుల్లోనూ అనుమతితో తీసుకెళ్తున్నామంటూ అక్రమదారుల ఇసుక రవాణా.. ఇలా చెబుతూ పోతే అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అనడానికి చాలానే ఉదాహరణలుగా ఉన్నాయని చెప్పుకోవచ్చు. ఇదే విషయంలో "తెలంగాణ పత్రిక" వివరాలు మరియు ఆధారాలు కొరకు చేసిన ప్రయత్నంలో భాగంగా చాలా చోట్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అనడానికి ఆధారాలు సమకూర్చింది. ఇందులో విశేషమేంటంటే ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం అక్రమ ఇసుక రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదు అంటూ వారు చెప్పడం కేవలం "పేపర్ల"లో న్యూస్ లకి మాత్రమే పరిమితం అవుతోంది. ఎందుకంటే అక్రమ ఇసుకాసురుల్లోనూ నాయకులు, ఇంకాస్త లోతుగా ఆధారాలను బట్టి చెప్పాలంటే అటు రాజకీయ నాయకులకి, ఇటు పోలీసులకి మధ్య వారధిగా నిలిచి ప్రజలకోసం, సమాచారం అందించాల్సిన పేరుమోసిన కొంతమంది రిపోర్టర్ల ముసుగులోనూ అందరినీ కలుపుకుని మరీ పల్లెల్లో సైతం భూతల్లి కడుపు చీల్చి మరి బంగారం లాంటి ఇసుకను తోడేస్తున్నారు. అలాంటి "తోడేళ్ల"ను పట్టుకునే మైనింగ్ శాఖ, ఇతర యంత్రాంగపు అధికారులు మాత్రం నిర్మల్ జిల్లాలో వారి తనిఖీలు కాస్త నెమ్మదించాయని చెప్పవచ్చు. ఒకవైపు గంజాల్ టోల్ ప్లాజా నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ ట్రాక్టర్లు వెళ్లిపోతూ ఉంటాయి. మరోవైపు పోలీస్ స్టేషన్ ముందు నుండే నిత్యం పదుల సంఖ్యలో ఇసుక తరలింపులు జరుగుతుంటాయి. అటు పల్లెలే కాదు, పట్టణ నడిబొడ్డునుండి సైతం వాహనాలు వెళ్తున్నాయి. ఈ చిత్రంలో కనిపిస్తున్న ట్రాక్టర్ నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు నుండి వెళ్తున్న చిత్రాన్ని చూడవచ్చు. ఈ అక్రమ ఇసుక రవాణా అదే మండలంలోని పుస్పూర్ గ్రామ శివారు ప్రాంతం నుండి తరలిస్తున్నారు. ఇలాంటివి మరెన్నో ఉన్నాయి. వాటికి సంబంధించిన మరిన్ని విషయాలన్నీ.. రేపటి వార్తలో అన్ని విషయాలను ప్రస్తావిస్తూ.. వార్త కథనం మీకోసం..

# మల్లారంలో తీవ్ర ఉద్రిక్తత....

-అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఆక్రమణదారులను ఖాళీ చేయించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు

దమ్మపేట తెలంగాణ పత్రిక ప్రతినిధి దమ్మపేట మండల కేంద్ర శివారులోని మల్లారం గ్రామం వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది..గత ప్రభుత్వ హయంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉండటంతో, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను స్థానిక పేదలు కొందరు గుడారాలు వేసుకొని ఆక్రమించుకున్నారు.. దీంతో ఆక్రమణలను రెవెన్యు అధికారులు పోలీసుల సాయంతో గుడారాలను తొలగిస్తుండగా , పోలీసులకు అక్రమాదారులకు మధ్య తీవ్రఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది..ఈక్రమంలో ఆక్రమణదారులు పోలీసుల ఎదుట డీజిల్ పోసుకునే ప్రయత్నం చేయటంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు..పోలిసుల విధిని అడ్డుకున్న వారిని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించే సమయంలో , ఓ మహిళా స్పృహ తప్పిపడింది..వెంటనే పోలీసులు మహిళాను పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించారు..

# నూతన సాంకేతిక టెక్నాలజి కోసం కొత్త మొబైల్స్ మరియు యాప్

-నేరస్తుల గుర్తింపు-వివరాల సేకరణ కొరకు అందుబాటులోకి "ఈ సాక్ష" యాప్

-నిర్మల్ పోలీస్ మీ పోలీస్-ఎస్పీ డా. జి జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 18:- శనివారం ఉదయం నిర్మల్ జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో 'డీజీపీ తెలంగాణ' ద్వారా ఆమోదించబడిన "ఈ సాక్ష" యాప్ ను (అడ్వాన్స్ %డ%ఇన్వెస్టిగేషన్ ) నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఈ సాక్ష" మొబైల్ యాప్ కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ కి రెండు మొబైల్ ఫోన్ లతో పాటు అదనంగా 128 జిబి మైక్రో ఎస్డి కార్డు కూడా ఇవ్వడం జరిగింది. ఈ మొబైల్ ఫోన్ లోని "ఈ సాక్ష" యాప్ ద్వారా నేరానికి సంబంధించిన సాక్ష్యాలు చెదిరిపోకుండా సాక్ష్యాలను, ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ రికార్డు చేయడం మరియు ఆ రికార్డులను "ఈ సాక్ష" యాప్ ద్వార కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా నేరస్తులకు త్వరితగతిన శిక్షలు విధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ తో పాటు అడిషన్ ఎస్పీ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే






నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 18నిజామాబాద్ స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థుల్లో దేశభక్తి శారీరక,మానసిక దృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్భంగా ఖేలో భారత్ పేరు తో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు.విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని మారకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేల క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నిజామాబాద్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా మంతని శివ యాదవ్

-నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మంచాల జనవరి 18(తెలంగాణం పత్రిక):-మంచాల మండల ఎంఆర్ఆర్ యువసేన మంచాల మండల అధ్యక్షుడిగా అస్మత్ పూర్ గ్రామానికి చెందిన మంతని శివ యాదవ్ నియామకం అయ్యారు.శనివారం అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఆర్ యువసేన ప్రతినిధులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సామజిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఎంఆర్ఆర్ యువసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్ ,పాత్లోత్ శ్రీనివాస్ నాయక్,పెర్క మూర్తి ఏర్పుల రాజు,ఒరుగంటి లింగం గౌడ్,బద్దుల ఐలయ్య,మార సురేష్,యశమోని శేఖర్,బూరుగు ఐలేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

-పట్టణ శాఖ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాసులు..

హుజురాబాద్ జనవరి 18 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక- శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాసుల ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి శనివారం రోజున పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టాలని చూస్తే ఎవరు భయపడమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ఆరు గ్యారెంటీలు అటకెక్కించిందని రైతు రుణమాఫీ 50 శాతం కూడా పూర్తి కాలేదని రైతు భరోసా 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపర ముత్యరాజు, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, మక్కపల్లి కుమార్, కేసిరెడ్డి లావణ్య, మాలపల్లి సుశీల, సీనియర్ నాయకులు వర్దినేని రవీందర్ రావు, ములుగు పూర్ణ చందర్, కొండ్ర నరేష్, ఇమ్రాన్, అమ్జదుల్లా ఖాన్, పంజాల శ్రీధర్, సతీష్, కొయ్యడ శ్రీదేవి, కమలాకర్, దాసరి తిరుపతి, ప్రతాపకృష్ణ, మేడిపల్లి వివేక్, ముక్క పల్లి రమేష్, ఎండి షఫీ, దిల్ శీను, మొలుగు శ్రీను, బొంగొని సంతోష్, తదితరులు పాల్గొన్నారు..



# పటేల్,పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ ది

-ల్యాబ్ వెంకన్న

-ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

పాలకుర్తి,జనవరి 18(తెలంగాణ పత్రిక):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘన నివాళులు అర్పించిన పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వెంకన్న మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని 2రూపాయలకే 1కిలో బియ్యం ఇంచ్చి పేదల కడుపు నింపిన నాయకులు,పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన నాయకులు ఎన్టీరామారావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి పసులాది ఉపేందర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు గజ్జెల్లి విమల, మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షారుక్ అర్ఫత్"

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 18) సదా మిమ్ముల్ని ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షారుక్ అర్ఫత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 29 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్న ఇవ్వాలి అని కోరటం జరిగింది..%జీషృతి చీ=



# నాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలు సమర్పించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18.శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 330, 331, 332, 333 లలో గల 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్దన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# షన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

రేషన్ కార్డుల జారీ అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలోని అర్హులందరికీ కార్డులు ఇచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లను నమోదు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఎవరికైనా కార్డులు రాకుంటే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు...

### -మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, నక్కబండ, దామరవంచ గ్రామపంచాయతీ లలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వయంగా పరిశీలించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న, 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు, జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామ సభలు నిర్వహించి, అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ సంగు శ్వేతా , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి





### -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వేములవాడ రూరల్ , చందుర్తి మండలాల్లో ఆకస్మిక తనిఖీ

చందుర్తి,జనవరి18,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా కు సంబంధించిన జాబితా నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, చందుర్తి మండలం జోగాపూర్, వేములవాడ పట్టణంలోని 28, 29 వార్డులు, కోనరావుపేట మండలం ధర్మారంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి కొనసాగుతున్న సర్వే పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులను గుర్తించి, వారికి ఆయా పథకాలు అందించాలని సూచించారు.జిల్లా పశు వైద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ , చందుర్తి తహసీల్దార్లు సుజాత, శ్రీనివాస్, విజయ్ ప్రకాష్ రావు, మహేష్, చందుర్తి, ఎంపీడీఓ ప్రదీప్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు::అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్

### -క్వింటాల్ కందులకు 7550 రూపాయల మద్దతు ధర అందించాలి
### -కందుల కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన



సిరిసిల్ల, జనవరి18,(తెలంగాణ పత్రిక )ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే కందుల పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కందుల కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో కందుల కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1129 ఎకరాల 28 గుంటల భూమిలో కందుల సాగు జరిగిందని, ప్రస్తుత వానాకాలం 6 వేల 211 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని, మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వానాకాలం 2024-25 సీజన్ లో ప్రతి క్వింటాల్ కందుల పంటకు 7550 రూపాయల మద్దతు ధర తప్పనిసరిగా అందించాలని అన్నారు. కందుల పంట కొనుగోలుకు వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్ లలో అనువైన కేంద్రాలను గుర్తించాలని అదనపు కలెక్టర్ సహకార అధికారికి సూచించారు. కందుల పంట ను కొనుగోలు కేంద్రాల నుంచి సమీపంలో ఉండే స్టోరేజ్ పాయింట్ కు తరలించేందుకు వీలుగా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని, మార్క్ ఫెడ్ వద్ద అవసరమైన మేరా గన్ని బ్యాగులు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్.సి.ఐ గోదాములు , ఇతర గోదాముల వద్ద అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి కందుల స్టోరేజ్ కోసం ఎంపిక చేయాలని, కందులు కొనుగోలు అంశంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కందులు కొనుగోలు వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెఫెడ్ అధికారి హబీబ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, శాఖ మేనేజర్ రజిత, వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యధర్శులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 18)జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ మండల్ సత్వార్ గ్రామంలోని రుస్తుం షహీద్ దర్గా ఉరుసు నిర్వహిస్తున్న సందర్భంగా దర్గాను సందర్శించి చాదర్ ను సమర్పించిన టీ జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఇమ్రాన్ మొహియుద్దీన్ కాంగ్రెస్ నాయకులు అక్రమ్ మాజహార్ సలావుద్దీన్ దర్గా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలి....

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జనవరి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ వెంకటేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను,స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్ల్యూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి




తుర్కయంజాల్ మున్సిపాలిటీ జనవరి 18 (తెలంగాణ పత్రిక):- తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఓయో హెూటల్ లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని,మంగళపల్లి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదువుతూ హాస్టల్ లో నివాసం ఉంటున్న విద్యార్థినిపై జరిగిన అత్యాచారాలను తీవ్రంగా ఖండిస్తు,నిందితులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చట్టపరమైన చర్యల్ని తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య,జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు విజయా,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఓయో హెూటల్ ముందు నిరసన తెలియజేస్తూ,అత్యాచార నిందితునతో పాటు,హెూటల్ యజమాని పైన అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకొని,ఓయో లాడ్జిని శాశ్వతంగా మూసివేయాలని తురకయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని హెూటల్స్ పైన సమగ్ర విచారణ జరపాలని అన్నారు.అనుమతులు లేని లాడ్జిలను మూసివేయాలని,అక్రమ హెూటల్ వ్యాపారస్తులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సుందరమ్మా,నీలా,పద్మ,ప్రసాద్,భాస్కర్,పల్లపు శివ తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

సంగారెడ్డి ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి18 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



# నేడే వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

### - వాసవి క్లబ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.
### -జమ్మికుంట వాసవి క్లబ్ కమిటీ.




హుజురాబాద్ జనవరి 18 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం రాధాకృష్ణ కళ్యాణమండపం (గీతా మందిర్) లో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరూ కూడా సమయపాలన పాటించి సమావేశాన్ని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇల్లందుల కిషోర్ జిల్లా గవర్నర్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రతి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని మేము అందించే ఆతిథ్యాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క వాసవియన్ కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు జడ్పీలు ఆర్పీలు మాజీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు రానున్నట్లు వారు తెలిపారు.

# వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతానికి సన్నాహక సమావేశం



వేలేరు జనవరి 18( తెలంగాణ పత్రిక ): ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 20న సన్నాహక డప్పుల ప్రదర్శనకు హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామంలో డప్పుల ప్రదర్శన ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు హన్మకొండ మనోజ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ 20వ తేదీన జరగబోయే డప్పుల ప్రదర్శనకు గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని మంద కృష్ణ మాదిగన్న రాకను విజయవంతం చేయడం కోసం హనుమకొండ జిల్లా కేంద్రానికి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డప్పు శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జన్నే కుమార్ మాదిగ బొల్లం కనకయ్య మాదిగ బోల్లం స్వామీ మాదిగ కథా కనకయ్య మాదిగ బొల్లం కొమురయ్య మాదిగ మాడుగుల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.